MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 2005"

(Pause)

Motion was carried and the Bill was introduced.

## 8. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యాసంస్థలలో సీట్లు, రాష్ట్ర పరిధిలోని పబ్లిక్ సర్వీసులలో నియామకాలలో లేదా పదవులలో ముస్లీం కమ్యూనిటీని రిజర్వేషను సమకూర్చు బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D.SRINIVAS, Minister for Rural Development: Mr. Speaker, Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Reservation of seats in the educational institutions and of appointments or posts in the public services under the state to muslim community bill, 2005"

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Reservation of seats in the educational institutions and of appointments or posts in the public services under the state to muslim community bill, 2005"

(Pause)

Motion was carried and the Bill was introduced.

## 9. 2005, పారిశ్రామిక వివాదాల (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI G. VINOD, Minister for Labour: Mr. Speaker, Sir, I beg to move:

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2005.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2005.

(Pause)

Motion was carried and the Bill was introduced.

## లఘుచర్చ

## రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి

MR.SPEAKER: Now we are going to take Short Discussion. ఈ రోజు ఫ్లోర్ లీడర్ల మీటింగ్‌లో మనం నిర్ణయం తీసుకున్నాము. బిఏసి లో తీసుకున్న నిర్ణయం ప్రకారం అవసరాన్ని బట్టి కొంచెం రీషెడ్యూల్ చేసుకోవలసిన అవసరం ఉంటే చేసుకుంటాము. అదే ఇస్యూలో ఈరోజు ఫ్లోర్ లీడర్ల మీటింగ్‌లో రీ షెడ్యూల్ చేసుకుని రేపు పోతిరెడ్డి పాడు ఛానెల్ రెగ్యులేటర్ గురించి discussion will be taken up tomorrow.

Today, we are going to take-up Short Discussion on the flood situation in the state as decided earlier in the Business Advisory Committee meeting.

శ్రీ నోముల నర్సింహయ్య:- టైమ్ ఏమైనా ఫిక్స్ చేస్తారా?

MR. SPEAKER: The said discussion will also be closed with the Government's reply today itself. Notes pertained to the subject are available in the House. అందుకే ఇప్పుడు అనౌన్స్ చేశాను రేపటి డిస్కషన్ గురించి. ఈ రోజు చేపట్టిన ఇష్యూ పైన మీరు అందరూ సహకరించినట్లయితే ఈరోజే క్లోజ్ అవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):- అధ్యక్షా, ఇటీవల సెప్టెంబర్ 19, 20 వ తేదీలలో పెద్ద ఎత్తున తుఫాను రావడం అదే మాదిరిగా ఈ తుఫాను కూడా ఎక్కువ వర్షాలు రావడం, కొన్ని ప్రాంతాలలో అయితే ఒక సంవత్సరంలో పడే వర్షాలు ఒక్క నెలలో రెండు, మూడు రోజులు పడడం దాని వల్ల కూడా ----

SRI AKBARUDDIN OWAISI: I request the Hon'ble Speaker to kindly instruct the officials concerned to circulate the notes in Urdu.

MR. SPEAKER: In future any note which comes up before the House, a copy in Urdu will also be circulated.
ఉ.10.50

శ్రీ కె. రోశయ్య: ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ బిల్ ఉర్దూలో కూడా ప్రత్యేకంగా చెప్పి తయారుచేయిస్తున్నాము. మిగతావి కూడా ఉర్దూ కాపీస్ వచ్చేటట్లు చేస్తాము.

Mr. Speaker: Copies will be sent in Telugu, English and Urdu languages.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: తెలుగుకాపీస్ భవిష్యత్తులో యిస్తామని అంటున్నారు. ప్రస్థుతం కాదా?

మిష్టర్ స్పీకర్: తెలుగు కాపీస్ సర్క్యులేట్ అవుతున్నాయి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: తెలుగు కాపీస్ కూడా కొరతగా వున్నట్లుగా వుంది.

అధ్యక్షా, సెప్టెంబర్ 19, 20 తారీకులలో తుఫాను రావడం, దీని కారణంగా పెద్ద ఎత్తున వరదలు రావడం , కొన్ని ప్రాంతాలలో కుంభవృష్టితో వర్షాలు కురవడం జరిగింది. రెండురోజుల్లో టెక్కలిలో 35 సెంటీమీటర్లు, కూనవరంలో 48.6 సెంటీమీటర్లు వర్షం పడి ఆ ప్రాంతాలన్నీ జలమయమయినాయి. అంతేకాకుండా మహరాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల కృష్ణా, గోదావరి నదులు పెద్దఎత్తున ఉప్పొంగడం, ఆ నీరు కూడా మన నదులలోకి వచ్చి చేరడం జరిగింది. తుఫాను, వరదల కారణంగా ఈనాడు రాష్ట్రంలో 107 మంది మొత్తం చనిపోయారు. లెక్కల ప్రకారం ఇంకా ఎక్కువ సంఖ్యలో వుండే ప్రమాదం వుంది. అదేవిధంగా దగ్గర దగ్గరగా ఒక లక్షా 50 వేల ఇళ్లు పూర్తిగా కానీయండి, పాక్షికంగా కానీయండి డ్యామేజ్ అయ్యే పరిస్థితి వచ్చింది. అంతేకాకుండా ఈనాడు మనం చూసినట్లయితే పశు నష్టం కూడా ఎక్కువగా జరిగింది. ఈనాడు రాష్ట్రంలో వ్యవసాయం బాగా దెబ్బతిన్నది. సుమారు 3 లక్షల 50 వేల హెక్టార్లలో వ్యవసాయం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఎక్కడ చూసినా మైనర్, మీడియం, మేజర్ యిరిగేషన్ సోర్సెస్‌కు పెద్ద ఎత్తున గండ్లు పడినాయి. మొత్తం 5,700 గండ్లు పడినట్లుగా ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. మత్స్య పరిశ్రమ బాగా దెబ్బతిన్నది. సముద్రంలోకి వెళ్లిన జాలర్లు గల్లంతు కావడం, దెబ్బతినడం జరిగింది. కొల్లేరు ప్రాంతంలో చేపల పెంపకం ఎక్కువ. అక్కడి ఫిష్ ట్యాంక్స్ దెబ్బతినడం వల్ల రు.400 కోట్ల నుండి రు. 500 కోట్ల విలువ చేసే ఫిష్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఈ రకంగా భారీ ఎత్తున నష్టం ఏర్పడింది.

ఈనాడు పంచాయతీరాజ్ రోడ్స్ ఎక్కువ సంఖ్యలో దెబ్బతిన్నాయి. పంచాయతీరాజ్ వాటర్ స్కీమ్స్, మైనర్ యిరిగేషన్ స్కీమ్స్ దెబ్బతిన్నాయి. ట్రాన్స్‌కో కూడా పెద్ద ఎత్తున దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఈ తుఫాను, వరదల కారణంగా ప్రభుత్వ లెక్కల ప్రకారమే రు. 2,700 కోట్ల రూపాయల నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది.

స్థానికంగా వుండే వాగులు, వంకలు, నదులు, ఉపనదులు ఉప్పొంగడం ద్వారా కూడా భారీ నష్టం వాటిల్లింది. తాండవ, శబరి, సైరా, తలిపేరు, వంశధార, నాగావళి మొదలైన నదులు, ఉపనదులు పెద్ద ఎత్తున ఉప్పొంగడం వల్ల వరదలు సంభవించాయి. భద్రాచలంలో గోదావరి నీరు 53 అడుగులకు చేరితే ప్రమాద సూచికలను ఎగురవేస్తారు. అక్కడ 55 అడుగుల నీరు చేరింది. ధవళేశ్వరంలో చిట్టచివరి ప్రమాద స్థాయి 17.7 అడుగులు కాగా వరదల కారణంగా దాన్ని కూడా అధిగమించే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, భద్రాచలం, ఖమ్మం పట్టణాలు ముంపుకు గురియైనాయి. ఈవిధంగా చాలా నష్టం వాటిల్లింది. వరి, పత్తి, పప్పు ధాన్యాలు, మిర్చి, చెరకు, మొక్కజొన్న, వేరుశనగ, ఆముదం, సోయాబీన్స్ మొదలైన పంటలు నష్టపోయాయి. అరటితోటలు, తమలపాకు తోటలు, ఆకుకూరలు, దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. మొత్తం 329 మండలాల్లోని 3540 గ్రామాలు ఈయొక్క జలదిగ్బంధంలో చిక్కుకునే పరిస్థితి వచ్చింది. వరి పొలాల్లో యిసుక మేటలు వేసింది. ఇతర పొలాల్లో కూడా యిసుక మేటలు వేసి నష్టం వాటిల్లింది.

గత, నాలుగైదు సంవత్సరాలుగా వర్షాలు లేకుండా పోవడం, ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున వర్షాలు పడడం, ఈ వర్షాల వల్ల జన జీవనం స్థంభించి పోవడమే కాకుండా పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్థి నష్టం, వ్యవసాయ నష్టం, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ దెబ్బతినడం జరిగింది.

ఈ యొక్క ప్రకృతి వైపరీత్యాలు మనకు చెప్పి రావు. అలాంటివి వచ్చినప్పుడు ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. సంఘటనకు నాలుగైదు రోజుల ముందే హెచ్చరికలు వచ్చాయి. ఆనాడు ప్రభుత్వం ఎక్కువ సన్నద్ధంగా వుంటే ఆస్థి నష్టం, ప్రాణ నష్టానికి ఆస్కారం తగ్గి వుండేది. ఆవిధంగా కొంతవరకు జరగలేదు. ఇవన్నీ ముఖ్యమంత్రి, మంత్రులు ఆలోచించవలసిన అవసరం వుందని నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇలాంటి వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, హెచ్చరికలు జారీ చేయడం, ఆ ప్రాంతవాసులను రెస్క్యూ చేయడం చాలా అవసరం అధ్యక్షా. ఆ విధంగా వ్యవహరించినట్లయితే చాలావరకు నష్టం తగ్గించే అవకాశం వుంటుంది. రెండవ విషయం, యిలాంటి ఆపదలు వచ్చినప్పుడు ప్రభుత్వం ముందుకు వచ్చి ఆపదలో వున్న వారందరినీ ఆదుకోవలసిన అవసరం వుంది. ఆవిధంగా ఆదుకుంటే పేదలందరికీ ఉపశమనం వుంటుంది. వారికి కొంతవరకు ప్రభుత్వ సహాయం ఉపయోగపడుతుంది. అది కూడా కొంతవరకు జరగలేదని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. మరొక పక్క రెస్క్యూ ఆపరేషన్స్ తరువాత రిహాబిలిటేషన్ కూడా భారీ ఎత్తున చేయలేకపోయారు. ఆ విషయం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మంత్రిగారి రిప్లయ్ పరిశీలించినట్లయితే ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి, యింకా ' యిస్తాము' అనే అంటున్నారు. ప్రతి ఒక్క బాధితునికి వెనువెంటనే అందజేయవలసిన అవసరం వుంది.

వర్షాల కారణంగా 1 లక్షా 17 వేల 470 ఇళ్లు పూర్తిగా కానీయండి, పాక్షికంగా కానీయండిదెబ్బ తిన్నట్లుగా ప్రభుత్వం చెబుతోంది. పూర్తిగా డ్యామేజ్ అయిన యింటికి రు. 1500, పార్షియల్‌గా డ్యామేజ్ అయిన ఇళ్లకు రు. 750, ఎక్స్‌గ్రేషియా యిచ్చినట్లు, అంతే కాకుండా 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ ఉచితంగా, పూర్తిగా యిచ్చినట్లు చెబుతున్నారు. కానీ యిది వాస్తవం కాదని నా అభిప్రాయం . ప్రభుత్వం వెరిఫై చేసుకోవలసిన అవసరం వుంది.

3 లక్షల 50 వేల హెక్టార్లలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. అది ఎన్యుమరేషన్ అయినట్లుగా కనబడడం లేదు. చాలా ప్రాంతాలలో ఎన్యుమరేషన్ కాలేదు. రైతులకు సహాయం చేసే పరిస్థితి లేదు. పూర్తి లెక్కలు యిచ్చామని ప్రభుత్వం అంటోంది కానీ అది కరెక్ట్ కాదని మంత్రిగారికి తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇంత పెద్ద ఎత్తున నష్టం సంభవిస్తే ఇప్పటివరకు రిలీజ్ చేసిన డబ్బు రు.30కోట్ల 64 లక్షలు మాత్రమే. అగ్రికల్చర్ యిన్‌పుట్ సబ్సిడీ రు. 15.75 కోట్లు, ఇరిగేషన్ కొరకు రు. 6 కోట్లు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కొరకు రు. 5 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రు. 2 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ కొరకు రు. 1.89 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. అందులో కూడా ఎంత ఖర్చు చేశారో తెలియని పరిస్థితి వుంది. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు ప్రజానీకం బాధల్లో, అవస్థల్లో వుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ సహాయం వారికి యింకా సరిగా అందేపరిస్థితి లేదు. చాలావరకు మనందరం ఎన్నికల్లో వున్నాము. 19, 20 తేదీలలో సంఘటనలు జరుగగా, 25, 26 తేదీలలో నేను పర్యటించినప్పుడు, ముఖ్యమంత్రిగారు జిల్లాలలో పర్యటించినప్పుడు తమకు సహాయం అందలేదని ప్రజలు చాలా స్పష్టంగా అడిగారు. నేను కొన్ని ప్రాంతాల్లో చూసినప్పుడు అప్పుడప్పుడే బ్లీచింగ్ పౌడర్ వేయడం, 20 కిలోల బియ్యం యివ్వడం, కిరోసిన్ కొంత తక్కువగా యివ్వడం , యిటువంటివన్నీ జరిగాయి. దీన్ని సీరియస్‌గా తీసుకొని మనమంతా ఆలోచించవలసిన అవసరం వుంది. పెద్ద ఎత్తున నష్టం జరిగినందున ప్రజలు బాగా బాధపడ్డారు. 19, 20 తేదీలలో నష్టం సంభవిస్తే మనం ఇప్పుడు అక్టోబర్ 3వ తేదీలో వున్నాము. ఇప్పుడైనా ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ఏమేమి జరిగిందీ, ఎంత మేరకు సహాయం చేసిందీ, యింకా ఏ మేరకు సహాయం చేయవలసి వున్నదీ, ఏవిధంగా పకడ్బందీగా చేయాలనేది చర్చించవలసిన అవసరం వుంది.

ఉ.11.00

అది కూడా మీరు చేయలేకపోయారని తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా ఆల్ పార్టీస్ మీటింగ్‌ను మీరు పిలిచి ఉండి ఉంటే, అన్ని రాజకీయ పార్టీల వాళ్లు మీకు కొన్ని సలహాలిచ్చి ఉండేవారు. అది కూడా మీరు చేయలేకపోయారని మీకు తెలియచేసుకుంటున్నాను.

అదే విధంగా రాష్ట్రానికి వరదలు, తుఫాను వచ్చినపుడే ప్రధానమంత్రి తిరుపతికి వచ్చారు. మా బాధంతా ఏమిటంటే, ప్రధానమంత్రి వచ్చిన అవకాశాన్ని మీరు ఉపయోగించుకుని, ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను వారికి చూపించి ఉండి ఉంటే, మనకు ఇంకా ఎక్కువ మేలు జరిగి ఉండేదని మా అభిప్రాయం. ఆ విధంగా ప్రభుత్వం చేసి ఉంటే, ఆయన కూడా కన్విన్స్ అయి, ఇంకా పెద్ద ఎత్తున మనకు సహాయం వచ్చి ఉండేది. ఆ విధంగా కూడా ప్రభుత్వం చేయలేకపోయింది. దాని వల్ల కూడా మనకు అనుకున్న సహాయం అందలేదు.

ఇక జిల్లాల్లో జరిగిన నష్టం విషయానికి వస్తే, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలు, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. నేను క్రిటిసైజ్ చేయడం కాదు, మీడియాలోనూ, పత్రికల్లోనూ కూడా వచ్చింది. నేను ఆ ప్రాంతాలకు వెళ్లి, మాట్లాడినపుడు, అధికార యంత్రాంగం సరైన సమయంలో సక్రమంగా స్పందించలేదని అన్ని ప్రాంతాల్లో ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవం అని మీకు తెలియచేసుకుంటున్నాను.

ముమ్మిడివరం మండలంలోని రాణే లంక, గురజాపు లంక, కూనాయి లంక గ్రామాల్లో 3500 మంది వరదల్లో చిక్కుకుపోతే, 600 మందికి మాత్రమే ఫుడ్ ఇవ్వగలిగారు. అది కూడా సరైన ఫుడ్ సప్లయ్ చేయలేదని బాధితులు ఫిర్యాదులు చేయడం జరిగింది. చాలా చోట్ల కిరోసిన్ కూడా సరిగా సప్లయ్ కాలేదు. కొన్ని ప్రాంతాల్లో 5 లీటర్లు, కొన్ని చోట్ల 3 లీటర్లు, కొన్ని ప్రాంతాల్లో అయితే అసలే ఇవ్వలేదని కంప్లయింట్స్ వచ్చాయని మీకు తెలియచేసుకుంటున్నాను.

అదే మాదిరిగా మీరు చూస్తే, రాజవొమ్మంగి మండలంలో 52 ఇళ్లు పూర్తిగా ముంపుకు గురైతే, అధికార యంత్రాంగం మూడు రోజుల వరకు ఆ ప్రాంతాలకు చేరుకోలేదు. మూడు రోజుల పాటు నీళ్లల్లో ఉండిపోయిన ఆ ప్రజలు పడిన బాధ వర్ణనాతీతం .

రంపచోడవరం ఏజెన్సీ ఏరియాలోని 300 గ్రామాలకు బయటి ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. పది వేల మంది గిరిజనులు నీటిలో ఉండిపోయారు. వారికి కూడా సరైన సమయంలో సహాయం అందక చాలా బాధ పడ్డారు. వరదలు వచ్చిన తరువాత హామ్ రేడియోలు ఉపయోగించుకుంటే ప్రయోజనంగా ఉంటుంది. వాటిని అధికారులు ఉపయోగించలేదు. రవాణా సౌకర్యం లేదని చెప్పి చాలా మంది అధికారులు ముంపు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి వరదలు వచ్చినపుడు ఏదో విధంగా ఆ ప్రాంతాలను చేరుకుని అధికారులు సహాయం చేయవలసిన అవసరం ఉంది. అలా అధికారులు చేరుకోలేదని తూర్పు గోదావరి జిల్లాలో చాలా కంప్లయింట్లు వచ్చాయి. ఇలాంటి సందర్భాలు వచ్చినపుడు, రాజకీయాలకు అతీతంగా సహాయం అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కొన్ని గ్రామాల్లో అయితే బ్లీచింగ్ పౌడర్ ఇచ్చేటప్పుడు సర్పంచ్‌లకు కాక, ఇంకొకరికి ఇవ్వడం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఇలాంటివి లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఏజెన్సీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల గొందికోట గ్రామంలో అయితే అయిదుగురు గిరిజనులు చనిపోయి మూడు రోజులు అయినా అడ్మినిస్ట్రేషన్ అక్కడకు వెళ్లలేకపోయింది.

పశ్చిమ గోదావరి జిల్లా విషయానికి వస్తే, రేషన్‌కార్డులు లేవనే నెపంతో బాధితులకు బియ్యం, కిరోసిన్ వంటివి ఇవ్వలేదు. ఇది చాలా బాధాకరం. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు చాలా మంది నష్టపోతారు. కాబట్టి వారికి రేషన్ కార్డులు ఉన్నా, లేకపోయినా, నిత్యావసర వస్తువులను తప్పనిసరిగా సరఫరా చేసి ఆదుకోవలసిన అవసరం ఉంది. 20 కిలోలు బయ్యం ఇచ్చారని మీరు అంటున్నారు. కాని కొన్ని ప్రాంతాల్లో అయితే మాకు 15 కిలోలే వచ్చాయని, 10 కిలోలే వచ్చాయని చాలా మంది ఫిర్యాదు చేశారు. వాటిని కూడా వెరిఫై చేసుకోవలసిన అవసరం ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటువంటివి జరిగాయి. బుట్టాయగూడెం, కోరుకొండలాంటి ప్రాంతాలు చాలా దెబ్బతిన్నాయి. ఆచంట మండలంలో 100 గ్రామాలు దెబ్బతిన్నాయి. అక్కడయితే కొబ్బరికాయలు సముద్రంలోకి కొట్టుకునిపోయే పరిస్థితి ఏర్పడింది. జీలుగుమిల్లి మండలంలో అయితే వరి, చెరుకు చాలా వరకు దెబ్బతిన్నాయి. చింతలపూడి మండలంలోని శివపురం గ్రామానికి నేను వెళ్లి చూశాను. అక్కడ ఏడు వేల బస్తాల వరిధ్యానం పూర్తిగా తడిసిపోయి ఉంది. వెంటనే ప్రభుత్వం ఆ గ్రామ ప్రజల రెస్క్యూకి వెళ్లి, ఎఫ్.సి.ఐ. వారితో మాట్లాడి, ఆ తడిసిన వరి ధాన్యాన్ని కొనే విధంగా చర్యలు తీసుకుని, రైతుల్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా సరే ఆ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను ఆ గ్రామానికి వెళ్లినపుడు, అడిగితే వారు చాలా స్పష్టంగా చెప్పారు ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదని. రాకపోవడమే కాకుండా, ప్రభుత్వం క్యాంప్ కూడా పెట్టకుండాపోతే, ప్రక్క గ్రామం వారు వీళ్లందరినీ తీసుకుని వెళ్లి, చందాలు వేసుకుని వారే క్యాంప్ పెట్టే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా ఆ గ్రామ ప్రజలు బాగా బాధ పడిన పరిస్థితి వచ్చింది. అదే విధంగా నందమూరు గ్రామంలో అయితే రెండు, మూడు రోజులు వరద ముంచెత్తితే, అనేక మంది డాబాల మీదనే మూడు రోజులుపాటు ఉండి, చాలా వరకు అవస్థ పడ్డారు అని మీకు తెలియచేసుకుంటున్నాను.

కొవ్వాడ రిజర్వాయరు అయితే ఎవరికీ చెప్పకుండా గేట్లు ఎత్తివేసినందు వల్ల చాలా గ్రామాలు ముంపుకు గురయ్యాయి. పై నుండి వరద వస్తున్న విషయం తెలిసినప్పటికీ అధికారులు తమ్మిలేరు పరిసర ప్రాంత ప్రజల్ని ముందుగా హెచ్చరించలేదు. ఆ విధంగా ముందుగానే అధికారులు అప్రమత్తం చేసి ఉన్నట్లయితే ప్రజలు ముందుగానే జాగ్రత్త పడేవాళ్లు. అది కూడా

చేయలేకపోయినందు వల్ల కూడా చాలా నష్టం జరిగింది. నాగిరెడ్డిగూడెం రిజర్వాయరు నుండి ఒకేసారి 20 వేల క్యూసెక్కుల నీరు తమ్మిలేరుకు వచ్చినపుడు రెవిన్యూ అధికారులు ప్రజల్ని హెచ్చరించలేదు. దాని వల్ల 30 గ్రామాలు మూడు రోజుల పాటు నీటిలోనే ఉండిపోయి, ఎక్కడకూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటివి మనం ఆలోచించినపుడు, కొన్ని ముందు జాగ్రతలు తీసుకొని ఉండి ఉంటే, వాళ్ల బాధల్ని కొంత తగ్గించే వాళ్లం, వాళ్ల ఆస్థి నష్టం, ప్రాణ నష్టం తగ్గించి ఉండేవాళ్లమని మీకు తెలియచేసుకుంటున్నాను.

అదే విధంగా ఖమ్మం జిల్లా వైరా, మున్నేరు, కమ్మవారిపాలెం, దాములూరు, కొణత ఆత్మకూరు, రుద్రవరం,సోమవరం మొదలైన గ్రామాల్లో అయితే వరి, మొక్కజొన్న, అరటి తోటలు, కాయగూరల పంటలు బాగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది.

కృష్ణా జిల్లా నందిగామ మండలంలో అయితే ఎప్పుడూ లేని విధంగా మొత్తం దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అదే విధంగా చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల మండలాలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయి.

విజయవాడ రూరల్ మండలానికి నేను వెళ్లాను. రూరల్ మండలంలోని చెరుకు, మామిడి తోటలు దెబ్బతిన్నవి. విజయవాడ టౌన్‌కు ఏయే బెనిఫిట్స్ ఇచ్చారో ఆ బెనిఫిట్స్ ప్రక్కనే ఉన్న పంచాయితీలకు ఇవ్వలేదు. దాని ప్రక్కనే ఉన్న పంచాయితీలను పట్టించుకోకపోవడం వల్ల వారు చాలా బాధ పడే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే టౌన్‌కు ఆనుకుని ఉన్న పంచాయితీలకు కూడా మీరు సరిగా ఇవ్వలేకపోయారని చాలా మంది బాధ పడే పరిస్థితి వచ్చింది. అదే విధంగా జగ్గయపేటలో ఒక అమ్మాయి వరదల్లో చిక్కుకుని చనిపోయి, డెడ్ బాడీ నీటిలో కొట్టుకుని పోతున్నా ఏ ఒక్క ఆఫీసరు కూడా ఆ విషయాన్ని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు అయినా మానవతా దృక్పథంతో మనం వ్యవహరించి ఉన్నట్లయితే, ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేవి, ప్రజల్లో ఒక నమ్మకం వచ్చేది.

విజయనగరం జిల్లాలో అయితే 73 చెరువులు తెగిపోయాయి. కొన్ని షాపులు అయితే పూర్తిగా మునిగిపోయాయి కూడా. విశాఖ జిల్లాలో 43 చెరువులు దెబ్బతిన్నాయి. 4740 ఇళ్లు పూర్తిగా నీటితో మునిగిపోయాయి. వరి అయితే 6500 ఎకరాల్లో దెబ్బ తిన్నది. చెరుకు అయితే 8 వేల ఎకరాలు, అరటి అయితే 5 వేల ఎకరాలు, మొక్కజొన్న వేయి ఎకరాల్లో ఈ విధంగా చాలా వరకు పంటలు ఆ జిల్లాలో దెబ్బతిన్నవి.

గుంటూరు జిల్లా విషయానికి వస్తే, అక్కడ 16,520 హెక్టార్లలో వరి, పత్తి పంటలు దెబ్బ తిన్నాయి. నిజామాబాద్ జిల్లా బిచ్‌కుంద్ మండలంలో అయితే ఆ రోజున కురిసిన భారీ వర్షానికి 16 గ్రామాలు దెబ్బతిన్నాయి. నల్గొండ జిల్లాలో 49 మండలాల్లోని 900 గ్రామాలు నష్టపోయే పరిస్థితి వచ్చిందని మీకు తెలియచేసుకుంటున్నాను. అదే మాదిరిగా అధ్యక్షా, మొత్తం రాష్ట్రం దెబ్బ తిన్నది. కరీంనగర్ జిల్లాలో అయితే చెరువులు గాని, కుంటలు గాని తెగిపోయాయి. కోహెడ మండలం, మంథని డివిజన్, హుజూరాబాద్‌లో అయితే పెద్ద ఎత్తున నష్టం జరిగింది. అదే మాదిరిగా వరంగల్ జిల్లాలో అయితే 348 చెరువులు తెగిపోయాయి.

ఉ.11.10

ఆస్తులు కూడా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఇక్కడ నేను ప్రభుత్వాన్ని కోరేది, ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగినపుడు ఉదారంగా ముందుకు పోవలసిన అవసరం ఉంది. బాధితులను పెద్ద ఎత్తున ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. వరదలు చెప్పిరావు. వచ్చేక ప్రభుత్వం తరఫున ఏ విధంగా స్పందిస్తున్నాము, మానవతా దృక్పథంతో ఏ విధంగా ఆదుకుంటున్నామో, వాళ్ల బాధలను ఏ విధంగా తగ్గించగలుగుతున్నాము అనేది చాలా ముఖ్యం.

నేను విజయవాడకి వెళ్లినపుడు చాలామంది చెప్పింది, ప్రభుత్వం క్యాంపు పెట్టలేదని. ఎలక్షన్సు ఉన్నాయని రాజకీయ పార్టీల అభ్యర్థులే పోటీ పడి, పెట్టారు గాని ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని చెప్పారు. ఇది కూడా ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. నేను కృష్ణా జిల్లాలో చాలా ప్రాంతాలు తిరిగాను. కొల్లేరు ప్రాంతం తిరిగేను. అక్కడ కొన్ని గ్రామాలు నీట మునిగిఉన్నాయి. మేము పడవలలో పోయాము. ఆ ప్రాంతంలో ప్రభుత్వం కనీసం మంచి నీళ్లు ఇవ్వలేకపోయారు. 19వ తేదీన జరిగితే 26వ తేదీ వరకూ నీళ్లివ్వలేకపోయారు. వాళ్లు ఆ నీళ్లనే కాచుకుని తాగేరు. ఈ రోజులలో మనం చాలా సులభంగా మంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. మంచి నీళ్లు ఇవ్వలేకపోతే వాళ్లు ఆ వరదనీళ్లనే తాగుతున్నారు, దాని వల్ల అనారోగ్యం వచ్చే ప్రమాదం ఉంటుంది. దీనిని ప్రభుత్వం ఆలోచించుకోవాలి.

ఖమ్మం పట్టణంలో బొక్కలగడ్డ ఏరియాలో చాలా స్పష్టంగా చెప్పారు. ఇంతవరకూ అధికారులు ఎవరూ రాలేదని, వచ్చినా సరిగా స్పందించలేదని స్పష్టంగా చెప్పారు. ఇది నేను చెప్పడం కాదు. నేను పోయినపుడు ముఖ్యమంత్రి గారు కూడా పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్లారు. మా ఇద్దరి ఫీడ్ బ్యాక్ చూస్తే, ముఖ్యమంత్రి గారు అక్కడి మనుష్యులను అడిగితే, మీకు అన్నీ అందుతున్నాయా అని అడిగితే, చాలా స్పష్టంగా వాళ్లు చెప్పారు, మేము బాగా దెబ్బ తిన్నాం, ఎవరూ రాలేదు, ఎవరూ లెక్క చెయ్యలేదు, మా గోడు ఎవరికి చెప్పుకోవాలని వారు అడిగేరు. అదే మాదిరిగా ముఖ్యమంత్రి గారు చెప్పినది, కుటుంబానికి 20 కేజీల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ ఇచ్చామని. అంటే వాళ్లు, మాకు 5 లీటర్లు ఇవ్వలేదు 3 లీటర్లే ఇచ్చారని ముఖ్యమంత్రి గారికి ఫిర్యాదు చేశారు. అదే మాదిరిగా మళ్లీ ఇస్తామని అంటే సక్రమంగా ఇవ్వమని, వాళ్లు భయంతో అడుగుతూ, గతంలో ఇవ్వలేదని, ఇళ్లు కట్టించమని, రిలీఫ్ ఇవ్వమని ముఖ్యమంత్రి గారిని అడిగేరు. నేను పోయినపుడు అడిగితే, మీకు భోజనం పెట్టారా, అధికారులు వచ్చారా అని అడిగితే అధికారులు ఎవరూ రాలేదని, గ్రామస్థులే చందాలు వేసుకుని భోజనం పెట్టారని చాలా స్పష్టంగా చెప్పారు. వరదలు వచ్చేక అధికార యంత్రాంగం రెండు మూడు రోజులకు వచ్చారని స్పష్టంగా చెప్పారు.

వరదలు వచ్చినపుడు 10 జిల్లాలలో చాలా మంది దెబ్బ తిన్నపుడు, నేను ప్రభుత్వానికి సజెషన్ ఇస్తున్నాను. వారు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అడ్మినిస్ట్రేషను ఇంకా అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా మానిటర్ చేసి, ఎవరైతే బాధలో ఉన్నారో వారికి సరైన సహాయక చర్యలు అందించాల్సిన అవసరం ఉంది. అందుకని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడం గాని, ఎక్కువగా తిరగడం కాని చేస్తే సమాచారం వస్తుంది. చేయకపోతే చాలా మంది నష్టపోతున్నారు. వరదల వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బ తిన్న వారికి మానవతా దృక్పథంతో సహాయ పడకపోతే ఇబ్బందులు వస్తాయి. మంత్రి గారు చెప్పారు, 3 లక్షల 50 వేల హెక్టార్ల పంట పొలాలు నష్టపోయాయని. ఎంతవరకూ ఎన్యూమరేషను చేశారు? చేస్తే ఎంతవరకూ డబ్బు ఇచ్చారు? జనరల్‌గా మనం ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తే కింద స్థాయిలో వాటిని ఫాలో అవుతారని నమ్మకం లేదు. మీరే జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. సర్వే సరిగా జరిగిందా లేదా అనేది మనం చూసుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇచ్చే డబ్బు కూడా కింది స్థాయిలో సక్రమంగా అందుతోందా లేదా చూసుకోవాలి. మినిమం రిలీఫ్ ఇస్తున్నాం మనం. చాలా మంది దుర్వినియోగం చేసే పరిస్థితి వస్తోంది. ఏ విధంగా చేస్తున్నారో ఆలోచించాల్సిన అవసరం ఉంది. పద్ధతి ప్రకారం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. మీరు చెప్పండి, ఎవరైతే క్యాంపు పెట్టారో వాళ్లు 20 కేజీల బియ్యం ఇచ్చామంటున్నారు గాని, ప్రజలలో అపోహ ఉంది, 20 కేజీల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్‌లో తగ్గించి ఇస్తున్నారని. స్టాకు లేదని 10 కేజీల బియ్యం ఒక్కొక్క చోట ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అవన్నీ వెరిఫై చేయాలని ముఖ్యమంత్రి గారిని, గవర్నమెంటుని కోరుతున్నాను.

ధవళేశ్వరం బ్యారేజి వద్ద గేట్లు ఎత్తమంటే, విద్యుత్ సరఫరా లేదని సకాలంలో ఎత్తలేదు. జనరేటరు ఆపరేట్ చేస్తే సరిపోతుందనుకుంటే, డీజిల్‌కి డబ్బులు లేవని డి.ఇ, ఏ.ఇ. చేతులెత్తేస్తే, ఎమ్మార్వో పోయి గేట్లు ఎత్తారు. ఇలాంటివి సందర్భాలలో

ఎవరైతే నిర్లక్ష్యం వహించారో వారి మీద యాక్షను తీసుకోవాలని, ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోవాలని కోరుతున్నాను. చాలా ప్రాంతాలలో చూస్తే వరద వచ్చేక అధికారులు రాలేదని, మూడు రోజుల పాటు అన్నం కూడా తినలేదని, పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, విష జ్వరాలు వస్తున్నాయని తూర్పు గోదావరి జిల్లాలో ప్రజలు బాధ పడ్డారు. చాలా మంది బాధ పడింది, సరైన సమయంలో బియ్యం, కిరోసిన్, డబ్బు అందలేదని. అవసరం ఉన్న చోట రైట్ టైములో స్పందించాల్సిన అవసరం ఉంది.

మీరిచ్చిన నోట్‌లో ఉంది, ఆ రోజు ప్రధానమంత్రికి మెమోరాండం ఇచ్చామని, సోనియా గాంధీ గారికి రిప్రజెంటేషను ఇచ్చామని, వారు వచ్చి బాధితులను ఓదార్చారని. ఓదార్చినందు వల్ల ఫలితాలు రావు. ప్రజలు కష్టంలో ఉన్నారు. ఇటు రాష్ట్రం ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని ఉదారంగా గ్రాంటు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలి. ఒకసారి ఆలోచిస్తే, 20వ తేదీన వరదలు వచ్చేయి. ఈ రోజు 2వ తేదీ. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ రోజు ప్రధానమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. మీరు రిప్రజెంటేషను ఇచ్చారు. తర్వాత సోనియా గాంధీ వస్తే మొత్తం చూపించారు. సెంట్రల్ టీమ్ వచ్చాక మొత్తం తిరిగారు. హడావుడిగా చేశారని సరిగా తిరగలేదని, ఫొటో ప్రదర్శన మాత్రం చూశారని అంటున్నారు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, ఇంత సమయం అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ మాత్రం రిలీఫ్ రాలేదు. ఏమాత్రం సహాయం రాలేదు. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగేక కేంద్రం ఇమీడియెట్‌గా ఆదుకోవలసిన పరిస్థితి, బాధ్యత వారి మీద ఉంది. రూ.30 కోట్లు రిలీజ్ చేశారు. రూ.30 కోట్లు ఇంత పెద్ద ఎత్తున వరదలలో ఏమూలకూ సరిపోదు. మీరే లెక్కలు ఇచ్చారు. 3 లక్షల 50 వేల హెక్టార్లలో పంట నష్టం అయ్యిందని చెప్పారు. కొన్ని లక్షల ఇళ్లు కూలిపోయాయి, కొన్ని లక్షల కుటుంబాలు నిరాశ్రయు లయ్యారు అని. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు దెబ్బ తిన్నాక ఏం చేశారో మీరు ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ డబ్బు తెచ్చే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు చూస్తే, జవార్, బాజరా, రాగి, ఆముదాలు వీటన్నిటికీ వెయ్యి రూపాయలు ఇస్తే, మీరు ఇప్పుడు రూ.1250 అన్నారు. అదే మాదిరిగా మొక్కజొన్న, పప్పుధాన్యాలు, సన్‌ఫ్లవర్ చూస్తే రూ.1250 నుంచి రూ.1575 అని చెప్పారు. ప్యాడీ రూ.1500 నుంచి రూ. 1875 అన్నారు. మీరొక రేషియో పెట్టుకున్నారు. ఒకసారి చూస్తే, తెలుగుదేశం హయాంలో కొంత మేము పెంచాము. రూ.600 ఉంటే దానిని రూ.1500 ఇవ్వాలి. హార్టీ కల్చర్ చాలా తక్కువగా ఉంది. మేము హార్టీకల్చర్‌కు రూ.3 వేలు ఇచ్చాము. బనానా రూ.4000 ఇచ్చాము. తమలపాకులు ఒక్కొక్క సెంటుకి రూ.100 చొప్పున డబ్బు ఇవ్వడం జరిగింది. టుబాకో రూ.2 వేలు ఇచ్చాము. అప్పటి నారమ్స్ ప్రకారం అప్పుడు ఇచ్చాం. ఇప్పుడు 25 శాతం మీరు ఎక్కువ ఇస్తున్నారు. నేను అడిగేది, 25 శాతం సరిపోదని నా ఉద్దేశ్యం. అన్నీ పెరుగుతున్నాయి. కనీసం 50 శాతం గాని, 100 శాతం గాని ఇస్తే బాగుంటుంది. కనీసం 50 శాతం ఇస్తే కొంత వరకూ కవర్ అవుతుంది. ప్రభుత్వం ఆలోచించాలి. 25 శాతం కాకుండా 50 శాతం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

చనిపోయిన వారు 120 మంది ఉన్నారు. ఇంతకు మునుపు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఇన్సూరెన్సు ఉంది. ప్రధానమంత్రి రిలీఫ్ నుంచి రూ.50 వేలు ఇచ్చిన సందర్భం ఉంది. ఇంకో రూ.50 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందర్భం ఉంది. ఆ విధంగా రూ. 1 లక్ష ఇచ్చి, ప్రధానమంత్రి రిలీఫ్ నుంచి రూ.50 వేలు, ఇన్సూరెన్సు రూ.50 వేలు ఇస్తే రూ.2 లక్షలు అవుతుంది.

ఉ 11 .20

రు . 2 లక్షలు చనిపోయినవారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఇండ్లు కోల్పోయిన వారికి రు 500 ఇస్తున్నారు . పూర్తిగా డ్యామేజ్ అయితే రు 2 వేలు, పార్షియల్ డ్యామేజ్ అయితే రు 1000 లు ఇవ్వాలనీ, వంటపాత్రలకు ఏదయితే రు 500 ఇస్తున్నారో దానిని రు 1000 లు గా చేయాలనీ, ఇంకా సహాయం ఇవ్వని కుటుంబాలు ఏవయితే ఉన్నాయో వాటిని వెరెఫై చేసి 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . మళ్లీ పంట వేసుకోవడం గురించి, చాలావరకు పంటలు దెబ్బతిన్నాయి, యూరియా అయితే అందుబాటులో లేదు . చాలా

సమస్యలు ఉన్నాయి . ఇప్పుడు యూరియా గానీ కెమికల్ ఫెర్టిలైజర్స్ గానీ ఇవ్వగలిగితే, ఈ పరిస్థితినుండి బయటపడడానికి అవకాశం ఉంటుంది . ఇన్‌పుట్స్ కూడా సరైన సమయంలో ఇవ్వాలి . ఎన్యూమరేషన్ కూడా మీరు వెంటనే చేయాల్సిన అవసరం ఉంది . రైతులకు రుణసౌకర్యాలను రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నాను . వీవర్స్‌కు సంబంధించి వారి మగ్గాలు వరదలకు తడిసిపోయి దాదాపు 10 రోజులు భృతి లేకుండా ఉండవలసి వచ్చింది . వారికి రు 1000 లు 20 కిలోల బియ్యం ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను . మత్స్య కార్మికులకు సంబంధించి మంత్రులు ఒక విషయం ఆలోచించవలసి ఉంది . వారి వలలు దెబ్బతిన్నాయి, పడవలు పోయాయి . వారికి ఏ విధంగా చేశారు చేయబోతున్నారు అన్నది ఒకసారి చెప్పాలని కోరుతున్నాను . పోయినసారి సునామీ వచ్చినపుడు రు 135 నుండి రు . 140 కోట్ల వరకు కేంద్రప్రభుత్వం డబ్బు ఇచ్చింది . ఇది కాక ప్రతి ఒక్కరు ఉదారంగా డొనేషన్స్ కూడా ఇవ్వడం జరిగింది . కానీ మత్స్యకార్మికులకు ఎక్కడా పెద్దగా రిహ్యాబిలిటేషన్ జరగలేదు . ఇప్పుడు కూడా చాలా మంది దెబ్బతిన్నారు . వీరికి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు చెప్పాలని కోరుతున్నాను . అదేవిధంగా పశువులు, గొర్రెలు, గేదెలు, ఆవులు, మేకలు ఇవన్నీ బాగా దెబ్బతిన్నాయి . వారికి కూడా రిహ్యాబిలిటేషన్ చేయాల్సిన అవసరం ఉంది . వీరికి మళ్లీ రుణాలు ఇప్పించి రిహ్యాబిలిటేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . విత్తనాలు కూడా పెద్దఎత్తున సబ్సిడీ మీద ఇవ్వాలని కోరుతున్నాను . చాలావరకు చెరువులకు గండ్లు పడ్డాయి . ఇక్కడ ప్రభుత్వం ఒకటి గమనించాలి . నామినేషన్ పేరుతో మళ్లీ అక్కడ మోసం జరిగే పరిస్థితి వస్తున్నది . కొన్ని చోట రాజకియ కారణాలతో చెరువులకు గండ్లు పూడ్చని పరిస్థితి ఉంది . గండ్లు పడితే వెంటనే రింగ్‌బండ్ వేయాలి . ఉన్న వాటర్‌ను ప్రొటెక్ట్ చేయాలి . అదేవిధంగా డ్రింకింగ్ వాటర్‌ను కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఇది కూడా సరిగా జరిగినట్లు లేదు . ఇప్పటివరకు ఎన్ని చెరువులకు ఆ విధంగా రింగ్‌బండ్లు వేశారు, ఎన్ని గండ్లు పూడ్చారు అనేది ఆలోచించి, వీటికి వెంటనే వార్ ఫుట్టింగ్ మీద చర్యలు తీసుకోవలసి ఉంది . అదేవిధంగా రోడ్లు చాలావరకు దెబ్బతిన్నాయి . వాటికి పెద్దఎత్తున రిపేర్ చేయాలి . ఇది కాకుండా అంటువ్యాధులు కూడా ప్రబలే పరిస్థితి వచ్చింది . డయేరియా, మలేరియా వంటి చాలా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది . దీనికి టీమ్స్‌ను ఇంకా యాక్టివైజ్ చేసి మీరు చేయాల్సిన అవసరం ఉంది . అన్నింటికంటే ముఖ్యంగా డబ్బులు కూడా చాలా అవసరం . నా ఉద్దేశ్యం ప్రకారం ఇప్పటికి 10 రోజులు అయింది . మీరు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి . మహారాష్ట్రలో వరదలు వస్తే ఇమీడియట్‌గా కేంద్రం వారు రు 500 లేక రు . 1000 కోట్లు ఇచ్చారు . ఆ విధంగా మనకు కూడా పెద్దఎత్తున నష్టం వచ్చినపుడు, మీరు కూడా ఆలోచించుకోవాలి, మేము అపోజిషన్ పార్టీనుండి సిద్ధంగా ఉన్నాము . అవసరమైతే ఆల్‌పార్టీ ఢిల్లీకి వెళితే మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము . ఆ విధంగా ఆల్‌పార్టీని లీడ్‌చేసి ఎక్కువ డబ్బులు తీసుకురావడం, ఈ బాధితులను ఆదుకోవడం కోసం మీరు ముందుకు రావాల్సిన అవసరం ఉంది . అన్నిటికంటే ముఖ్యమైనది, ఇవన్నీ మీరు ఆలోచించుకుని మీరు అనుకున్నది గ్రాస్‌రూట్స్‌లో ఎంతవరకు ఇంప్లిమెంట్ అయిందనేది ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకుని మిసప్రాప్రియేషన్, అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి . ఎప్పటికప్పుడు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టుకుని, వారు ఇచ్చే ఫీడ్‌బ్యా క్ తీసుకుని , ఓపెన్‌మైండ్‌తో ఉండి ఎవరయతే వరదలలో దెబ్బతిన్న బాధితులను ఆదుకోడానికి అన్నివిధాల ప్రభుత్వం ముందుకు రావాలని మరొకసారి కోరుకుంటూ, మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎం . బుద్ధప్రసాద్ (అవనిగడ్డ): అధ్యక్షా, రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతం, వరదల వలన తీవ్రనష్టం ఎదుర్కోవడం, ప్రత్యేకించి వరద తాకిడికి , తుఫానుతాకిడికి గురైన నియోజకవర్గం ప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం కలిగించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . నా ముందు మాట్లాడిన ప్రతిపక్షనాయకులు

శ్రీ చంద్రబాబు నాయుడుగారు ఈ వరద పరిస్థితి మీద మాట్లాడారు, చాలా విమర్శలు చేశారు . కానీ వారు ఆత్మవిమర్శ చేసుకుంటే ......

( అంతరాయం )

వారి తొమ్మిదేండ్ల పరిపాలనలో చేయలేని పనుల గురించి ఒకసారి ఆత్మవిమర్శ చేసుకుంటే వారి ప్రసంగం చాలా సముచితంగా ఉండేది, అందరికీ హర్షదాయకంగా ఉండేదని మనవి చేస్తున్నాను . గతంలో కూడా చంద్రబాబు నాయుడుగారి హయాంలో 1998, 2000 సంవత్సరంలో కూడా తీవ్రమైన వరదలు వచ్చాయి . అప్పుడు కూడా అసెంబ్లీలో చాలా పెద్దఎత్తున డిస్కషన్ జరిగింది . వరదతాకిడికి నష్టాలు జరగకుండా శాశ్వతమైన కార్యక్రమాలు తీసుకుంటామని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు చెప్పడం జరిగింది . కానీ వారు చెప్పిన విధంగా శాశ్వతమైన నివారణ కార్యక్రమాలు తీసుకుంటే ఈ రోజు వరదల వలన ప్రజలు నష్టపోయి ఉండే పరిస్థితి వచ్చి ఉండేది కాని మనవిచేస్తున్నాను . ప్రత్యేకించి, మా కృష్ణాజిల్లాకు సంబంధించి బుడమేరు, కొల్లేరు వరదముంపు గురించి గత అసెంబ్లీలో డిస్కషన్ జరిగినపుడు, బుడమేరుపై నిపుణుల కమిటీని వేసి శాశ్వతమైన పరిష్కారం చేస్తామని అన్నారు . ఆ నిపుణుల కమిటీ ఏమయింది ? ఏమిచేశారు ? ఈ రోజుకు కూడా ఎవరికీ తెలియని విషయం . వారు చెప్పిన విషయం బుడమేరు నిపుణుల కమిటీ వారు వేస్తే, వారు ఏ నివేదిక ఇచ్చారో, ఆ విధంగా శాశ్వతమైన చర్యలు చేపట్టి ఉంటే బుడమేరు ప్రాంతంలో ఈ తీవ్రమైన నష్టం వచ్చి ఉండేది కాదు . వేలాది ఇండ్లు ముంపుకు గురయ్యేవి కాదు, దాదాపు 27 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం జరిగి ఉండేది కాదని మనవిచేస్తున్నాను .

( అంతరాయం )

వాస్తవాలు చెబుతున్నాను . ఇంతకుముందు ఏమి జరిగిందో చెప్పారు కదా ? కొల్లేరులో ఆక్రమణలను అరికట్టలేకపోయారు . అరికట్టి ఉంటే వారిపార్టీకి సంబంధించిన మంత్రులు కూడా ఆక్రమణలో పాత్రధారులు, ఆ ఆక్రమణలు మీద చర్య తీసుకుని ఉంటే ఈ రోజు కొల్లేరు ముంపు వలన ప్రమాదం జరిగి ఉండేది కాదు . నిన్న పడవలో వెళ్లి చూచివచ్చానని చెబుతున్నారు చంద్రబాబు నాయుడుగారు, దోషులపై వారు ఆ రోజే చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని మనవి చేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : చర్చను సబ్జక్టులోకి తెండి .

శ్రీ ఎం . బుద్ధప్రసాద్ : వరదలు వస్తే తాత్కాలికంగా బియ్యం, నష్టపరిహారం అందించడం కాదు . శాశ్వతమైన నివారణ చర్యలు చేపట్టినపుడే శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని మనవిచేస్తున్నాను . ఆ రకమైన కార్యక్రమాలు గత 9 సంవత్సరాల నుండి చేయలేదు . రాష్ట్ర ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు శాశ్వత నివారణ చర్యలపై దృష్టిసారించి చేస్తున్నారు అని మనవిచేస్తున్నాను . మొన్న ముఖ్యమంత్రిగారు బుడమేరు వచ్చినపుడు ఒక వృద్ధ మహిళ వారి దగ్గరకు వచ్చి ఎన్ని సంవత్సరాలు ఈ విధంగా మేము నష్టపడాలి ? ప్రమాదం రాగానే కొంత కాలం మమ్ములను ఈ శిబిరంలో పెట్టి మర్చిపోతారు . ఎంతకాలం బాధలు పడాలని ఒక వృద్ధమహిళ అంటే, ఆ మాటలు మన ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారిని కదిలించడం, శాశ్వతమైన పరిష్కారమార్గాలు చేయాలని వారు ఈ రోజు కార్యక్రమం చేపట్టడం జరిగింది . కృష్ణాజిల్లా లో విజయవాడ నుండి పులిగడ్డ వరకు వరదకట్ట ఉంది . ఆగష్టు 8వ తేదీన దివిసీమకు వరద వచ్చిందని తెలుసుకుని హుటాహుటిన బయలుదేరి విజయవాడ రావడం జరిగింది . ఈ వరదకట్టను డబుల్ లెంగ్త్ చేయాలన్సిన అవసరం ఉందని మేము వారికి చెబితే, వెంటనే రు . 40 కోట్లు శాంక్షన్ చేశారు . బుడమేరు వరదకట్టకు కూడా రు . 40 కోట్లు శాంక్షన్ చేశారు . ఈ రోజు ఇక్కడ మాట్లాడుతున్న పెద్దలను అడుగుతున్నాను . 2000 సంవత్సరంలో వరద వస్తే కేవలం రు . 5 కోట్లు మాత్రమే శాంక్షన్ చేశారు .

ఉ.11.30

ఈ రకంగా ఈవాళ ఎక్కడైతే శాశ్వత నివారణా చర్యలు చేపట్టడానికి అవకాశం వుండి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరుగుతోందో, అటువంటి ఏ విషయాన్నైనా మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వారు స్పందించి, అక్కడికక్కడే నిర్ణయాలను తీసుకుని కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. ఈ రకమైన దృక్పథం కనుక గత ప్రభుత్వానికి వుండి వుంటే, ఈనాడు ఈ పరిస్థితి మనకు దాపురించి వుండేది కాదు. అదే విధంగా, ..........

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అయ్యా, మీరు ఏమి చేసారో అందరికీ తెలుసు. 1998లో దివిసీమకు వరదలు వచ్చినపుడు మీరు సక్రమంగా పనిచేయని కారణంగానే ఆ తరువాత జరిగిన ఎన్నికలలో ప్రజలు నన్ను గెలిపించడం జరిగింది. వరదలు సంభవించిన నేపద్యంలో, సహాయ కార్యక్రమాలను చేపట్టడంలో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం విఫలమైందని అంటున్నారు. నిజంగానే కనుక డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం విఫలమై వున్నట్లయితే నిన్న గాక మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి వుండేవారే కాదు.

విజయవాడ నగరంలో కూడా ఏ మాత్రం సహాయ, పునరావాస కార్యక్రమాలను చేపట్టలేదని అంటున్నారు. అయితే వారు చెప్పినట్లుగా ఏ విధమైన సహాయ, పునరావాస కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టకపోయి వున్నట్లయితే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించి వుండేదే కాదు. వరదలు సంభవించిన చోట్ల మా ప్రభుత్వం స్పందించి చేసిన సహాయ, పునరావాస కార్యక్రమాలు బాగున్నాయని మునిసిపాలిటీలలో ప్రజలు వారి మద్దతును మా పార్టీకి, ప్రభుత్వానికి చాటి చెప్పారు. దయచేసి మీరు కూడా కొంత ఆలోచన చేయండి. గతంలో మీరు చేసిన తప్పులను సరిదిద్దుకునే ఆలోచన చేయండి. అంతే కాని అనవసరమైన విమర్శలు చేయడం అంత మంచిది కాదని తెలియజేస్తున్నాను.

కృష్ణా నది నుంచి దాదాపు 1000 టి.ఎం.సి.ల నీరు వృథాగా సముద్రంలో కలసిపోతున్నది. ఇంకా 400 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి పోతున్నదని అంచనా వేస్తున్నారు. అంటే మొత్తం సుమారు 1400 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి పోతున్న పరిస్థితి వచ్చింది. కృష్ణా నది మీద మనం గతంలో ప్రాజక్టులను కనుక నిర్మించుకుని వుండి వున్నట్లయితే ప్రస్తుతం వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని వినియోగించుకుని వుండే వారం, తద్వారా మన రాష్ట్రం సస్యశ్యామలం అయి వుండేది. పోలవరం ప్రాజక్ట్45 టి.ఎం.సి.ల నీటి నిల్వ సామర్థ్యం గలది. దాని గురించి వారు ఆలోచన చేయలేదు. ఇప్పుడు మనకు సముద్రంలో వృ థాగా పోతున్న నీటితో ఆ ప్రాజక్టును 10 సార్లు నింపుకోవచ్చు. గత ప్రభుత్వం వరద నీటిని నిల్వ చేసుకునే విధంగా కనుక కార్యక్రమాలను చేపట్టి వున్నట్లయితే ఈ రోజు ఈ విధంగా నీరు సముద్రంలోకి వృథాగా పోయి వుండేది కాదు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం జలయజ్ఞాన్ని చేపట్టి దాదాపు 875 టి.ఎం.సి.ల నీటితో 10 ప్రాజక్టుల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఎందుకంటే ఇప్పుడు చాలా మంది మాట్లాడుతున్నారు, నీరు లేకుండా ప్రాజక్టులా అంటున్నారు. ఈవాళ డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం మొదలు పెట్టిన ప్రాజక్టులను కనుక మీరే మొదలు పెట్టి పూర్తి చేసి వుంటే వృ థాగా పోయే నీటితో రాష్ట్రాన్ని మనం సస్యశ్యామలం చేసుకుని వుండే వారం కదా. ఆ రకంగా మీరు ఆలోచన చేయకుండా పైగా ఆవేశంగా మాట్లాడుతున్నారు. ప్రజలు మిమ్మల్ని 'ఛీ' కొడుతున్నా కూడా ఇంకా ఆత్మవిమర్శ చేసుకోకపోవడం నిజంగానే చాలా విచారకరమైన విషయం. వరద నివారణ చర్యలు చేపట్టడంలోను, శాశ్వతమైన కార్యక్రమాలు చేపడుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

వరదలలో బాగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం 25 శాతం పెంచినట్లుగా తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు విజయవాడ వచ్చినపుడు, ' నిబంధనలు అనుకూలిస్తే, 50 శాతానికి నష్టపరిహారాన్ని పెంచడానికి సిద్ధంగా వున్నానని ' అన్నారు. ఏది ఏమైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడానికి కంకణం కట్టుకుంది కనుక రైతాంగాన్ని ఆదుకోవాలని, పేద ప్రజలను ఆదుకోవాలని, నష్ట పరిహారం పెంచే విషయంలో ఏమైనా ఆలోచన చేసి పేద రైతాంగాన్ని మరింత ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. కృష్ణా జిల్లాలో మున్నేరు, బుడమేరు, కొల్లేరు వాగులు పొంగిన నేపథ్యంలో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, దానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను.

పంచాయతీ రాజ్ రోడ్లు బాగా దెబ్బ తిన్నాయి. వాటిని పునర్నిర్మాణం చేయడానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కృష్ణా జిల్లా పరిషత్తు తెలుగుదేశం పార్టీ ఆధీనంలో వుంది. ఇంత విపత్తు సంభవించినపుడు మా జిల్లా పరిషత్ చైర్మన్ గారు వచ్చి మమ్మల్ని చూసిన పరిస్థితి లేదు, తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన పరిస్థితి లేదు. ఆ విధమైన పరిస్థితి వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం సహాయ శిబిరాలను చాలా పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది. ఆ శిబిరాలలో వున్న వారికి కావలసిన సకల సదుపాయాలను కల్పించడం జరిగింది. ప్రజలకు ఎక్కడా అసంతృప్తి కలుగలేదు. ముఖ్యమంత్రి గారే స్వయంగా వచ్చి అక్కడున్న ప్రజలను ' ఏర్పాట్లు ఎట్లా వున్నాయని ' అడిగితే వారందరూ సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అక్కడ వండిన పదార్థాలను రుచి చూసారు. వరద సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టడం ఒక ఎత్తయితే మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి స్వీయ పర్యవేక్షణలో ఎక్కడ ఇబ్బంది కలుగుతుంటే అక్కడకు ఆయన వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పడం మరొక ఎత్తు. అందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దెబ్బ తిన్న రహదారుల పునర్నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, పంట నష్టం జరిగిన రైతాంగానికి ఎక్కువగా నష్టపరిహారాన్నిచ్చి ఆదుకోవాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, గౌరవనీయులైన బుద్ధ ప్రసాద్‌గారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో వరదలు సంభవించినపుడు, ముఖ్యంగా కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా శాశ్వతమైన పరిష్కారాన్ని ముఖ్యమంత్రి గారు కనుగొంటున్నారని చెప్పారు. దాంట్లో అంతర్భాగంగానే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి కంప్లీట్‌గా 40,000 క్యూసెక్కుల నీటిని ..........

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

వారికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందీ వుండదు. అందుచేత ..........

( తిరిగి అంతరాయం )

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ డి.శ్రీనివాసరావు (చెన్నూరు) : అధ్యక్షా, మన రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు వరదల వల్ల ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో అనేకమంది రైతులు తమ ఇండ్లను, పంటలను, పశువులను నష్టపోయారు. మన భారత ప్రభుత్వం చేసిన కొన్ని సూచనలను కనుక మనం వరదలు వచ్చినపుడు పాటించినట్లయితే నష్టాన్ని మనం కొంత మేరకైనా తగ్గించుకోవచ్చును. ప్రభుత్వాలు ఆ విధంగా చర్యలు తీసుకోకపోవడం వల్ల మనం అధికంగా నష్టపోవలసి వచ్చింది. వరదల విషయాన్ని గురించి

అధికార పక్ష సభ్యులు, మన ప్రతిపక్ష సభ్యులూ మాట్లాడారు. వారిరువురూ మాట్లాడుతూ కొన్ని వాస్తవాలతోపాటు కొన్ని సూచనలను కూడా పేర్కొన్నారు.

కాని గత 50 సంవత్సరాలుగా తెలంగాణా ప్రాంతంలో నీటి పారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల, ఈ రోజు మన రాష్ట్రంలో సంభవించిన వర్షాలు, వరదల వల్ల అత్యధికంగా నష్టపోయిన ప్రాంతం కేవలం తెలంగాణా ప్రాంతమేనని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో కెనాల్స్ లేకపోవచ్చు కాని చిన్న చిన్న గొలుసుకట్టు చెరువులు వున్నాయి. అవి ఒక్క చెరువు తెగిపోతే వరుసగా అన్నీ తెగిపోవడం, తద్వారా విపరీతమైన నష్టాలు సంభవించడం జరుగుతోంది.

అసలే కరువు పీడిత ప్రాంతం. అనుకోకుండా 10 సంవత్సరాలకు ఒకసారి వర్షాలు రావడం, ఒకేసారి అధిక స్థాయిలో వర్షాలు కురిసి, గొలుసుకట్టు చెరువులు ఒకదాని వెంట మరొకటి తెగి నష్టాలు రావడం జరుగుతోందని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ వరదల వల్ల తెలంగాణా ప్రాంతంలో కొన్ని వేల ఇళ్లు దెబ్బతినడం జరిగింది. అదే విధంగా వరంగల్ జిల్లాలో కూడా అనేక ఇళ్లు పాక్షికంగా, అనేకం పూర్తిగా దెబ్బతినడం జరిగింది.
ఉ.11.40

పార్షియల్‌గా డ్యామేజ్ అయిన ఇళ్లకు రు.750 చొప్పున, పూర్తిగా డ్యామేజ్ అయిన ఇళ్లకు రు.1,500 చొప్పున తాత్కాలికంగా నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. మా నియోజక వర్గంలో ఇస్తున్నాము. అది సరిపోదని, పెద్దలు సూచించినట్లుగా దుస్తులు, గృహోపకరణాలకుగాను రు.500 ఇస్తున్నాము. అదీ సరిపోదు. కొంచెం పెంచాలని ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ చెఱువుల విషయం చూస్తే, గొలుసుల చెఱువులు ఉన్నాయి. మొన్న అనుకోకుండా వచ్చిన భారీ వరదల వల్ల ఒకటి తరువాత ఒకటి ఈ విధంగా తెలంగాణా ప్రాంతంలో భారీ నష్టం సంభవించింది. మొదలు జూలై వరదల వల్ల కొంత జరిగింది. ముఖ్యంగా వరంగల్ జిల్లాల్లో చేర్యాల, జన్‌గాం ప్రాంతాలలో ఎగువ ప్రాంతాలలో ఇప్పటికీ కరువు పీడిత ప్రాంతాలుగా, అక్కడే అత్యధిక వర్షాలు పడడం వల్ల షుమరు 10, 15 సంవత్సరాల నుండి వర్షాలు పడక చెఱువుల మరమ్మత్తులు చేయక ఒకటి తరువాత ఒకటి మొత్తంచెరువులు తెగిపోయాయి. ఉన్న రైల్వే ట్రాక్ కూడా ఘనాపూర్ వద్ద కొట్టుకుపోయింది. ఆ విధంగా రైలు ఆగిపోయిన దుస్థితి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా రైల్వే ట్రాక్ ఎక్కడ ఉందో అక్కడి చెరువుల మరమ్మత్తులు చేపట్టబడితే కనీసం రైల్వే ఆస్తులు మనం కాపాడుకో గలిగేవారము.

ఇప్పటికయినా ప్రభుత్వం దాని మీద దృష్టి కేంద్రీకరించాలని తెలియచేస్తున్నాను. జులై నెలలో వచ్చిన వరదల మూలంగా ముఖ్యంగా 228 ట్యాంకులు, అంటే సుమారు 46లక్షల ఎకరాల ఆయకట్టుకు నష్టం జరిగింది. వాటికిగాను జిల్లా నుండి షుమారు రు.5 కోట్ల అంచనాలు ప్రతిపాదించి పంపించడం జరిగింది. ఇప్పుడు జరిగిన వాటిలో షుమారు 500 ట్యాంకులు డ్యామేజ్ అయ్యాయి. సుమారు 250 ట్యాంకులకు ఇప్పుడు తాత్కాలికంగా మరమత్తులు చేస్తున్నారు. వాటికి టెంపరరి వ ర్క్స్ క్రింద రు. 5 కోట్లు , శాశ్వతంగా చేస్తే రు.8 కోట్ల నుండి రు.10కోట్ల వరకు అవసరం ఉన్నాయి. ఈ విషయానికి వస్తే వరద వచ్చినప్పుడు జిల్లా యంత్రాంగం కన్నా ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందిస్తున్నారు. జిల్లా యంత్రాంగాన్ని వెంటనే అలర్ట్ చేస్తున్నాము. ప్రతి విషయంలో కూడా చొరవ చూపే విధంగా ప్రజాప్రతినిధులందరూ యాక్ట్ చేస్తున్నారు. నిజానికి దీనివల్ల తెగిపోయిన చెరువులు,కుంటలు, నీటి కింద వ్యవసాయం చేసుకునే రైతులు, ఆయకట్టుదారులకు నష్టం జరగకుండా ఎమర్జెన్సీ పనులు వారికి అప్పచెబితే, అత్యవసరంగా, కావలసిన పనులు చేసుకునే క్రమం ఉంటుంది. కొన్ని చోట్ల వరంగల్‌లో ఆ విధంగా అప్పచెప్పడం జరిగింది. జూలైలో వచ్చిన వరదలకు రైతులు చేసిన పనులకు ఈ రోజు వరకూ జిల్లా యంత్రాంగం పేమెంట్ చేయడం లేదనేది ఈ సభ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

పనులు  చేసుకున్న రైతులకు పేమెంట్ చేయడం లేదు.  కొన్ని ప్రాంతాలలో ఎస్ఆర్ఎస్పి డిపార్టుమెంటు, ఇతర డిపార్టుమెంట్స్ ఆ పనులు చేయమని చెబుతున్నారు.   వారికి పేమెంట్ చేస్తున్నారు, ఈ పనులు చేస్తున్న ఆయకట్టుదారులకు మాత్రం పేమెంటు చేయడం లేదు. ఇది గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వరద పనులు చేసిన వారందరికి జిల్లా కలెక్టర్ తగిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. వెంటనే ఆయకట్టుదారుల ద్వారా ఈ పనులను చేపట్టి, వాటికి పూర్తి స్థాయిలో నిధులు సమకూర్చే విధంగా చేయాలని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా చెరువులు, కుంటలు కాకుండా ఆర్ అండ్ బి, పంచాయితీ, రోడ్లు డ్యామేజ్ కావడం జరిగింది. రోడ్డు మొత్తం తెగితే ఆ పనులు అటెండ్ అవుతున్నారు. అత్యధిక వర్షాలు రావడంవల్ల రోడ్డు మీద కంకర తేలి మొర కొట్టుకుపోయి గ్రామీణ ప్రాంతాల రోడ్ల వ్యవస్థ అంతా చిన్నాభిన్నం అయింది. రెగ్యులర్ మెయిన్‌టెనెన్స్ క్రింద వరద నిధుల నుండి రోడ్లన్నింటిని టెంపరరి రిపేర్ల క్రింద నిధులు కేటాయించాలని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా మా జిల్లాలో ముఖ్యంగా దేవరపుల మండలంలో ఒక బ్రిడ్జ్ రు.40 లక్షలతో నిర్మించింది కొట్టుకుపోయింది. పొన్నాల లక్ష్మయ్యగారి నియోజక వర్గంలో కూడా కోలుకొండ మరో రెండు బ్రిడ్జిలు కొట్టుకుపోయాయి. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో ఉప్పుగల్ చెక్‌డ్యామ్, పొనూరు ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయాయి. మా జిల్లానే కాకుండా తెలంగాణా ప్రాంతం, రాష్ట్రం అంతా ఇటువంటివి వేల సంఖ్యలో ఉన్నాయని భావిస్తున్నాము. టెంపొరరీ రిలీఫ్ కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి, సి.డి.ఎఫ్ నిధుల నుండి కొన్ని చేస్తున్నారు.

టెంపరరి పనులు కాకుండా రేపు రాబోయె నాబార్డ్,పియంజిఎస్‌వై.,మొదలగు నిధుల నుండి తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, పంచాయితీరాజ్ శాఖామాత్యులకు, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఉదాహరణకు దేవరపుల బ్రిడ్జ్ కట్టకపోతే అక్కడి 15గ్రామాల ప్రజలకు మెయిన్ రోడ్డుకిరావడానికి ఇబ్బంది కలుగుతుంది. అసలు రోడ్డు లేదు. 32 కి.మీ. చుట్టూ తిరిగి రోడ్డు మీదకి రావలసి వస్తుంది. పొన్నాల లక్ష్మయ్యగారు, మేము ఆ మండలంలో పర్యటన చేసాము. జిల్లా అధికారుల దృష్టికి తెచ్చాము. ప్రభుత్వం స్పందించే తీరుకు అనుగుణంగా జిల్లాలోని యంత్రాంగం స్పదించడం లేదని వ్యక్తిగతంగా శాసనసభ్యుడిగా నేను భావిస్తున్నాను. ఇక్కడ మంచి నిర్ణయాలు తీసుకోవడంతో సరిపోవడం లేదు. దానిని ఇంప్లిమెంట్ చేసినప్పుడే ప్రజల ఆదరణ పొందగలము. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా వాగులు పోయినప్పుడు వరి పంట అంతా ఇసుక మేట మొత్తం వాగుల వెంటపోతోంది. లక్షలాది ఎకరాలు పోయాయి. తెలంగాణా ప్రాంతంలో వీటికిగాను నష్టపరిహారం చాలా తక్కువగా ఉంది. దయచేసి పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామాలలో మంచినీటి వసతి కోసం ఏర్పాటు చేసిన బోరు బావులు,బావులు అన్నీ పూడిపోయాయి. కొన్ని కొట్టుకుపోయాయి. ఎలక్ట్రిసిటి మోటార్స్ పోయాయి. ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్ ద్వారా వాటికి మరమత్తులు చేయవలసిన అవసరం ఉంది. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే, వరదల వల్ల వాగుల వల్ల అక్కడి కనెక్షన్ లైన్స్ కొట్టుకుపోయాయి. నీటి మరమత్తులకు కొంత అలసత్వం డిపార్ట్‌మెంట్ వల్ల అవుతోంది. రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని, రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని,రైతు సంక్షేమ ప్రభుత్వంఅని చెబుతూ ముందుకు పోతున్న క్రమంలో ఒకసారి ఆర్‌డబ్ల్యుఎస్., పంచాయితీరాజ్, ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్స్ వారితో ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షంగా ఒకసారి రెవ్యూ చేసి మా జిల్లాను ఈ సమస్య నుండి బయటకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పూర్తి స్థాయిలో డ్యామేజ్ అయిన ఇళ్లకు, ఐఏవై, ఏదైనా అడిషనల్ కోటా క్రింద ముఖ్యమంత్రిగారు జిల్లా కలెక్టర్‌గారికి ఇచ్చి ఇళ్ల కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకప్రక్క తెలంగాణాలో ఈ విధంగా వరదల వల్ల నష్టపోయిన రైతాంగం ఉంటే, వర్షాలున్న దగ్గర భారీ వర్షాలు ఉన్నాయి. లేని దగ్గర ఇప్పటికీ కరువు ప్రాంతాలుగా ఉన్నాయి. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో వర్షాలు పడి కరువు ప్రాంతాలుగా చేర్యాల, ఘనాపూర్‌లోని కొన్ని ప్రాంతాలయిన చెన్నూరు, మైపాడు, డోర్నకల్,కొడగళ్ల

ఉన్నాయి.  మెదక్ జిల్లాలో దొమ్మాట, సిద్ధిపేట, రాజంపేట,కరీంనగర్‌లో సేరెళ్ల, ఇందుర్తి, సిరిసిల్లా ఈ విధంగా తెలంగాణా ప్రాంతాలలో, రాష్ట్ర వ్యాప్తంగా కరువు మండలాల్లో వరద నిధులు వెచ్చించి సహాయం అందించాలి. కరువు పీడిత ప్రాంతాలను గుర్తించి ఇప్పుడుకాకపోయినా ఒక నెల తరువాతయినా కరువు నిధులు వెచ్చించి ఆ ప్రాంత రైతులను ఫుడ్ ఫర్ వర్క్ లేదా ఏదైనా నిధులతో కాపాడవలసిన అవసరం ఉంది. లేనట్లయితే గతంలో మాదిరిగా రైతుల ఆత్మహత్యలు మొదలైనవి చోటు చేసుకునే అవకాశం కొంత ఉందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

నల్గొండ జిల్లాల్లో ఎగువ ప్రాంతాలకు కెనాల్ పారని ప్రాంతాలలో ఆలేరు, భువనగిరి, నియోజకవర్గాల్లో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయి. వర్షాలు లేవు. దయచేసి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈనాడు ఈ వరదల వల్ల ఆస్తి నష్టాలు, రైతుకు పంట నష్టాలే కాకుండా, ప్రాణ నష్టం కూడా వాటిల్లింది. నిజంగా వరద వచ్చిన రోజు నేను హైదరాబాదు నుండి వరంగల్ వెళుతున్నాను. జన్‌గాం తరువాత వరదలో చిక్కుకుపోయిన శాసనసభ్యుడిని. మా ముందు ఆర్.టి.సి. బస్సు వాగులో పడింది. అటువంటి పరిస్థితిలో జిల్లా యంత్రాంగానికి కమ్యూనికేషన్ ఇచ్చి స్పందించాను. కళ్ల ముందే మనుషులు కొట్టుకుపోతున్న పరిస్థితిని శాసనసభ్యుడిగా నేను ప్రత్యక్షంగా చూసానని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.
ఉ. 11.50

మేము కూడా ప్రయాణీకుల లాగే అక్కడ ఉన్నాము. కొన్నిగంటల పాటు ఒకరికి ఒకరు సహాయం చేసుకొంటూ, బస్సులోఉన్న ఆడపడుచులు వారి వారి చీరలను ఒకదానితో ఒకటి ముడి వేసి ప్రయాణీకులను కాపాడాము. వరద నీటి వల్ల రైల్వే ట్రాకులు గతంలో కొట్టుకు పోయిన మాదిరిగానే నేడూ కొట్టుకుపోయాయి. రోడ్డు మరమ్మత్తులు, లో లెవల్ కాజ్‌వేల మాదిరిగా కాకుండా హై లెవల్ కాజ్‌వేలు గా మరవత్తులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. జిల్లాలో కొట్టుకుపోయిన బ్రిడ్జీల సంబంధించిన వివరాలు ప్రభుత్వానికి పంపిస్తున్నాము. అత్యవసరంగా నీటి మరమ్మత్తులు చేయుటకు నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. వరదలు వచ్చిన ఈ తరుణంలో, తెలంగాణా పార్టీ తరఫున అనుకోండి, శాసనసభ్యునిగా నా తరఫున అనుకోండి, ఈ ప్రభుత్వం వరద సహాయక చర్యల విషయంలో మంచిగా స్పందించింది. అలాగే ప్రజా ప్రతినిధులం కూడా మంచిగా స్పందించాము. ప్రజలకు అందుబాటులో ఉన్నాము. కానీ మనం స్పందించిన విధంగా అధికార యంత్రాంగం స్పందించలేదన్న విషయాన్ని ముఖ్య మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, తాత్కాలిక చర్యలు కాకుండా, శాశ్వత చర్యలు చేపట్టి, మరమత్తులు చేయలని అందుకోసం పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. పనులు చేసిన ఆయకట్టుదారులకు పేమెంట్స్ వెంటనే వచ్చేట్లు చేయాలి.

నిన్న గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు కొన్ని ముఖ్యమైన సమస్యలు వెలుగులోకి వచ్చాయి. వరదలు వచ్చిన తరువాత స్థానిక ఎమ్.ఆర్.ఓ.లకు వచ్చిన రిపోర్టులకు కొన్ని రాజకీయాలు చోటు చేసుకొని, ఇళ్లు కూలి పోని వారికి పేమెంట్స్ ఇస్తున్నారు. నిజంగా ఇళ్లు కూలిపోయిన వారికి అన్యాయం జరిగినట్లు కొరకళ్ల మండలంలో కొన్ని సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఇలాగే అన్ని ప్రాంతాల్లో రాజకీయాలు జరిగితే జరిగి ఉండవచ్చు. ఇప్పటికైనా జిల్లా కలక్టర్లకు తగిన సూచనలు ఇవ్వాలి. ఇప్పటికి కూడా ఫైండ్ అవుట్ కాని కేసులు ఉంటే, అవి వారి దృష్టిలోకి వస్తే వారికి కూడా సహాయం అందించాలని ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ తమ్మి నేని వీరభద్రం (ఖమ్మం) :- అధ్యక్షా, ఇటీవల రాష్ట్రంలో సంభవించిన తుఫాను, భారీ వర్షాల వల్ల చాలా పెద్దఎత్తున నష్టం వచ్చిన విషయం మనందరికి తెలుసు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణ, గుంటూరు, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల వారు తుఫాను, భారీ వర్షాల వల్ల నష్టపోయిన విషయాన్ని గుర్తించాలి. దురదృష్టవశాత్తు మునిసిపల్ ఎన్నికల చివరిదశలో తుఫాను, భారీ వర్షాలు, ఏకకాలంలో రావడం వల్ల, తుఫాను నష్టాలపైన, సహాయ

కార్యక్రమాలపైన ప్రజల్లో ఎక్కువగా చర్చ జరగలేదు. బాధిత ప్రజల్లో చర్చ జరిగినా, ఇతర ప్రజల దృష్టికి అవి చేరడంలో మునిసిపల్ ఎన్నికలు బహుశా అడ్డం వచ్చి ఉంటాయి. ఇప్పటికైనా ఈ నష్టాలపైన లోతుగా దృష్టి సారించి, పీడిత ప్రజానీకానికి సహాయం చేయాలి. ప్రభుత్వం, ప్రతిపక్షాలు, అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలందరూ కూడా తుఫాను బాధితులను ఆదుకోడానికి తగు విధమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. సహాయ కార్యక్రమాల విషయంలో ఎవరూ రాజకీయం చేయరాదని మా పార్టీ తరఫున నేను భావిస్తున్నాను. ఆ రకమైన చర్చల వల్ల ఉపయోగం లేదు. ఎవరి ప్రభుత్వం ఉండగా ఎక్కువ పని చేశారు, ఎవరి ప్రభుత్వం ఉండగా తక్కువ పని చేశారు అని కాకుండా, అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో లేనప్పుడు మరో విధంగా మాట్లాడడం విజ్ఞులైన రాజకీయ నాయకుల లక్షణం కాదని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం, ఈ తుఫాను, భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవడానికి చేపట్టిన సహాయక చర్యలు, తీసుకున్న జాగ్రత్తలు, గతంలో ఈ రాష్ట్రంలో ఉన్న ఏ ప్రభుత్వం తీసుకొన్న చర్యలకు తక్కువ కాకుండానే తీసుకొందని మా పార్టీ తరఫున చెపుతున్నాను. ఇంకా చెయాల్సింది చాలా ఉంది. ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు, తక్షణం చేపట్టాల్సిన చర్యలే కాకుండా, శాశ్వత ప్రాతిపదికపై, విధాన పరంగా భారీ ఎత్తున నష్టం జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెపుతున్నాను. ఇంతకు ముందు పాలకపక్షం సభ్యులు చర్చలో పాల్గొంటూ, ప్రాజక్టుల గురించి మాట్లాడితే, ఇప్పుడు జరుగుతున్నది తుఫాను చర్చ ప్రాజక్టుల గురించి కాదని, గొప్ప తనం చెప్పుకోకుండని ఇటువైపు (ప్రధాన ప్రతిపక్షం) నుండి చెప్పారు. వరదలకు, తుఫానులకు వాటి వల్ల సంభవించే నష్టాలకు ప్రాజెక్టుల నిర్మాణం కి ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విషయం మనందరం గమనించాలి. ఇటువంటి వరదలు భవిష్యతులో రాష్ట్రాన్ని ముంచెత్త కుండా నివారించడానికి దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి. రాష్ట్రమంతటా అవకాశం ఉన్న ప్రతిచోట నదులపైన, వరదలు పొంగి వచ్చే వాగులపైన కరకట్టలు,అక్విడెక్ట్‌లు చెక్‌డ్యామ్‌లు ఎన్ని వీలైతే అన్ని నిర్మించడం ద్వారా వరద నష్టాన్ని నివారించవచ్చని చెపుతున్నాను. ఆ దిశలో ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం చేసిన చర్యలు భవిష్యత్తులో ఉపయోగపడవచ్చు. ఆ విషయాన్ని మనం అక్షేపించాల్సిన అవసరం లేదు. దీర్ఘ కాలిక చర్యలు ఏమీ తీసుకొన్నారు, ఏమి తీసుకోలేదు అన్న విషయాలు చూస్తే, చాలా విషయాల్లో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రభుత్వం వీటి విషయంలో దృష్టిపెట్టాలని నా అభిప్రాయం గా చెపుతున్నాను. ఉదాహరణకు చెప్పాలంటే, బుడమేరు, కొల్లేరు గురించి వివరించారు. బుడమేరుని మీరు నిర్లక్ష్యం చేశారంటే, కొల్లేరు ని మీరు ఆక్రమించుకొన్నారని ఇంకొకరు ఆరోపణలు చేశారు. బహుశా రెండూ వాస్తవం కావచ్చు. ఎవరికి వారు పరిశీలన చేసుకొని ఇప్పటికైనా బుడమేరు, కొల్లేరు గురించి చేయాల్సిన చర్యలు ఏమిటో ఆలోచించాలి. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దాదాపు చెరి వంద గ్రామాలు, విజయవాడ మహా నగరం, చాలా తీవ్రంగా వరద బారిన పడడానికి కారణం అక్కడ ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ సంపూర్ణంగా విఫలం కావడమే దీనికి ముఖ్య మైన కారణంగా చెప్పదలచుకొన్నాను. కొల్లెరు లోపల, చుట్టూ చేపల చెరువుల నిర్మాణం డ్రెయిన్లకు సాధారణ ప్రవాహాలకు అడ్డుకట్ట వేయడం, ఈ నీటి ఉపద్రవానికి ప్రధాన కారణం. గతంలో 'మిత్ర కమిటి' సిఫార్సులు చేసినప్పటి నుండి, ఏ ప్రభుత్వమైనా సిఫార్సులను పట్టించుకొని ఆ ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా శాశ్వత నివారణ చర్యలు తీసుకొందా అని అడుగుతున్నాను. నాటి నుండి నేటి వరకు అనుభవాలను ఆసరాగా చేసుకొని ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రైనేజీ వ్యవస్థలో మార్పులు చేడానికి ఎటువంటి ప్రయత్నం జరగలేదు. ఈ ప్రభుత్వ ఆ అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెపుతున్నాను. ఉత్తర ఆంధ్రాలో నాగావళి, వంశధార నదులకు, డ్రైనేజీ వ్యవస్థ, ఫ్లడ్ వాటర్ సిస్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాకు గుర్తు ఉన్నంత వరకు 1990లో ఆ జిల్లా ప్లానింగ్ బోర్డు ఒక తీర్మానం చేసింది. ఇంతవరకు ఆ విషయం గురించి ప్రాధమిక పరిశీలన జరిగినట్లు నేను గమనించ లేదు. ఇప్పటికైనా అటువంటి కృషి జరిగితే, ఉత్తరాంధ్రా ప్రాంతంలో వరద ముంపు నివారించడానికి అవకశాం ఉంటుందని చెపుతున్నాను. దీర్ఘకాలిక ఆలోచనలు చేయకుండా, వరదలు వచ్చినప్పుడు మాత్రమే మాట్లాడడం ద్వారా, ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం వల్ల, వరద బాధితుల దృష్టిని ఆకర్షించుకోని , తాత్కాలిక రాజకీయ ప్రయోజనం నెరవేర్చడం వల్ల ఉపయోగం ఉండదు. అది రాజకీయ

లక్షణం కావచ్చు కానీ, రాజనీతిజ్ఞుల లక్షణం కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

కౌలుదార్లకు ఇచ్చే నష్ట పరిహారం విషయం గురించి చెపుతాను. కౌలు దారులు విపరీతంగా నష్టపోయారు. ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో దాదాపు 60శాతం నుండి 70శాతం భూములు ఈ రోజు కౌలుదారుల క్రిందే సాగులో ఉంది.
మ. 12.00

(శ్రీ బి వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

వాళ్లకు బ్యాంకు అప్పు పెట్టదు. వారు ప్రెయివేటుగా వడ్డీకి తెచ్చి వేలాది రూపాయలు పెట్టుబడి పెడితే ఈ రోజు వరద ముంపుకు పంటలు నష్టపోయారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం కూడా వాళ్లకు ఇవ్వడానికి వీలు పడదు అని అధికార్లు చెబుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం స్పష్టంగా తమ నిర్ణయం ప్రకటించాలి. ఈ వరదల గురించి ఆన్సరు చేసేది మంత్రి గారో, ముఖ్యమంత్రి గారో నాకు తెలియదు. ఆన్సరు చేసే వారు దానికి ప్రాధాన్యతనిచ్చి అమలు చేయడం అవసరమని నేను సీరియస్‌గా చెబుతున్నాను. లక్షల మంది కౌలుదారులు, రైతులు దిక్కులేని పరిస్థితులలో పడిపోతున్నారు. కనుక వారిని ఆదుకోవడం కోసం మనం ఒక నిర్ణయం ప్రకటించడం అవసరం .

ఎన్యుమరేషన్‌లో సాగుదార్ల పేర్లు నమోదు చేయాలి. అది చేయడం లేదు. పట్టాదారులు, సాగుదారులు అని రెండు కాలాలు పెట్ట వచ్చు. మరి ఇప్పుడు, ఇక్కడ అలాంటి ఏర్పాటు జరగడం లేదు. ఇక్కడ ఒక విషయం గుర్తించడం సమంజసంగా ఉంటుందని భావిస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకు రావలసిన సంస్కరణల గురించి '' జైతీఘోష్ కమిషన్ '' ను నియమించారు. ఆ కమిషన్ చాలా వరకు అధ్యయనం చేయాలి. అది చేసిన కొన్ని సిఫారసులను మనకు అందించింది. అందులో ఒక ముఖ్యమైన సిఫారసును నేను ఇక్కడ ప్రస్తావిస్తాను. సిఫారసు – 3 సబ్సిడైజ్డ్ ఇన్ పుట్స్ . ప్రకృతి వైపరీత్యాల సమయంలో వచ్చిన నష్టాలలో, అందుకు చెల్లించే నష్ట పరిహారాలతో సహా, ఇతర రైతులకు సమకూర్చే వివిధ ప్రయోజనాలు పొందడానికిగాను వాస్తవ కౌలు దార్లు , కౌలు రైతుల అర్హత కలిగి ఉండాలి. దీని కోసం కౌలుదారులను యజమానులను, యజమానులు కౌలుదారులను జాగ్రత్తగా వేరు పరచవలసి ఉంది. ఏదైనా వాస్తవంగా సాగుచేస్తున్న వారి వివరాలు స్పష్టంగా నిర్ధారించాలి. ''జైతీఘోష్ కమిషన్ '' రెకమెండేషన్సులో 32, 33 వ పేజీలలో ఇది స్పష్టంగా పేర్కొనబడింది. రాష్ట్ర ప్రభుత్వం స్థూలంగా జైతీఘోష్ కమిషను సిఫారసులను అంగీకరిస్తున్నామని చెప్పారు. వరదకు సంబంధించి నష్టం, రైతులకు సంబంధించిన నష్టం ఇంత అని, నిర్దుష్టమైన సిఫారసులు ఇక్కడ మన ముందు ఉన్నప్పుడు ఈ సిఫారసును, ఈ వరద నష్టాలలో దెబ్బతిన్న కౌలు దారులు, రైతులకు వర్తింప చేస్తారని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని నేను డిమాండు చేస్తున్నాను. దెబ్బతిన్న పంటలు కొన్నింటికి , అంటే ముఖ్యంగా ప్రమాదంలో పంటలకు ఉంటే బాగుంటుంది. ఈ విధానంలో ఉంటే ఆ పంటలను కాపాడటానికి ముఖ్యంగా కొత్తగా జబ్బులు, తెగుళ్లు వాటికి రాకుండా ఉండటానికి సాంకేతిక సలహాలు, ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి రావాలి. నేను పరిశీలించినంత వరకూ, కొన్ని ప్రాంతాలలో పర్యటించాను. నేను ఈ దెబ్బతిన్న అన్ని జిల్లాలలో పర్యటించలేక పోయాను. కొన్ని జిల్లాలలో తిరగగలిగాను. ఇందులో, ఇప్పటి వరకూ మొదటి నుంచి కొంతవరకూ అమలు జరుగుతున్నది. పని అసలు ఇంతవరకూ అమలు జరగడం లేదు. అనేక మండలాలలో వ్యవసాయ అధికారుల పోస్టులు పూర్తిగా ఖాళీగా ఉన్నాయి. దీనితో కూడా ఈ పంట నష్టాల అంచనా వేయడం జరగడం లేదు. అందువల్ల ఇంతవరకూ రికార్డు కూడా సమగ్రంగా లేదు.

అన్ని చోట్లకూ ఒకేసారి వెళ్లడానికి అవకాశం లేదు. ఖమ్మం జిల్లాలో అనేకప్రాంతాలలో నేను తిరిగినప్పుడు, నష్టాలు జరిగిన అన్ని ప్రాంతాలకు వెళ్లడానికి వీలు కాలేదు. కాబట్టి నష్టం జరిగిన 4, 5 లేక 8 వ రోజుకు కూడా నేను కొన్ని ప్రాంతాలలో

తిరగడం జరిగింది. 8 వ రోజు వెళ్లి అడిగినప్పుడు కూడా , అక్కడి వారు మా వద్దకు ఇంతవరకూ ఎవరూ వచ్చి పంట నష్టాన్ని రికార్డు చేయలేదు అని చెప్పారు. పంట నష్టాన్ని రికార్డు చేయడానికి అక్కడికి అధికారులు రాలేదని కూడా , చెప్పిన సందర్భాలున్నాయి. ఇది ముఖ్యంగా ఆ పోస్టులలో అధికారులు లేకపోవడం కారణంగానే జరిగింది. ఇందుకు ప్రభుత్వం అంగీకరించవలసిన అవసరం ఉంది. అందుకు అవసరమైన చర్యలు , నిర్ణయం ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ ఎన్యుమరేషన్ కు గాను పంటలకు సంబంధించిన ప్రణాళికలు కూడా సక్రమంగా , సకాలంలో అమలు జరగాలి. పంటలకు నష్టపరిహారం ఇచ్చే విధంగా చేసిన నిర్ణయాలు, ప్రణాళికలు కూడా హేతుబద్ధంగా లేవు. అందువల్ల వారు నిబంధనల వలన , అడ్డంకి వస్తే ఏమీ చేయలేమనీ, ఆ నిబంధనలు అంగీకరిస్తే ఎంతైనా ఇస్తామని వారు అంటున్నారు. నిబంధనలు తయారు చేయడం చట్ట సభల బాధ్యత. రాష్ట్ర స్థాయిలో అ నిబంధనలు తయారయ్యాయి. ఏ స్థాయిలో అ నిబంధనలు తయారయ్యాయో ఆ స్థాయిలో అవసరం అయితే సమీక్ష చేసి రైతాంగం అందరికీ , పంట నష్ట పోయిన వారందరికీ, పంట నష్టానికి పూర్తి పరిహారం ఇచ్చే విధంగా మనం నిర్ణయాలు తీసుకోవాలి. అడ్డు వచ్చే నిబంధనలను రద్దు చేయాలని మేము మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం .

ఇక భారీ వర్షంతో చేరిన కొత్త నీటితో కొత్త పంటలు వేయడానికి తగిన ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు విషయంలో, అ నేలల స్వభావం, వాటికి అనుగుణంగా రైతు సంసిద్ధతల ఆధారంగా ప్రణాళిక రూపొందించాలి. ఇందుకు సంబంధించిన వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖలు రెండూ సమన్వయంతో ఈ కృషి జరగాల్సి ఉందని చెప్పి మేము కోరుతున్నాం. నష్ట పరిహారానికి సంబంధించి జి.ఓ ఇచ్చాం అంటున్నారు. ఇచ్చారో లేదో తెలియదు. కానీ నేను తిరిగిన గ్రామాలలో ఎక్కడా కూడా ఇంత వరకూ ఎక్కడా పంటలకు నష్ట పరిహారం ఇవ్వలేదు. ఇళ్లకు మాత్రం ఇచ్చారు. పూర్తిగా డ్యామేజ్ అయిన వాటికి, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు మాత్రమే నష్ట పరిహారం ఇచ్చారు తప్ప మిగతా వాటికి నష్ట పరిహారం ఇవ్వలేదు. అలాగే ప్రాణ నష్టం జరిగిన వారికి కొంత మందికి ఇచ్చారు. కొంత మందికి ఇవ్వలేదు.

అధ్యక్షా, ప్రాణ నష్టం ఎంత దారుణంగా, హృదయ విదారకంగా ఉందంటే అంత హృదయ విదారకంగా ఉంది. ఈ శాసన సభలో ఒక సంఘటన గురించి చెబుతాను. ప్రత్యక్షంగా ఆ తుఫాను అర్ధ రాత్రి రెండు మూడు గంటలకు, తెల్లవారిన దాకా నేను కూడా స్వయంగా అక్కడ ఉండి అనుభవించిన బాధను ఈ సభ దృష్టికి తీసుకు రావాలని అనుకుంటున్నాను.

సరిగ్గా రాత్రి మూడు గంటల సమయంలో ఆ రోజు మా ఇంటి ముందుకు జనం వచ్చి జనం అలజడి చేశారు. ఖమ్మంలో మా ఇంటికి ఒక అర్ధ కిలో మీటరు దూరంలో ఒక పెద్ద కొండ ఉంది. ఆ ప్రక్కన ఇళ్లు తీసుకుని కొందరు ఉన్నారు. ఆ ఇళ్ల ప్రక్కన ఉన్న ఒక కొండ పై నుంచి ఒక ఇంటి పైకి ఒక పెద్ద బండరాయి దొర్లుతూ వచ్చి పడింది.

అధ్యక్షా, ఇల్లు బండకింద పడి నలిగి పోయింది. ఆ ఇంట్లో భార్యాభర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో పిల్లలు తప్పించుకున్నారు, భర్త తప్పించుకున్నాడు. కానీ ఆ బండ రాయి కింద ఆ ఇంటి స్త్రీ నలిగి పోయింది. ఆ స్త్రీ పై బండరాయి పడింది. ఆమె కేకలు వేస్తున్నది అనే ఇన్ఫర్మేషన్ నాకు ప్రజలు తెచ్చారు. నేను వెంటనే అక్కడికి వెళ్లాను. ఆ సంఘటన హృదయాన్ని ఎంత కలచివేసే సంఘటన అంటే, ఆ పెద్ద బండ రాయిని ఎంత మంది జనులు, అంటే వంద మంది జనాలు అయినా ఎత్తగలిగే పరిస్థితి కాదు. టెక్నికల్‌గా ఒక ప్రొక్లైన్, ఒక క్రెయిన్ వచ్చి తీస్తే తప్ప ఆ బండ రాయిని తీయలేము. ఆ బండరాయి పడి ఆమె చనిపోతే ఒక రకంగా బాధ లేదు. ఆ బండరాయి ఆమె నడుము మీద పడింది. అప్పుడు ఆమె బ్రతికే ఉంది. కేకలు వేసింది. కేకలు వేస్తున్నది. అయ్యా, ఎమ్.ఎల్.ఏ గారూ నన్ను బ్రతికించండి అని అడిగింది. ఎలా బ్రతికించాలి?

ఆమెను ఎలా బ్రతికించాలో నాకు అర్థం కాలేదు. అధికారులకు, పోలీసులకు కబురు చేశాము. పోలీసులు, నేను ప్రయత్నం చేశాము. క్రెయిన్ కలిగిన అడ్రెసు తెలుసుకుని వారిని రప్పించడానికి ప్రయత్నం చేశాం .

వారిని తప్పు పట్టడానికి లేదు. జోరున వర్షం కురుస్తోంది. కదలడానికి వీలు లేదు. బండ్లు రావడానికి వీలు లేదు. దార్లు లేవు. ఈ పరిస్థితిలో క్రైన్ రావడం, అది వచ్చిన తర్వాత దానికి వైర్లు కట్టి ఆ బండను కదల్చడం కోసం , ఆ వర్షంలో చాలా కష్టపడి అధికారులు , పోలీసులు చాలా జాగ్రత్తగా కృషి చేశారు. ఆ రాత్రి అందరూ ప్రయత్నించినప్పటికీ, 5.30 లేక పావు తక్కువ ఆరు గంటలకు ఆ బండరాయిని ఆమె పై నుండి తొలగించడం జరిగింది. అది తొలగించే పావుగంట ముందే ఆ తల్లి ప్రాణాలు పోయాయి. ఆమె అరుస్తూ ఉంటే ఎవరం ఏమీ చేయలేని పరిస్థితి. ఆమె అరచి అరచి, అందరి సహాయం అర్థించింది. ఎవరం ఏమీ చేయలేకపోయాం . ఆమె ప్రాణాలను రక్షించడానికి మనం ఎవరం ఏదో చేయలేదనో , రాష్ట్ర ప్రభుత్వం ఏదో చేయలేదనో , ఈ చేయకపోవడం వల్ల ఆ ప్రాణం పోయిందనో అనలేము. మనం ఎవరం ఏమీ చేయలేము. చేయగలిగిందల్లా ఇక ముందు అసలు ఆ విధంగా బండరాళ్ల ప్రక్కన మనుషులు జీవించకుండా ఉండే విధంగా సౌకర్యాలు మనం చూసుకోవాలి. ఆ విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి. అది దీర్ఘకాలిక చర్య . అలాంటి అవకాశాలను మనం పరిశీలించ వచ్చు.

ఇప్పుడు, ఇంత హృదయ విదారకమైన సంఘటన జరిగింది. దీనిని ముఖ్య మంత్రి గారు ప్రత్యేకించి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి హృదయ విదారక సంఘటన పట్ల ప్రభుత్వం భారీగా స్పందించాలని కోరుతున్నాను. ఆ తల్లికి ముగ్గురు పిల్లలు. ఆమె పూలు అమ్మి జీవిస్తుంది. ఆ కుటుంబం జీవించడానికి ఆ తల్లే ఆధారం . ఆమె భర్త బలహీనుడు. పని చేయలేడు. ఆ తల్లి ఆదాయం పైన ఆధారపడే ఆ కుటుంబం బ్రతుకుతున్నది. అలాంటి కుటుంబాన్ని ఆదుకొనడానికి ప్రభుత్వం రూ. రెండు లక్షలకు తగ్గకుండా సహాయం అందించాల్సిందిగా ముఖ్య మంత్రి గారికి నేను ప్రత్యేకించి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి ఇతర సంఘటనల్లో నల్గొండలో ఇద్దరు చనిపోయారు. కృష్ణా, గుంటూరు, ఇంకా గోదావరి జిల్లాలలో అనేక మంది చనిపోయారు. ప్రభుత్వం లెక్కలు చూపుతున్నది. పత్రికలలో వస్తున్నాయి. ఈ చనిపోయిన వారందరికీ నష్ట పరిహారం ఇవ్వాలని మా పార్టీ తరపున డిమాండు చేస్తున్నాం.

మ.12.10

అదేవిధంగా ఇళ్లు పోయినచోట పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కాని ఇళ్ల రికార్డ్ సక్రమంగా జరగటంలేదు. ఇళ్లు పోకపోయినా పోయినట్లు రికార్డ్‌చేసే తప్పులు అక్కడక్కడ జరుగుతున్నాయి. అదేవిధంగా ఇళ్లు పోయినా రికార్డ్ చేయని తప్పులు కూడా అక్కడక్కడ జరుగుతున్నాయి. ఒక ఇళ్లు ఎవరైనా అక్రమంగా పొందినప్పటికీ దానికి గగ్గోలు చెందవలసిన అవసరం లేదు. ప్రజల డబ్బు ప్రజలకే చెందుతుంది. అయితే ఇళ్లుపోయినా దానిని రికార్డ్ చేయకుండా అశ్రద్ధచేసే అధికారులను క్షమించకూడదు. సక్రమంగా రికార్డ్‌చేసి అన్ని ఇళ్లను నిర్మించాలి.

వరదలలో చాలా విలువైన పంటలను రైతులు నష్టపోయారు. నాకు తెలిసి సిరిగిరి కుల్లాయి ఒక గిరిజన రైతు తన కష్టార్జితం మొత్తంపెట్టి 15 ఎకరాల్లో మామిడితోట కొనుగోలు చేశాడు. అది 10 సంవత్సరాల వయసు కలిగిన తోట. ఈ వరదల తాకిడికి తోట అక్కడ ఉందనే ఆనవాలే లేకుండాపోయింది. మొత్తం ఇసుక మేట వేసింది. ప్రభుత్వం ఎకరానికి ఇచ్చే మూడు వందలు, అయిదు వందలు ఏ మూలకి సరిపోదు. ఆవిధంగా నష్టపోయినవారికి నిబంధనలు మార్చి అయినా సరే సరైన నష్టపరిహారం అందచేయాలి. ఇన్‌పుట్ సబ్సిడి విషయంలో, వ్యవసాయపు ఖర్చుల విషయంలో ఆలోచించాలి. అదేవిధంగా నేత కార్మికులు, మత్స్య కార్మికులకు కూడా నష్టపరిహారం సక్రమంగా అందేట్లు చూడాలి.

తుఫాను వరద బీభత్స ప్రాంతాలలో పశువులను చాలా ఎక్కువ సంఖ్యలో నష్టపోవటం జరిగింది. గేదెలు, గొర్రెలు, మేకలు ఇంకా అనేక రకాల పశువులు వందలు, వేల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయాయి. పశుసంపద చాలా ముఖ్యమైనది. పేద, చిన్నకారు రైతాంగం ఇప్పటికీ వ్యవసాయ పనుల్లో వీటిని ఉపయోగిస్తున్నాయి. జరిగిన పశుసంపద నష్టాన్ని సక్రమంగా అంచనావేసి చిన్నకారు రైతాంగానికి తగు సహాయం చేయాలి.

చెరువులు, కుంటలకు చాలా పెద్దయెత్తున నష్టం వాటిల్లింది. కోస్తాలో సుమారు 150 చెరువులు, ఖమ్మం, నల్గొండ, వరంగల్‌వంటి తెలంగాణా జిల్లాల్లో చాలాచోట్ల చెరువులు ఎక్కువగా తెగిపోయాయి. కాకతీయుల కాలంనాటినుండి ఉన్న చెరువులు కూడా తెగిపోయాయి. ఈ మధ్య కాలంలో సుమారు 10 సంవత్సరాలనుండి చెరువులు నిండలేదు. కొంతమంది జనం చర్చించుకుంటున్నారు. చంద్రబాబు కాలంలో చెరువులు నిండలేదు, రాజశేఖరరెడ్డిగారి కాలంలో చెరువులు తెగిపోతున్నాయనే మాట వినవస్తోంది. రెండు రకాలుగా నష్టమే. ఇది సరదాగా చెప్పుకునే మాట కావచ్చును. ప్రజలను అనావృష్టి ఎంత తీవ్రంగా కష్టపెడుతుందో అతివృష్టి కూడా అంతే తీవ్రంగా ప్రజలను కష్టపెడుతుంది. చెరువులకు గండ్లుపడటంవలన చాలా పెద్దయెత్తున నష్టం జరుగుతుంది. అసలు వర్షం లేకపోతే చెరువు నిండదు, వ్యవసాయం చేయరు కాబట్టి క్రొత్తగా ఖర్చు ఉండదు. చెరువు నిండటంవలన పొలాలకు నీరుపెట్టి, దుక్కి దున్ని, నాటువేసి, ఎరువులు వేసి, కలుపు తీసిన తరువాత చివరకు చెరువుకు గండిపడి మొత్తం నీరుపోయి ఎండిపోయేప్పటికి క్రొత్తగా లాభంరాకపోగా జేబులో ఉన్న డబ్బు కూడా పోయే ప్రమాదం ఉన్నది. కనుక ప్రభుత్వం దీనిని ఒక పెద్ద విపత్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలి.

వ్యవసాయం ఉన్నప్పుడు వ్యవసాయపు పనులద్వారా పది లేక ఇరవై రూపాయలు రోజువారీ సంపాదించుకుంటూ దానిపైనే ఆధారపడి జీవించే పేద వ్యవసాయ కార్మికులకు ఇటువంటి వరదలవలన ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. వారు ధాన్యం, వస్తు సామగ్రితోపాటు ఇళ్లల్లో ఉన్న బట్టలతో సహా సర్వస్వం కోల్పోయారు. వ్యవసాయ కార్మికులు కొంతమంది చనిపోవటం కూడా జరిగింది. నివాస ప్రాంతాలలో నీరు నిలవటంవలన విషజ్వరాలు ప్రబలి ప్రాణాలు కోల్పోతున్నారు. వారి పిల్లలు చదువుకునే స్కూల్స్ ధ్వంసం అవ్వటంవలన పిల్లలు విద్యకు దూరమయ్యారు. వ్యవసాయ కార్మికుల వాడల్లో గర్భిణీ స్త్రీల కొరకు ప్రసవ కేంద్రాలు లేకపోవటంవలన ఈ తుఫానులో వైద్యం అందక మరణించినవారు ఉన్నారు. మంచినీటి కొరత చాలా తీవ్రంగా ఏర్పడింది. పంట పొలాల్లో నీరు నిలబడటంవలన పనులు కోల్పోయారు. వారు ఉపాధి కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు. సహాయ కేంద్రాల్లో వర్షంపడిన మూడు, నాలుగు రోజులు కొంచెం అన్నంపెట్టి షెల్టర్ ఇచ్చి తరువాత బాధ్యత లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. కాని దాదాపు ఒక నెల రోజులపాటు ఈ వ్యవసాయ కార్మికులకు పనులు దొరకని పరిస్థితి ఉన్నది. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు ఏ మూలకూ సరిపోవు. కనుక ప్రభుత్వం చాలా పెద్దయెత్తున వ్యవసాయ కూలీలను ఆదుకోవటానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలందరికీ పక్కా ఇళ్లు నిర్మించటానికి ఒక భారీ ప్రణాళికను ప్రభుత్వం చేపట్టాలి.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చాలా పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పట్టణాలలో కూడా పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రయత్నం జరుగుతోంది, సంతోషం. ఏ ప్రాంతాలైతే వరద బాధిత ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల్లో పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ప్రత్యేకమైన పథకాన్ని ప్రకటించాలి. కూపన్స్ ఇచ్చి కుటుంబానికి 20 కిలోల బియ్యం ఇస్తున్నారు. పింక్ కార్డ్ ఉన్నవారికి కూడా బియ్యం ఇస్తున్నారు. ఈ సౌకర్యాన్ని వారం, పది రోజులకు మాత్రమే పరిమితం చేయకుండా రెండు, మూడు మాసాలపాటు కొనసాగించాలి. ఆవిధంగా వ్యవసాయ కూలీలలకు ఆహార కొరత లేకుండా ఆదుకోవాలని కోరుతున్నాను.

కనీస వేతన చట్టాన్ని అమలుచేయటంద్వారా వారికి అదనంగా ఆదాయం వచ్చేట్లు చేసే అవకాశం ఉన్నది. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం సాగుదారులైన కౌలుదార్లకు ఇవ్వటంతోపాటు పాక్షికంగా ధ్వంసమైన ఇళ్లకు ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచాలి. పూర్తిగా ధ్వంసం అయిన ఇళ్ల స్థానంలో పక్కా ఇళ్లు నిర్మిస్తామని అంటున్నారు. పాక్షికంగా ఇళ్లు ధ్వంసం అయితే రూ.750 మాత్రమే ఇస్తామంటున్నారు. ఇది చాలా తక్కువగా ఉన్నది. కాబట్టి ఆ మొత్తాన్ని పెంచే ప్రయత్నంచేయాలి. రాష్ట్రంలో తుఫాను బారినపడి నష్టపోయిన ప్రాంతాలన్నింటిలో సహాయక చర్యలు ముమ్మరంగా తీసుకోవటంద్వారా ఈ ప్రభుత్వం మాది అనే అభిప్రాయాన్ని కలుగచేయాలి. నష్టపోయినదానికి, తుఫాను వచ్చినదానికి, వర్షం కురిసినదానికి ప్రభుత్వ బాధ్యత లేకపోయినా ప్రభుత్వం మాది కాబట్టి మమ్ములను ఆదుకున్నది అనే భావన వారిలో వచ్చేవిధంగా వారిని ఆదుకోవాలి.

తుఫాను, వరదలను ముందుగానే కనిపెట్టాలనే విషయంపై గతంలో కొన్ని చర్చలు జరిగాయి. ఆ విషయమై కొన్ని సూచనలు కూడా ఉన్నాయి. తుఫాను హెచ్చరికలను వాతావరణశాఖ సకాలంలోనే జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తగిన రీతిలో స్పందించలేదనే విషయమై అక్కడక్కడ కొన్ని జిల్లాల్లో, పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. తుఫాను హెచ్చరికచేసే వాతావరణశాఖకు, సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవలసిన రెవెన్యూశాఖకు సరైన సమన్వయం లేదనేది అర్థమౌతోంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండి ఉంటే నష్టం తగ్గి ఉండేది. అదేవిధంగా కేంద్రప్రభుత్వం ఇ.ఎన్.డి.పి.వంటి అంతర్జాతీయ సంస్థల సలహా సంప్రదింపులతో రూపొందించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలుచేయటంలేదనేది మా అభిప్రాయం. ఆ పాలసీని సక్రమంగా అర్థంచేసుకుని అమలుచేయటానికి పూనుకోవాలి. రాష్ట్రప్రభుత్వ సహాయ, పునరావాస డిపార్ట్‌మెంట్‌ను డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌గా పేరు మార్చారు. పేరు మార్చారు తప్ప పని మాత్రం మారలేదు. కేంద్ర హోంశాఖ 2004లో రాష్ట్రాలకు కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చింది. దాని ప్రకారం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కాంపోజిట్ కంట్రోల్ రూమ్స్ ఉండాలని చెప్పారు. నాకు తెలియదు, సమాధానం చెప్పే మంత్రిగారే చెప్పాలి. అలాంటి కాంపోజిట్ కంట్రోల్ రూమ్స్ మన రాష్ట్రంలో ఏర్పడ్డాయా? అవి పనిచేస్తున్నాయా? ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు, విపత్తు ప్రభావిత ప్రాంతాలకు సమాచారం ఇచ్చి పుచ్చుకునేవిధంగా ఇవి ఉపయోగపడతాయి. కాని అలా జరగలేదు. ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీకాకుళంలోని లక్ష్మీనర్సిపేట మండలం, మిరియపల్లి గ్రామంలో గురమాన ముసలమ్మ అనే 60 సంవత్సరాల వృద్ధురాలు సెప్టెంబర్ 19వ తేది సాయంత్రం వంశధార నదిలో కొట్టుకుపోయింది. ఈ విషయం 20వ తేదీ నాడు పత్రికలు ప్రచురించాయి. కాని ఆనాటి మధ్యాహ్నం వరకు జిల్లా కలెక్టర్ ఆఫీస్, వరద కంట్రోల్ రూమ్‌కు మాత్రం సమాచారం లేదు. పత్రికలకు, ప్రజలకు తెలుస్తుంది కాని కంట్రోల్ రూమ్ ఉన్న కలెక్టర్ ఆఫీస్‌కు మాత్రం ఆ విషయమే తెలియదు. అందుకు అవసరమైన చర్యలే లేవు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

ప్రతి విపత్తు పీడిత జిల్లాల్లో కూడా విపత్తుకు సంబంధించిన ప్రణాళిక రూపొందించమని, ప్రతి ఏప్రిల్ మరియు మే నెలల్లో సమీక్షించి అవసరమైన రీతిలో వాటిని అప్‌డేట్ చేయాలని గతంలో చెప్పటం జరిగింది. ఆవిధంగా ఈ ఏడాది మన కోస్తా జిల్లాల్లో ఎన్ని జిల్లాల్లో జరిగింది, అధికారులు ఆ ప్రణాళికను రూపొందించారా, లేదా అనేది నేను తెలుసుకోగోరుతున్నాను. కేంద్రప్రభుత్వం నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రోగ్రామ్ అనే ఒక ప్రోగ్రామ్‌ను అమలుచేసింది. దాంట్లో ఆన్‌షోర్ మిటిగేషన్ వార్నింగ్ సిస్టమ్‌ను బలపరచటానికి అవకాశాలను ఇచ్చారు. కాని మన ప్రభుత్వం ఆవైపు దృష్టిసారించినట్లు సమాచారం లేదు. ఇటీవల తీరప్రాంతాల్లో, ముఖ్యంగా వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మత్స్యకారులు గల్లంతుకావటం, తీవ్ర ఇక్కట్ల పాలవ్వటం జరిగింది. ఆన్‌లైన్ వార్నింగ్ సిస్టమ్‌ను బలోపేతం చేయగలిగి ఉంటే, పాలనా యంత్రాంగంలో సమన్వయం ఉంటే ఈ పరిస్థితి నివారించగలిగేవారము లేదా ఎక్కువ నష్టం లేకుండా కనిష్టం చేయగలిగి ఉండేవారము. ఇది జరగలేదనేది ఈ సభ దృష్టికి నేను తీసుకురాదలచాను.

మ.12.20

మన రాష్ట్రంలో కరువు లేదా వరదలు ప్రతి ఏటా వచ్చి రైతాంగాన్ని నష్టపరుస్తున్నాయి. నష్టాన్ని నివారించడంలోనూ, రైతాంగాన్ని ఆదుకోవడంలోనూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు సరిగానే తీసుకుంటున్నప్పటికీ దీర్ఘకాలికమైన దృష్టితోనూ, సమగ్రమైన దృక్పథంతోనూ వ్యవహరించడంలో గత ప్రభుత్వాలు ఫెయిలయ్యాయి. ఈ ప్రభుత్వం కూడా ఆ విషయాలపై అంతగా దృష్టి సారించలేదేమోననిపిస్తున్నది. కాబట్టి ఈ ప్రభుత్వం ఇప్పటికైనా ఆ విషయాలపై దృష్టి సారించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాలను డీల్ చేయడానికి ఒక ప్రత్యేకమైన విభాగం వుండాల్సిన అవసరముంది. ఇప్పటి వరకు ఇది రెవిన్యూ విభాగంలోనే అంతర్భాగంగా వున్నది. అట్లా కాకుండా ఈ ప్రకృతి వైపరీత్యాలను డీల్ చేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు సక్రమమైన పద్ధతుల్లో నివారించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అందువల్ల ఈ ప్రకృతి వైపరీత్యాలను డీల్ చేయడానికి గాను యంత్రాంగాన్ని, మంత్రాంగాన్ని సెపరేట్ చేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. బాధిత కుటుంబాల వారినందరికీ మా సి పి ఎం పార్టీ తరఫున సానుభూతి తెలియజేస్తూ మా శక్తి మేరకు సి పి ఎం పార్టీ శాఖలు రాష్ట్రంలోని మూల మూలలా బాధితులకు సహకరించే ప్రయత్నం చేశాయని, భవిష్యత్తులో కూడా చేస్తాయని, అట్లాగే మాకు అందిన సమాచారాన్ని ,వందలాది, వేలాది ప్రజల్లో మా పార్టీ శాఖలు సేకరించిన సమాచారాన్ని , జరిగిన నష్టాలకు సంబంధించిన సమాచారాన్ని మరియు వాటికి సంబంధించి చేయవలసిన నిర్దిష్టమైన సూచనలతోనూ ఇంకా అనేక మెమోరాండంలతో, వివరాలతోనూ నిర్మాణాత్మకమైన సూచనలతో నూ ప్రభుత్వానికి సహకరించడానికి గాను మా పార్టీ తరఫున ఈ చర్చ సందర్భంగా ప్రభుత్వానికివాటిని అందచేస్తున్నాము. వాటిని ఉపయోగించుకొని ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సెలవ్, ధన్యవాదాలు.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, సెప్టెంబర్ మాసంలో వచ్చిన పెను తుఫాను వల్ల మన రాష్ట్రంలో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, ఇళ్లు కూలిపోవడం, లేదా పాక్షికంగా దెబ్బ తినడం లాంటి పరిణామాలను పెద్దఎత్తున సృష్టించిన ఈ తుఫాను బీభత్సం వల్ల రాష్ట్రంలో సంభవించిన పరిణామాలను మనం ఈరోజు చర్చించుకుంటున్నాము. వాస్తవంగా ఈ నష్టం అంచనా రెండు వేల ఏడు వందల కోట్లని మన ప్రభుత్వ అధికారులిచ్చిన లెక్కల ప్రకారం నిర్ధారించుకున్నప్పటికీ కేంద్రాన్ని కోరిన సహాయం మాత్రం 2400 కోట్లు. మరి ఎందుకు తక్కువ అడిగారో నాకు అర్థం కావడం లేదు. అలాగే, ఈ తుఫాను విషయంలో రాష్ట్రప్రభుత్వం కాని ప్రతిపక్ష పార్టీలు కాని స్పందించిన తీరు బాగుంది. ముఖ్యమంత్రి గారు తక్షణమే స్వయంగా స్పందించారు. తగిన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీఇంత నష్టం జరిగిందంటే ఇక్కడ కొంతవరకు అధికారుల నిర్లక్ష్యం ఉన్న విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. కేంద్రం నుండి కూడా యూ.పి.ఎ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధి గారు ప్రధాన మంత్రి గారు మరియు కేంద్రబృందం కూడా వచ్చిపోయింది. ఇంత జరిగినా ఇప్పటికీ ఆర్థిక సహాయం అందించబడ లేదంటే ఆంతర్యం ఏమిటో మనం ఎందుకు సహాయం పొందలేకపోయామన్నదే నా ఆవేదన. దీనిపైనప్రభుత్వం నుండి స్పష్టమైన ఆన్సర్ కావాలని కోరుతున్నాను. ప్రాణ నష్టానికి సంబంధించి 107 మంది అని చెప్పారు. కాని మాకున్న సమాచారం మేరకు 139 వరకు చనిపోయినట్లు మాకు అంచనాలు వస్తున్నాయి. ఈ రకమైన అంచనాలు కూడా పరిశీలన చేస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. అలాగే, తుఫాను, వరదలు సంభవించిన జిల్లాలు మన రాష్ట్రంలో పది ఉన్నట్లు సూచించారు. కాని, మా లెక్కల ప్రకారం చూస్తే ఇందులో మరొక మూడు జిల్లాలు చేర్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నాను. కోస్తాంధ్ర జిల్లాలే కాకుండా తెలంగాణాలో కూడా వరంగల్, మెదక్ మరియు కరీంనగర్ జిల్లాలలో కూడా ఈ వరద నష్టం సంభవించింది. కరీంనగర్ పట్టణంలో రావిరాలపల్లి, హనుమాన్ నగర్ మరియు ఆదర్శనగర్ ప్రాంతాలలో నేను స్వయంగా పర్యటించి ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించడం జరిగింది. అలాగే, కోహెడ మండలంలో సింగరాయ ప్రాజెక్టును దాదాపు నాలుగు కోట్ల వ్యయంతో నిర్మిస్తే అది పూర్తిగా గండి పడిపోయి మొత్తం 16 మోటార్స్ కొట్టుకుపోవడమే కాకుండా పైప్‌లైన్స్ కూడా కొట్టుకుపోయిన పరిస్థితి ఉంది. అదే విధంగా మంథని ప్రాంతంలోని చెరువులు, కుంటలు గండ్లు పడిపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఈ రకంగా తెలంగాణా ప్రాంతంలోని మూడు జిల్లాలలో కూడా తుఫాను బీభత్సం సంభవించి అతలాకుతలమైన పరిస్థితి ఉంది అని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తాను. అందువల్ల ఈ జిల్లాలకు సంబంధించిన

అంచనాలు ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ల నుండి అందలేదా? వరదకు గురైన జిల్లాలలో ఇళ్లు నష్టపోయిన వారికి సంబంధించి 1423 ఇళ్లు కూలిపోయాయని లెక్కలు చూపిస్తున్నారు. దీనికి సంబంధించి తక్షణమే ఐ.ఎ.వై క్రింద వారికి ఇళ్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అలాగే, ప్రాణాలు కోల్పోయిన వారికి యాభై వేల రూపాయలు అపత్‌బంధు క్రింద, యాభై వేలు సి.యం రిలీఫ్ ఫండ్ క్రింద , లక్ష రూపాయలు ప్రధాన మంత్రి నిధి నుండి ఇవ్వడం మంచి పరిణామమే! అయితే, వారిని తక్షణమే ఆదుకోవడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సంధర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంట నష్టం విషయానికి వస్తే మొత్తం రెండు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఒక హెక్టార్లలో పంట నష్టం జరిగితే, వరి పంట పదహారు లక్షల ఏడు వేల మూడొందల పందొమ్మిది హెక్టార్లలో నష్టం జరిగి దాని యొక్క తగ్గుదల తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల నూట యాభై ఒక్క టన్నులని, దాని యొక్క అంచనా విలువ రు. 630 కోట్లని లెక్కలలో తెలియజేసారు. ఈ నష్టానికి సంబంధించి ఒక వరి పంటకే కాకుండా కంది, మొక్కజొన్న, పొగాకు లాంటి ఇతర పంటలు కూడా చాలావరకు నష్టపోయిన పరిస్థితి ఉంది. అందువల్ల పంటల నష్టపరిహారానికి సంబంధించి ఎప్పుడో జి.ఒలు వచ్చాయి. అందులో ఎకరానికి రు. 400 అతి కష్టం మీద ఇచ్చే పరిస్థితి ఉంది. అది కూడా దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ఎప్పటికో గాని ఇచ్చే పరిస్థితి లేదు. అందువల్ల పంట నష్టాలకు సంబంధించి మా సి.పి.ఐ పార్టీ తరపున ప్రత్యేకంగా చెప్పేదేమిటంటే, మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని చెబుతున్న ఈ ప్రభుత్వానికి మేము కోరేదేమిటంటే, జొన్న, సజ్జలు, రాగులు, ఆముదం, మొక్కజొన్న, నాటు పొగాకు, జీడి మామిడి, సపోట, నిమ్మ, మామిడి ఈ పంటలన్నిటికి కూడా నష్టపరిహారాన్ని ఒకసారి రివైవ్ చేసే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉందని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి ప్రాజెక్టులు నిండాయని రైతులు పంటలు పండించడానికి పెట్టుబడిగా తమ భార్యల పుస్తెలు అమ్మి ఒకొక్కరు ఏడు వేలు, ఎనిమిది వేల వరకు క్రాప్ లోన్స్‌గా తెచ్చి పంటలు వేసిన పరిస్థితి ఉంది. అలాంటి రైతాంగం ఈ వరదల వల్ల దివాళా తీసి ఆత్మహత్యలు కూడా చేసుకునే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకొని హెక్టార్ వరి పంటకు వెయ్యి రూపాయల చొప్పున మిగతా పంటలకు అంటే కేటగిరి 2కు రు.1500, కేటగిరి 3కి రు.2000 చొప్పున నష్టపరిహారాన్ని అందించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అంచనాల జోలికి పోకుండా రైతులు పెట్టిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని మరియు పెరిగిన ధర వరలు దృష్టిలో పెట్టుకుని రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం రైతులు అప్పుల్లో కూరుకుపోకుండా నష్టపరిహారాన్ని పెంచి అందజేయవలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నాను. దీని వల్ల రైతుకు కొంత ఉపశమనం కలిగి, బతికి బట్టకట్టే పరిస్థితి ఉంటుందితప్ప రైతులు చేసిన అప్పులన్నీ తీరిపోవు. కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం పంటలకు సంబంధించి నష్టపరిహారాన్ని పెంచాలని కోరుతున్నాను. అలాగే, ఇళ్లు కోల్పోయిన వారికి యాభై కేజీల బియ్యం మరియు వెయ్యి రూపాయలు ఇచ్చారు. అది ఇంకా చాలా మందికి అందలేదు. దానికి కారణం ఎక్కడా సరిగ్గా లెక్కలు తేలని పరిస్థితి ఉంది. అలాగే, పాక్షికంగా ఇళ్లు కూలిపోయిన వారికి ఇళ్లలో నీరు చేరిన వారికి పరిహారంగా ఇరవై కేజీల బియ్యం, తెల్ల కార్డులున్నవారికి ఏడు వందల యాభై రూపాయలు ఇస్తున్నారు.

మ 12.30

మిగతా గులాబి కార్డుల వారికి రాలేదు, ఇవ్వలే దు. వాళ్లు కూడా ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన పరిస్థితి ఉంది కాబట్టి దీన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ఇళ్లు నష్టపోయిన వారికి సంబంధించి నష్టపరిహారం కరెక్టుగా అంచనా వేసి ఇవ్వడమన్నది సమంజసంగా ఉంటుంది. పంటల నష్టానికి సంబంధించి చెప్పాలంటే గతంలో రెండు మాసాల క్రితం కూడా ఫ్లడ్స్ వచ్చినపుడు రైతులు నష్టపోయారు. రెండు మాసాల క్రితం జూలైలో ఫ్లడ్స్ వచ్చినపుడు జరిగిన నష్టానికి ఇంతవరకు పరిహారం ఇవ్వలేదు, ఇప్పటి నష్టపరిహారం ఎప్పుడు వస్తుందనేది మన ముందున్న ప్రశ్న . ఈ రైతాంగం యొక్క పంటల నష్టాన్ని సక్రమంగా అంచనా వేసి, ఆ అంచనాను పెంచి తక్షణమే వారిని ఆదుకోవాలని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్రంలో సంభవించిన వరదల మూలంగా ఏజన్సీ ప్రాంతంలో ఇప్పటికీ దెబ్బతిన్న రహదార్లను పునరుద్ధరించని పరిస్థితి ఉంది. ఎటువైపు ఉన్న ప్రజలు అటువైపే ఉన్నారు. ముఖ్యంగా చింతపల్లి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను ఇంతవరకూ పునరుద్ధరించలేదు. అక్కడి రైతులకు, ప్రజలకు నష్టపరిహారం అందించలేదు. కావున వెంటనే వారికి నష్టపరిహారం అందిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. అక్కడ యూనిట్ కాస్ట్ రూ. 6000 లతో ఇళ్లు కట్టించి ఇస్తే అవన్నీ కూడా కూలిపోయిన పరిస్థితి ఉంది. దానికి సంబంధించి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడానికి, ఇళ్లు తక్షణమే కట్టించి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈ వరదల వల్ల బర్రెలు, ఆవులు, గొర్రెలు మొదలైన పశు సంపదను కూడా రైతులు చాలా వరకు నష్టపోవడం జరిగింది. ఈ నష్టానికి సంబంధించి ఏ రకంగా ఆర్థిక సహాయం అందిస్తారో ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం డైరెక్ట్‌గా ఆర్థిక సహాయం చేసే పరిస్థితిలో లేదు, ఆ విషయం మాకు తెలుసు . బ్యాంకుల ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ పశు సంపద నష్టాన్ని తక్కువగా అంచనా వేయడానికి వీలు లేదు, ఎందుకంటే పశువులు లేకుంటే వ్యవసాయం లేదనే ప్రధానమైన ఆలోచనతో ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం వారికి పశువులను కొనిచ్చి ఇవ్వడానికి స్పెషల్ స్కీమును ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ పశువుల నష్టమే కాదు, మోటర్లు, వేసుకున్న పైపులైన్లు కూడా కొట్టుకపోయాయి. మోటర్లు కొట్టుకపోయిన పరిస్థితిని నేను స్వయంగా చూశాను. రూ. 3.80 కోట్లతో నిర్మించిన సింగరాయ ప్రాజెక్టు గట్టు తెగిపోయినా మరమ్మత్తులు చేపట్టిన పరిస్థితి లేదు. ఈ విషయాన్ని సంబంధిత ఎస్ఇ, ఇఇ ల దృష్టికి తీసుకెళ్లి వెంటనే మరమ్మత్తులు చేయించడానికి ప్రయత్నించాను. అక్కడి రైతాంగం తమ మోటర్లు వరదలకు కొట్టుకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కొట్టుకపోయిన మోటర్లు, పైపులైన్లకు సంబంధించిన నష్టపరిహారాన్ని రైతులకు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేయవలసిన అవసరం వుంది.

రహదారులకు, చెరువులకు, కుంటలకు విపరీతంగా పడ్డాయి. ఇంతవరకు ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోని పరిస్థితి ఉంది. కావున యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, వంతెనలు, కల్వర్ట్స్ గాని, విద్యుత్ సబ్‌స్టేషన్స్, విద్యుత్ స్తంభాలు మొదలైన వాటి విషయంలో పెద్ద ఎత్తున నష్టపోయిన పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఒక బీభత్సం చోటు చేసుకుంది. భారీ వర్షాల వల ఒక వైపు ప్రాజెక్టులు నిండాయనే సంతోషం ఉన్నా, ప్రకృతి కన్నెర్ర చేయడం వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల , వరదల వల్ల కలిగిన నష్టం తక్కువేమీ కాదు. అయితే ఇప్పటికీ తెలంగాణా ప్రాంతంలో ఇందుర్తి, సిరిసిల్ల, వరంగల్, జనగాం తదితర ప్రాంతాలలో ఇంకా చెరువులు, కుంటలు నిండని పరిస్థితులున్నాయి. ఈ ప్రాంతాలలో తీవ్రమైన కరవు ఉంది. ఒకవైపు చెరువులు నిండాయి, మరొక వైపు చెరువులు, కుంటలు తెగిపోయాయి, ఇంకొకవైపు కరవు నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జరిగిన నష్టాలను కరెక్ట్‌గా అసెస్ చేసి రైతాంగానికి, ప్రజలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాను. కేంద్రం నుంచి ప్రధానమంత్రి, అలాగే సోనియా గాంధీగారు కూడా మన రాష్ట్రానికి వచ్చి వరద ప్రాంతాలను సందర్శించడం జరిగింది. కాని ఇంతవరకు ఎటువంటి సహాయం అందలేదు. కాబట్టి అవసరమైతే ఆల్ పార్టీ డెలిగేషన్ ఢిల్లీకి వెళ్లి కేంద్రప్రభుత్వాన్ని కలిసి, భారీ వర్షాలు, వరదల మూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగా నష్టపోయింది, వెంటనే స్పందించి తగిన విధంగా రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని కోరుదాం . ప్రాజెక్టులు నిండాయన్నదొక్కటే గాకుండా వాస్తవాలను గమనించి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం నిమిత్తం ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడితే మంచిదని నా అభిప్రాయం .

నష్టం తక్కువ, ఎక్కువ అని గాకుండా దీన్ని సీరియస్‌గా తీసుకుని తక్షణ సహాయం క్రింద ఏమి చేయాలి, దీర్ఘకాలిక సహాయం క్రింద ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచించాలి. తక్షణ సహాయం క్రింద – పంటల నష్టం, పశువుల నష్టం సక్రమంగా అంచనా వేసి పరిహారం చెల్లించాలి . అదే విధంగా విద్యుచ్ఛక్తికి సంబంధించిన విషయాలను వెంటనే రెస్టోర్ చేయాలి. దీర్ఘకాలిక కార్యక్రమాల క్రింద శాశ్వత ప్రాజెక్టులను చేపట్టడం, తెగిపోయిన చెరువులు, కుంటల మరమ్మత్తుల వ్యయాన్ని అంచనా వేసి వాటిని

శాశ్వత ప్రాతిపదిక మీద టేకప్ చేయాలి. ప్రభుత్వ యంత్రాంగానికి సీరియస్‌నెస్ లేదు, యంత్రాంగం నిదురబోతోంది, కదలిక లేని పరిస్థితి ఉంది. యంత్రాంగంపై ప్రభుత్వం తగిన పట్టును సాధించి వారిలో కదలిక తెచ్చేలా చొరవ చూపించాలి. దానికి సీరియస్‌గా ప్రయత్నాలు సాగించాలని నేను ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే బియ్యానికి సంబంధించి కూడా చాలా వరకు అందడం లేదు. సహాయ చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి మాకు కొంత సమాచారం అందింది. ఇక్కడ ఇంకా సహాయం అందని పరిస్థితి వుంది. మనం ఈనాడు ఇంటర్‌నెట్ యుగం, కంప్యూటర్ యుగంలో ఉన్నాం, ఎందుకు సహాయ చర్యలు చేపట్టడంలో విఫలం అవుతున్నామో ఒకసారి ఆలోచన చేయాలి. ప్రభుత్వ పరంగా సహాయ చర్యలు చేపట్టకపోవడం అన్యాయంగా ఉంటుంది. కావున ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని కోరుతున్నాను. ఏదేమైనా రాష్ట్రంలో జరిగిన నష్టం యొక్క అంచనా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ఇక్కడికి కేంద్ర బృందం కూడా వచ్చి వెళ్లింది. అయ్యా, మాకు సహాయం అందలేదు, అందించడని కోరుతూ ఈ అసెంబ్లీలో ఒక తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. మా సిపిఐ పార్టీ తరపున ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తాం . ఇక్కడ కూడా మా పార్టీ తరపున సహాయ కార్యక్రమాలు చేపట్టాం, ఇంకా చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) ః అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా ఎంతో నష్టం జరిగిన సంగతి నాకంటె ముందు మాట్లాడిన సభ్యులు చెప్పడం జరిగింది. సెప్టెంబర్ నెల మధ్యలో కురిసిన భారీ వర్షాలకు సంబంధించి ప్రభుత్వం ఒక రిపోర్టు కూడా ఇచ్చింది. కాని అంతకు ముందు జూలై మాసంలో కురిసిన భారీ వర్షాల వల్ల హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లోని చాలా ప్రాంతాలలో చాలా ప్రాణ నష్టం జరిగింది. అదే విధంగా ఆస్తి నష్టం కూడా జరిగింది. కొన్ని చెరువులు ఓవర్ ఫ్లో కావడం వల్ల కూడా నష్టం జరిగింది. ముఖ్యంగా హుస్సేన్ సాగర్ సమీపంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఐమ్యాక్స్ థియేటర్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దాన్ని మొత్తం శిఖం ఏరియాలో నిర్మించడం జరిగింది. హుడా పర్మిషన్ గాని, మున్సిపల్ పర్మిషన్ గాని లేకుండానే నిర్మాణం చేపట్టారు. ఐమ్యాక్స్ థియేటర్ వాళ్లు అక్కడ చాలా వరకు ఎన్‌క్రోచ్‌మెంట్ చేయడం వల్ల వర్షం వల్ల వచ్చిన నీరు, ఖైరతాబాదు తదితర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ అంతా బాగా నిండిపోయి ఆ నీరంతా చుట్టు ప్రక్కల వున్న ఇళ్లలోకి రావడం జరిగింది. దానితో ప్రాణ నష్టం జరిగింది. అదే విధంగా అక్కడ రాక్ గార్డెన్ కట్టడం వల్ల కూడా నీరు పోవడానికి ఇబ్బందిగా ఉంది. వైస్రాయ్ హోటల్ వాళ్లు సుమారుగా రెండు వేల మీటర్ల వరకు హుస్సేన్ సాగర్ నాలాను ఎన్‌క్రోచ్‌మెంట్ చేయడం జరిగింది.

మ.12.40

ఆ నీరు హుస్సేన్ సాగర్ నుండి పోకుండా ఆగడం వల్ల ప్రకాష్ నగర్, ఖైరతాబాద్, మదర్‌సా ముక్తా, బిఎస్ ముక్తా, యూసఫ్‌గూడా, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఏరియాలలో నీరు ఆగిపోవడం వల్ల రోడ్ల మీద ఆగిపోవడం జరుగుతుంది. దీని గురించి రెవిన్యూ మినిస్టర్ , మున్సిపల్ మినిస్టర్ , ఇన్‌ఛార్జ్ మినిస్టర్ , ఇరిగేషన్ మినిస్టర్, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ కూడా అక్కడకు వచ్చి పర్యవేక్షించడం జరిగింది. ఇప్పటి వరకు ఏమి చర్య తీసుకోలేదు. వర్షం పడ్డప్పుడు ఇండ్లు మునిగిపోవడం జరుగుతుంది. అందువల్ల ఇటువంటి టైమ్‌లో ఆలోచించి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. విజయ దుర్గ అనే మహిళ కాచిగూడాలోని సిండికేటు బ్యాంకులో పనిచేస్తుంది. ఆమె వనస్థలిపురంలో నివసిస్తుంది. భర్త ఆమెను శుక్రవారం నాడు బ్యాంకు నుండి స్కూటర్ మీద ఇంటికి తీసుకువెళుతుంటే రాయి అడ్డం వచ్చి స్కూటర్ ఆగగా, ఆమె స్కూటర్ మీద నుండి దిగిన వెంటనే అక్కడున్న మ్యాన్‌హోల్‌లో పడి కొట్టుకుపోయింది. ఆమె రెండవ రోజు మూసి వద్ద తేలడం జరిగింది. నగరంలోనే ఇటువంటి పరిస్థితి ఉంటే జిల్లాలలో ఎలా ఉంటుందో ఆలోచించాలి. సికింద్రాబాదు నియోజక వర్గంలో సాయి అనే పదవ తరగతి స్టూడెంట్ అక్కకు గొడుగు ఇవ్వాలని వెళుతూ ఉంటే మ్యాన్ హోల్‌లో పడపోవడం జరిగింది. వర్షం పడినప్పుడు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మెయిన్ రోడ్ల మీద రోడ్లు వేసినా, గార్డెన్స్ వేసినా హైదరాబాదు సమస్య పరిష్కారం కాదు. నిజాం టైమ్‌లో

ఐదు లక్షల మందికి డ్రెయినేజ్ వ్యవస్థ, త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని విశ్వేశ్వరయ్య టైమ్‌లో చేయడం జరిగింది. ఇప్పుడు జనాభా సుమారు 70 లక్షల మంది ఉన్నారు. డ్రెయినేజి సరిగా లేదు. ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదు. డ్రెయినేజి మీద కిర్లోస్కర్ ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా అలాగే పెట్టడం వల్ల ఆ రిపోర్టు బూజు పట్టడం జరిగింది. హైదరాబాదులో ఐదు నిమిషాలు వర్షం పడితే ట్రాఫిక్ అంతా జామ్ అవుతుంది. పోలీసు వారు డివైడర్లు కట్టడం వల్ల నీరు నిలిచిపోయి చాలా ఇబ్బంది అవుతుంది. హైదరాబాదులో మైసమ్మ చెరువు వల్ల రాజీవ్ నగర్‌లో కొన్ని ప్రాంతాలు మునిగి పోవడం జరిగింది. శిఖం చెరువు, లాలాపేటలో బండ్ల చెరువు మొదలైనవి రంగారెడ్డి జిల్లాలో చాలా చెరువులున్నాయి. మియాపూర్‌లో హుడా వాళ్లు లేఅవుట్సు వేయడం జరిగింది. శిఖం ఏరియాలలో హుడా వాళ్లు పర్మిషన్సు ఇవ్వడం జరిగింది. జనప్రియ అపార్ట్‌మెంట్‌లో మొత్తం చెరువులాగా అయింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జనాలను షిఫ్ట్ చేయడం జరిగింది. రెవిన్యూ మినిస్టర్‌గారు ఆ ప్రాంతానికి వచ్చారు. ఈ విధంగా పర్మిషన్సు ఇవ్వకముందే రెవిన్యూ వారితో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. ఇరిగేషన్ వారితో ఎన్ఒసి, హుడా వారితో ఎన్ఒసి తీసుకుంటే ఇళ్లు కట్టినా ఇబ్బంది ఉండదు. మధ్యతరగతి కుటుంబీకులు ఇటువంటి చోట్ల ఇళ్లు కట్టుకొని చాలా ఇబ్బంది పడుతున్నారు. దుర్గం చెరువు వద్ద లే అవుట్ ఇచ్చిన తరువాత పది సంవత్సరాల తరువాత ఇప్పుడు మీకు పర్మిషన్ సరైంది కాదని అక్కడి వారికి చెప్పడం జరిగింది. దుర్గం చెరువు నీళ్లు అన్నీ అక్కడకు వస్తున్నాయి. ఈ పొరపాటు ఎవరిది? ఈ విధంగా పర్మిషన్సు ఇవ్వడం డిపార్ట్‌మెంట్ పొరపాటు కాదా? ఎందుకు చర్యలు తీసుకోలేదు? పర్మిషన్సు ఇచ్చిన తరువాత ఈ విధంగా చేయడం బాగాలేదు. రెవిన్యూవారు, ఎమ్ఆర్ఒ, కలెక్టర్, హైదరాబాదు, రంగారెడ్డి కలెక్టరు, ఇరిగేషన్‌వారు ఎన్ఒసి ఇచ్చిన తరువాత పర్మిషన్ కన్‌ఫర్మ్ చేస్తే బాగుంటుంది. ట్రాఫిక్ జామ్ చాలా ప్రాబ్లమ్ అవుతుంది. మెట్రో‌ట్రెయిన్స్ ఫ్లై ఓవర్ మీదుగా తీసుకువస్తే బాగుంటుంది. వర్షం పడినప్పుడు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇళ్లు మునిగిపోయిన వారికి రు.1500 ఇస్తున్నారు. ఆ అమౌంట్‌ను పెంచాలి. పేద ప్రజలు గుడిసెలలో ఉన్న వారికి వర్షాలు పడి ఇళ్లు కూలి పోతే ఇచ్చే డబ్బు కూడా సరిపోవడం లేదు. చాలా ఇబ్బందికరంగా ఉంది. దుర్గం చెరువు సమస్యకు సంబంధించి మంత్రిగారు స్వయంగా వచ్చారు. కాబట్టి ఆ సమస్యను పరిష్కరించాలి. కిర్లోస్కర్ రిపోర్టు వెంటనే అమలు చేయాలి. డ్రింకింగ్ వాటర్ పైప్‌లన్ రీమోడల్ త్వరగా చేయాలని మనవి చేస్తున్నాను. కృష్ణ మూడవ ఫేజ్ త్వరగా తీసుకురావాలి. హైదరాబాదు, రంగారెడ్డిలోని కూకట్‌పల్లి, లింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, కాప్రా చెరువులు ఓవర్ ఫ్లో అవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి దీని మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మ్యాన్‌హోల్‌లో పడిన విజయ దుర్గకు, సాయి అనే విద్యార్థికి రు.5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్)ః ఇటీవల రాష్ట్రంలో తుఫాను, భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడంతో చెరువులు కాలువలు బాగా దెబ్బతిన్నాయి. నివాస ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ఈ వర్షాల వల్ల ఆస్తులు ధ్వంసం అయ్యాయి. రైతులు అనేక మైన పంటలు నష్టపోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రు.2695 కోట్లు నష్టపోవడం జరిగిందని ప్రభుత్వ నివేదికలో ఉంది. తుఫాను వల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కొద్దోగొప్పో నష్టం జరిగింది. పశువుల మరణాలకు సంబంధించి సరైన లెక్క లేదు. కృష్ణ గోదావరి నదులు ఒకేసారి ఓవర్‌ఫ్లో కావడం జరిగింది. అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా చాలా పెద్దయెత్తున నష్టపోవడం జరిగింది. పెద్ద పెద్ద పట్టణాలు విశాఖపట్టణం, రాజమండ్రి, విజయవాడ, భద్రాచలం, హైదరాబాదుతో సహా అన్ని జిల్లాలలో ఇళ్లలోనికి నీరు రావడం వల్ల పెద్దయెత్తున నష్టం జరిగింది.

మ.12.50

అనేకమైనటువంటి పంటలు నష్టపోయాయి. అనేక మండలాలలో కూడా ఈ రోజున పెద్దయెత్తున నష్టం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఎంతైతే సీరియస్‌నెస్‌గా తీసుకోవాలో, ఆ విధంగా తీసుకోలేదు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం, మనం కూడా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించవలసిన అవసరమున్నది. జరిగిన నష్టానికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలను పిలిచి, ఏ రకంగా ఈ యొక్క వరద సహాయ కార్యక్రమాలను చేపట్టాలో వారితో సమీక్ష జరపాలి. మిగతా పార్టీల నుండి గాని, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల నుండి గాని ఏ విధమైన సహాయాన్ని అర్థించాలి, ప్రభుత్వానికి సంబంధించిన సిబ్బంది గాని, సామాజిక కార్యకర్తలు గాని, రాజకీయ పార్టీల కార్యకర్తల నుండి సహాయం కావాలనే విషయాల గురించి ప్రభుత్వం రెగ్యులర్‌గా చేసేటటువంటి ప్రాసెస్‌ను ఈ సందర్భముగా ఆ విషయాన్ని ప్రభుత్వం విస్మరించినదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఈ రోజు వరకు కూడా చాలామంది బాధితులకు, పంట నష్టపోయిన బాధితులకు, ఇళ్లు నష్టపోయిన బాధితులకు గాని ఇంతవరకూ ఎటువంటి సహాయ కార్యక్రమాలు వారికి చేరలేదనే విషయాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. ఇన్‌ఛార్జ్ మంత్రులు కనీసం ఆ జిల్లాలకు కూడా వెళ్లి చూడలేకపోయారు. దానికి కారణం మునిసిపల్ ఎన్నికలు గాని, మరేదైనా కావచ్చు. ఆ జిల్లాలలో వరద సహాయ కార్యక్రమాలు ఏ రకంగా అమలు అవుతున్నాయి? సహాయ కార్యక్రమాలలో సిబ్బంది గాని, ప్రభుత్వ యంత్రాంగము గాని ఏ రకంగా పని చేస్తుంది అనే విషయమును పరిశీలించవలసిన అవసరమున్నది. దానిని ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరమున్నది. ఇన్‌ఛార్జ్ మంత్రులు కనీసం దరిదాపులకు కూడా వెళ్లలేదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ రోజున వరద ప్రాంతాలలో మొక్కుబడిగా పర్యటనలు జరిగాయి. ప్రస్తుతం మునిసిపల్ ఎలక్షన్స్ అయిపోయినందున మీరు చాలా ఫ్రీగా వున్నారు. ముఖ్యమంత్రిగారు సుమారు మూడు, నాలుగు జిల్లాలలో పర్యటించారు. సుమారు పది, పదిహేను జిల్లాలలో తీవ్రంగా నష్టపడితే కనీసం ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు వరద ప్రాంతాలలో పర్యటించి, పునరావాస కార్యక్రమాలు చేపడితే ఉపయోగంగా వుంటుందని మనవి చేస్తున్నాను.

వరదల కారణంగా అనేక జిల్లాలు వరద ముంపునకు గురయ్యాయి. ఈ కారణంగా అనేక జిల్లాలలో విష జ్వరాలు సోకుతున్నాయి. హైదరాబాద్ నగరంలోని నా నియోజక వర్గములోని రెండు బస్తీలలో సుమారు 650 మంది విషజ్వరాల వలన బాధపడుతున్నారు. గిరిజన ప్రాంతాలలో, మన్యం ప్రాంతాలలోని ప్రజలు ఏ రకంగా విషజ్వరాల బారిన పడ్డారో మనందరమూ కూడా చూస్తున్నాము. ఈ వరదల కారణంగా ఇవి తీవ్రంగా పెరిగేందుకు అవకాశమున్నది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాల గురించి ఆలోచన చేసి, విష జ్వరాలను అరికట్టడం కోసం వరదకు గురైన జిల్లాలలో పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం అందించడం కొరకు ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరమున్నది.

మన రాష్ట్రానికి ప్రధానమంత్రి గారు వచ్చినప్పుడు, ఆ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోలేకపోయాము. ప్రధాన మంత్రి గారితో మాట్లాడి కనీసం రెండు, మూడు గంటల పాటు ఫ్లైట్‌లో తిరిగి, వరద ముంపు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేసినట్లయితే, ప్రధాన మంత్రి గారు ఆ ప్రాంతాలను పరిశీలించడానికి అవకాశం వుండేది. ఆ యొక్క అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోలేక పోయామనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రానికి కేంద్ర బృందము వచ్చింది. వారు వచ్చినప్పుడు 2,400 కోట్ల రూపాయలను సహాయం క్రింద ప్రభుత్వం కోరింది. మేము కూడా మా భారతీయ జనతా పార్టీ తరపున వారిని కలిసి ప్రభుత్వానికి మద్దతుగా కోరాలని అడిగితే వారు సమయం ఇవ్వలేకపోయారు. మూడు రోజుల పాటు పర్యటించారని చెప్పారు. కనీసం ప్రతిపక్ష పార్టీల వారు వారిని కలవడానికి కూడా ప్రభుత్వం అవకాశం, సమయం ఇవ్వలేదు. కేంద్ర బృందము వచ్చి నష్టం పైన పరిశీలన జరిపింది. దానికి సంబంధించి కూడా ప్రభుత్వం వినతి పత్రం సమర్పించారు తప్ప ఎఫెక్టివ్‌గా కేంద్ర ప్రభుత్వానికి మన వాదన వినిపించలేదు. అనేక రకాలుగా నష్టం జరిగింది, సహాయం కావాలని మాత్రమే కేంద్ర బృందమును ప్రభుత్వం కోరింది. సుమారు 2,697 కోట్ల రూపాయలు నష్టపడితే కేంద్ర ప్రభుత్వం

నుండి తాత్కాలికంగా కూడా సహాయమును తీసుకోలేకపోయారు. బియ్యంనకు సంబంధించి 12.74 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యమును సహాయముగా రాష్ట్ర ప్రభుత్వం అడిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఎంత వరకు సహాయం అడిగిందనే విషయమును మీ ద్వారా ప్రభుత్వమును అడుగుతున్నాను.

మన రాష్ట్రానికి ప్రతి సంవత్సరము కూడా వరదలు వస్తున్నాయి. నాణేనికి ఏ విధంగా రెండు వైపులా బొమ్మా, బొరుసు వుంటాయో అదే విధంగా మన రాష్ట్రములో కరువు విలయ తాండవం చేస్తుంది. వరదల కారణంగా వేల, కోట్ల రూపాయలను నష్టపోతున్నాము. ఈ విధంగా వేలాది కోట్ల రూపాయలను నష్టపోవలసి రావడం, దీనికి కారణం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమని చెప్పవచ్చు. వరదల సమస్య మన రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్నది. దీనికి సంబంధించి కూడా మనం పరిష్కారం కనుగొనవలసిన అవసరమున్నది. దీని కొరకు సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించవలసిన అవసరమున్నది. కృష్ణా, గోదావరి నదులకు వరదలు వస్తున్నాయి. వాటిని నియంత్రించగలిగితే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

వరద నీటిని వినియోగించుకొనడానికి సరైన ప్రణాళికలను మనం రూపొందించుకొనవలసిన అవసరమున్నది. అందులో భాగంగానే యన్‌డిఏ., ప్రభుత్వం కేంద్రములో అధికారములో వున్నప్పుడు నదుల అనుసంధానం చేయవలసిన ఆవశ్యకతను గుర్తించినది. ఈ దేశంలో ఎన్నో ప్రాంతాలు మంచి నీరు లేకుండా, త్రాగడానికి నీరు లేకుండా కరువు బారిన పడుతుంటే, కొన్ని ప్రాంతాలలో ఎల్లప్పుడూ కూడా వరదల కారణంగా లక్షలాది కోట్ల రూపాయలు నష్టపోతున్నాయి. ఈ వరద నీటి వలన నదులు పొంగుతున్నాయి. కాబట్టి ఆ నదులను అనుసంధానం చేయడం ద్వారా కరువు ప్రాంతాలకు ఆ నీటిని మళ్లించినట్లయితే ఈ దేశం సస్యశ్యామలం కావడానికి అవకాశం వుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నదుల అనుసంధానమునకు ప్రతిపాదనలు తయారుచేయడం జరిగింది. మన రాష్ట్రములో కూడా గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేసినట్లయితే వరద సమస్య గాని, కరువు సమస్య గాని పరిష్కారం కావడానికి అవకాశం వుందని చెప్పి కోరుతున్నాను. ఇటీవలి వరదల కారణంగా బుడమేరు, గుండేరు, మున్నేరు వాగులు సృష్టించిన బీభత్సంను మనం కళ్లారా చూశాము. రాష్ట్ర వ్యాప్తముగా ఇలాంటి వాగులు ఆక్రమణకు గురవుతున్నాయి. బుడమేరు ఆక్రమణ వలన విజయవాడ ముంపుకు గురైనది. ఈ వాస్తవాలన్నింటినీ కూడా మనం గుర్తించాము. కాబట్టి హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నిజాం కాలం నాటి చెరువులు ఈ రోజున కనుమరుగవుతున్నాయి. మా ప్రాంతములో బతుకమ్మ కుంట ప్రాంతము వుంది. ఆ ప్రాంత విషయంలో గత అసెంబ్లీలోనే మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైనది. ఈ బతుకమ్మ కుంట ప్రాంతములో అనేక వందల, వేల సంవత్సరముల నుండి బతుకమ్మ పండుగ జరుగుతుంది. ఇంకొక వారం రోజులో బతుకమ్మ పండుగ జరగబోతుంది. ఈ పండుగలో మహిళలు అందరూ కలసి ఆ చెరువు దగ్గర పండుగ చేసుకుంటారు.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

ఈ రోజున ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అక్రమంగా భూ ఆక్రమణదారులు ఆ యొక్క బతుకమ్మ కుంటలో మట్టిని పోసి ఆక్రమణ చేసుకున్నారు. ఈ విషయమునకు సంబంధించి మంత్రిగారిని కూడా అక్కడకు తీసుకొని వెళ్లి చూపించాము. రఘువీరా రెడ్డి గారు, షబ్బీర్ ఆలీ గారు కూడా వచ్చారు. ఈ కుంటలో మట్టిని పోసి, ఆక్రమించుకున్న కారణంగా అనేక బస్తీలు మొన్నటి వరదల కారణంగా నీటిమయమయ్యాయి. ఈ సందర్భముగా బ్యాంకులో పని చేస్తున్న ఒక మహిళ మ్యాన్‌హోల్‌లో పడి, సుమారు 5 కిలో మీటర్ల దూరంలోని ఇంకొక వాగులో శవమై తేలింది. నాలాలు మరియు చెరువులు ఆక్రమణ చేసుకున్న కారణంగా ఇటువంటి పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. దీనికి పరిష్కారం కనుగొనవలసిన అవసరమున్నది. ఆక్రమణలను తొలగించవలసిన అవసరమున్నది. వాగులు, చెరువులలో పూడికలు తీయవలసిన అవసరమున్నదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ రోజున వరద నీరు ముంచెత్తుతున్నది. వరద నీరు ముంచెత్తకుండా కాలువలకు కట్టినటువంటి కరకట్టలను పరిరక్షించవలసిన అవసరమున్నది. ఈ కరకట్టలను గత అనేక సంవత్సరములుగా పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక్కసారిగా వరద నీరు ముంచెత్తడంతో అనేక కరకట్టలు తెగిపోయిన విషయాన్ని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. గతంలో ఈ కరకట్టలను కాపాడడం కోసం గస్తీ తిరిగే సిబ్బంది వుండేది. సిబ్బంది కొరత అనే సాకుతో ప్రభుత్వం ఈ సిబ్బందిని ఉపసంహరించినందు వలన ఈ కరకట్టలను రక్షించే వారు లేకుండా పోయారు. ప్రభుత్వం ఈ కరకట్టలను మరమ్మత్తు చేయడం కోసం, వాటిని పూడిక తీయడం కోసం సిబ్బందిని పునరుద్ధరించవలసిన అవసరమున్నదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భారీ ప్రాజెక్టులు ఎంత అవసరమో, నదుల అనుసంధానం కాని, చిన్న తరహా నీటి ప్రాజెక్టులు గాని, చెరువులు, కాలువల మరమ్మత్తులు కూడా అంతే అవసరము. భారీ ప్రాజెక్టుల విషయంలో మీరు ఏ విధంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారో అదే విధంగా చెరువులు, చిన్న చిన్న కాలువల మరమ్మత్తుల విషయంలో, వాటిని రక్షించే విషయంలో కూడా ప్రభుత్వం దృష్టిని పెట్టవలసిన అవసరమున్నది.

మ 1.00

ఆదే విధంగా డిసాస్టర్ మేనేజ్‌మెంట్ విషయంలో గౌరవ శాసనసభ్యులు వీరభద్రం గారు చెప్పినట్లుగా ప్రతి పట్టణంలో యువతకు కొంత శిక్షణ ఇవ్వాలి. పాఠాలలో పొందుపరచి సామాన్య ప్రజలకు, యువతకు శిక్షణ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, వరదల విషయంలో ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలు చెయ్యలేకపోయింది. ముందస్తు హెచ్చరికలు చేయలేని కారణంగా చాలా నష్టం జరిగింది. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి, కేంద్ర సహాయాన్ని వెంటనే రాబట్టుకోవలసిన అవసరం ఉంది. అవసరమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకొని వెళ్లాలి. నష్టపోయిన ప్రాంతాలలో ముఖ్యమంత్రి గారు పర్యటించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, we are discussing about the flood situation and the relief measures being taken-up by the Government. Without going into the repetition as to what the other Hon'ble Members of this august House have spoken, I would like to bring to your kind notice certain points which are not covered by them. Many districts in the State have been very heavily suffered due to recent rains. Though there was a full of flood water around the people in the flood affected areas, there was not even a single drop of water to drink and food to eat. What everybody thinks about the pathetic situation in the state is absolutely right. I would like to inform the House that even the highly developed nations are not able to do anything at the time of natural calamities. The State of Andhra Pradesh which can provide required funds to protect the lives and properties of the people by providing the necessary infrastructural facilities, it is a total collapse of the Government machinery due to utter negligence. Why I am saying is because, the Government has spent Rs. 100 crores towards providing of alarming systems. But, the result is not there due to the disinterest shown by the Government. I would like to bring to the notice of the Chair one example. Disasters are not new to our state. I am going through the "Eenadu" Telugu Daily News-paper where there is a very beautiful article. After the formation of the state of Andhra Pradesh, during the period from 1969 to 1996, cyclones had hit the state more than 9 times due to which there was a loss of Rs. 17,000 crores and about 17000 people were died while another 10000 people suffered a loss in various forms. If the damaged caused due to subsequent cyclones, the official estimation of the total loss would be about Rs. 25,000 crores. To establish a mechanism in order to protect the people from such disasters over a

period of twenty years, the World Bank gave a loan of Rs. 690 crores adding the share expenditure from both the State and Central Governments to an extent of Rs. 822 crores was supposed to be spend during the year 1996. But by the time, the scheme was supposed to be ended in the year 2003, the Government could able to spend only 85% of the total amount sanctioned and the quality was also lacking in the works completed to the extent possible. Everybody concerned had swallowed the amount. The important officer of this Project i.e. the Technical Officer, did appoint the Disaster Management Expert and that only an IAS officer alone had ruled that project. Experts should have been appointed. Over the developments that had taken place, the World Bank expressed total dissatisfaction. At the time of commencement of this project, the Government had started acting very slowly and in a very negligent manner. Even the minimum facilities were not provided. There was an inordinate delay in purchasing of state of art equipment and by violating the conditions of the project, very higher amounts were paid for the purchase of the equipment. Many an irregularities were crept into the matter of construction of the shelters meant for the cyclone equipment. Due to construction of these shelters numbering 82, without identifying the proper sea-shore and also the without conducting any survey, the Government could not provide the necessary relief to the flood affected people. Therefore, I personally feel that it is high time that the Government should establish Calamity Management Committees at mandal and at district levels so as to tackle the natural calamities. The period of disaster management project was further extended according to my knowledge. When the Minister concerned gives answer, I would like him to clarify this issue. Annually, it was extended thrice by the World Bank for the year, 2000. Even the officials concerned, did not rectify the defects as they could not take the timely decision. Even in purchase of Doppler Radar to know the cyclone storms in advance, there was in ordinate delay. If this radar system was installed, the entire coastal belt would have received the key information in advance about he cyclone storms, according to the World Bank. Disgusted with the disinterest shown by the officials concerned, the World Bank had even cancelled Rs. 41.00 crores of its loan sanctioned earlier. As a result of which, the entire programme of creating awareness about the cyclone system in the coastal belt has left to the wind. In fact, they had selected 10 districts in the state for implementation of this programme. It was contemplated to extend the said programme to other districts also. But as the said programme could not be implemented, it was not extended to the other districts. We are always discussing about relief and rescue measures, but by seeing all these negative development, where are we going. Hence, I request the Government, through you, that necessary alarming system should be installed. Is it not a pathetic condition that the World Bank sanctions the money and cancels it.

Regarding twin cities of Hyderabad and Ranga Reddy, during monsoon period, there was 40 cm. of rain fall as against the normal rainfall of 20 cm, which is 75% excess rainfall. In adjoining Ranga Reddy district, there was 32 cm. of rain fall as against the normal rain fall of 22 cms. indicating 52% excess rain fall. When there was a rain, the entire Hyderabad City will be on stand-still and there will be traffic jam. Once upon a time, the City of Hyderabad was famous for lakes like the City of Bangalore was famous for gardens. Now when we have a heavy down-pour in the City, it is automatically converted into a temporary Lake City on the roads. It is because of total collapse of administrative machinery. During the year 2002 also, when there was heavy rain, so many low lying areas were submerged. After that the Committee had constituted a Kirloskar Committee which had subsequently made certain recommendations like widening of nalas etc. However, as the required payment was not made to Kirloskar, he could not submit the report. Hence, I request the Government to make the full payment and get that report and implement the recommendations made to protect the City of Hyderabad from further damages. As pointed out by Sri G. Kishan Reddy and others, during recent rains one of the bank employees, woman and one school going boy were fell into the man-hole and died. There are about 58000 man-holes in the city, majority of them did not have covers. In spite of these incidents, we are not able to do anything to improve the situation. Therefore, I would like to know through you from the Government as to what action has been initiated after the recent heavy rains and how many nalas have been widened and as to whether covers are arranged on all the man-hols.

ఓ.1.10

That is the reason as to why the Kirloskar Committee has not submitted its Report. I would request the Government to please arrange for the payment of the amount due to the

Kirloskar Committee so that we would get the Report and see as to what best we can do to save this city. As my colleagues Mr.Janardhana Reddy and Mr.Kishan Reddy have mentioned, one woman got drowned in the drain water storm in the recent rains. We have 68,000 man holes in the city. But most of the manhole covers were missing. Because of this only, one lady and one small boy have lost their lives. In spite of this alarming situation, we are not able to do anything in this regard. I would like to know as to the measures taken after the havoc caused by recent rains. And also as to how many nalas have been widened. Speaker Sir, whenever we stand here and mention about the nalas and encroachments, the first thing the Government machinery does is that they go and remove the encroachments. I request that if any encroachments on the nalas are to be removed, please see that the poor people are rehabilitated in some housing scheme or give them some pattas. Sir, Land Ceiling Act was brought to serve the poor people. If the poor man sees a vacant land and constructs a house, it means he has done the duty of the Government. If nalas have to be widened, if encroachments are to be removed, they should not be removed just like that. The same should be done after making an alternate arrangement. Sir, Kirloskar Committee has identified so many things. Only balance amount had to be paid to them. I would request the Government to please look into that and also see as to the best possible ways to get an alarming system before itself which would save the people's lives and property. I also request the Government to please look the matter pertaining to the cancellation of loan by the World Bank and see that houses could be revived and loan amount could be brought back.

I thank you for giving me this opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, గత నెల 19, 20 తేదీలలో భారీ వర్షాలు రాష్ట్రంలో సంభవించిన సందర్భంలో ఈ షార్ట్ డిస్కషన్ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు, బుద్ధప్రసాద్ గారు, శ్రీనివాస్ గారు, వెంకట్ రెడ్డి గారు, వీరభద్రం గారు, జనార్ధన్ రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు ఈ సందర్భంగా జరిగిన పరిస్థితులను, పరిణామాలను ప్రభుత్వం ముందు ముందుగా తీసుకోవలసిన చర్యల గురించి వారి, వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వారి సూచనలు చేశారు. ఈ సందర్భంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వంతో సహా వారి సానుభూతిని వ్యక్తం చేశారు. రాష్ట్రం దురదృష్టవశాత్తు సుదీర్ఘమైన తీర ప్రాంతం కలిగి ఉండడం అలాగే జీవనదులు కలిగి ఉండడం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ కూడా ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తు, కరవుతో రాష్ట్రం బాధ పడుతూ ఉంది. ఇటీవల ఈ రెండు సంవత్సరాలలో రెండు, మూడు సందర్భాలలో సునామీ వచ్చింది. ఈనాడు కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్ర ప్రజానీకం చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం, ఇక్కడున్న సభ్యుల అభిప్రాయం కూడా ప్రకృతి వల్ల జరిగిన నష్టం, ఆ నష్టాన్ని ప్రభుత్వాలు పరిపూర్ణంగా సమకూర్చలేవు అని. గడచిన 50 సంవత్సరాలుగా ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత కూడా మనకు అర్థం అవుతోంది. ఆ నష్టాన్ని పూడ్చడం సాధ్యం కాదు. కానీ ఆ సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను తాత్కాలికంగా ఆదుకుని మళ్లీ జీవనాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి అని సభ్యులు చేసిన సూచనలు ప్రభుత్వం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటుంది. 19, 20 తేదీలలో తీసుకుంటే జిల్లాల వారీగా వర్షపాతం ఇవ్వడం జరిగింది. గడచిన దశాబ్ద కాలంలో ఇంత భారీ ఎత్తున ఒక్క రోజున వర్షం కురిసిన సందర్భం లేదు. ఇది జిల్లా ప్రజానీకం ఒక వైపు కొన్ని ప్రాంతాలలో హర్షం వ్యక్తం చేసి చాలా కాలం తరువాత నీరు చూశాము, అన్ని వాటర్ బెడ్స్ నిండాయి,ఫ్యూచర్‌లో జీవన ప్రమాణాలు పెరగడానికి, వ్యవసాయ పనులు చేసుకోవడానికి, వ్యవసాయం కొనసాగించుకోవడానికి అవసరం అని భావిస్తే, కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున జనజీవనానికి ఇబ్బందులు కలిగిన సందర్భం గమనించాము. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు నోట్‌లో ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు కొన్ని కేవలం విమర్శలు చేయడానికే మాట్లాడినట్లుగా కనిపించాయి. కొన్ని విషయాలలో ఇంకా ఈ ప్రభుత్వం ఇలాంటి కెలామిటీస్‌ను ఎదుర్కోవడానికి సంసిద్ధం చేయడం , యంత్రాంగాన్ని మరింత ప్రిపేర్ చేయడం, ప్రజలను చైతన్య పరచడానికి ఇచ్చిన అన్ని సూచనలు తప్పనిసరిగా

అంగీకరిస్తాము.  ఈ రోజు సునామీ గురించి సరిగా చేయలేదని చంద్రబాబు నాయుడు గారు చెప్పడం నేను పూర్తిగా వారి మాటలకు అభ్యంతరం చెబుతున్నాను.  సునామీలో మీరు తీసుకుంటే ఇంత పెద్ద ఎత్తున మత్స్య కార్మికులను  ఆదుకున్న సందర్భం లేదు అన్న మాట వ్యక్తం అయింది.  సముద్ర తీర ప్రాంతాలలో చాలా లోతట్టు ప్రాంతాలు ఉన్నాయి.  ఈ లోతట్టు ప్రాంతాలలో ఇళ్లు కట్టే కార్యక్రమం గడచిన 10 సంవత్సరాలలో ఎప్పుడు చేయలేదు.  సునామీ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంత పరిస్థితులను అర్థం చేసుకుని వెనువెంటనే 40 వేల ఇళ్లను శాంక్షన్ చేసే కార్యక్రమం చేశారు.  50 శాతం సబ్సిడీ ఇచ్చాము.  లో తట్టు ప్రాంతంలో ఉన్న వారికి సురక్షిత ప్రాంతాలలో ఇళ్లు నిర్మించి సిఆర్‌జడ్ రూల్స్ పాటించాలని ఆదేశించడం జరిగింది.  పడవలు, నెట్స్ పోయిన వారిని పూర్తిగా ఆదుకున్నాము.  ఇంత పెద్ద ఎత్తున గడచిన అనేక దశాబ్దాలుగా ఏ సందర్భంలో ఏ ప్రభుత్వం  కూడా ఆదుకోలేదు.  ఎందుచేతనంటే వారు ప్రభుత్వం వైఫల్యం చెందింది అన్న మాట చెప్పారు. అన్ని ప్రాంతాలలో రెండు, మూడు రోజులలో ఉపాధి కోల్పోయిన వారికి అవసరమైన ఆహారధాన్యాలు ఇవ్వడం జరిగింది.  ఇది వైఫల్యం అంటే కేవలం రాజకీయం కొరకు మాట్లాడినట్లు అనిపిస్తున్నది.  19, 20 వ తేదీన  జరిగితే 21 వ తేదీన ముఖ్యమంత్రి గారు స్వయంగా విజిట్ చేయడం జరిగింది.  రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఉన్న యంత్రాగాన్ని ప్రతి నిముషం ఎలర్ట్ చేశారు. మంత్రులు మునిసిపల్ ఎలక్షన్స్‌లో వారి కార్యక్రమాలలో ఉన్నా జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది.  తాత్కాలికంగా సహాయం అందించడం జరిగింది.  ఏ ప్రభుత్వం అయినా ఇంత కంటే ఏమి చేయగలదు?  రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు.  రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు.  ప్రభుత్వం ఇప్పటికే ఆదేశం ఇచ్చింది.  ప్రధాన మంత్రి గారు రాష్ట్రానికి రావడం జరిగింది.  వివిధ రాజకీయ పార్టీల విజ్ఞప్తుల మేరకు మరొక లక్ష రూపాయలు ఒక్కో కుటుంబానికి ఇవ్వాలనుకున్నాము.  అలాగే సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ నుంచి రు.50 వేలు, ఆపద్భంధు నుంచి అర్హులైన వారికి రు.50 వేలు సుమారుగా ఒక్కో కుటుంబానికి రెండు లక్షల రూపాయల సహాయం అందిన సందర్భం ఉంది.  గతంలో ఎప్పుడైనా ఇలా అందిన సందర్భం ఉందా?  చనిపోయిన వారికి అందడం లేదు నాలుగు రోజులు లేటు అయింది అన్నారు.  ఎక్కడైనా లీగల్ ఫార్మాలిటీస్ ఉంటాయి.  ఒక వ్యక్తి చనిపోతే అతనికి సంబంధించిన కుటుంబంలోని వారికి చట్ట ప్రకారం అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలి. అలాంటప్పుడు నాలుగు రోజులు, పది రోజులు  ఆలస్యం అవుతుంది.  దానికే ప్రభుత్వం వైఫల్యం చెందింది అని చెప్పే ప్రయత్నం చేస్తే మేము తప్పుగా భావిస్తున్నాము.  రెండు లక్షల రూపాయలు సుమారుగా అర్హులైన వారికి ప్రభుత్వం అందించింది. ఇంకా కొంతమందికి రాలేదని కొంతమంది పెద్దలు మాట్లాడారు.  స్పెసిఫిక్‌గా ఫలానా ఇన్సిడెంట్ అని చెప్పండి, మాకు అవసరం లేదు.  పోనీ కలెక్టర్స్‌కు చెప్పండి. కలెక్టర్లకు ఆదేశించడం జరుగుతుంది.  ప్రత్యేకంగా నిర్లక్ష్యం చేసే సందర్భం ఉంటే విడిచిపెట్టే ప్రసక్తి ఉండదు.  కొన్ని సందర్భాలలో రిలేటెడ్ అవునో, కాదో అన్నది అధికారులు మరొకసారి ఎక్జామిన్ చేయవలసి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా ఇలాంటి వివక్షలకు  తావు ఇవ్వని సందర్భాలు మీరు చూస్తున్నారు.

మ.1.20

చిన్న చిన్న విషయాల గురించి కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంది.  ఎవరూ విమర్శించడానికి వీలు లేని విధంగా చేసింది. వీరభద్రం గారు మాట్లాడుతూప్రభుత్వం తీసుకున్న చర్యలు  బాగున్నాయని చెప్పారు.  చిన్న పిల్లలకు పాల ప్యాకెట్స్ కూడా అందించిన సందర్భాలు వున్నాయి.  విజయవాడలో మునిసిపల్ స్టేడియంలో పెట్టాము.  అక్కడ దోమలు వున్నాయంటున్నారు. అటువంటివి ఎవరం ఎవాయిడ్ చేయలేము.  వందల, వేలాది మందిని ఒకే చోట పెట్టినప్పుడు శానిటేషన్ యివ్వగలము.  మెడికల్ చెకప్, మంచినీరు, పాలు యివ్వగలము.  ఆరోగ్యం చూడగలము.  అంతే తప్ప స్టార్ హోటల్ ఫెసిలిటీస్ ఏ ప్రభుత్వం కూడా యివ్వలేదు.  అన్నీ అందాయా అంటే ఈ మేరకు ప్రభుత్వం సక్సెస్‌ఫుల్‌గా అందించగలిగింది.  ఈ సంఘటన సెప్టెంబర్ 19,20 తేదీలలో జరిగింది.  సహజంగా యిటువంటి నేచురల్ కెలామిటీస్ జరిగినప్పుడు రాష్ట్రంలో  ప్రభుత్వం ఎంత సక్సెస్‌ఫుల్‌గా  చర్యలు తీసుకున్నా, ప్రభుత్వం పట్ల, నిర్వాహకుల పట్ల అసంతృప్తి వ్యక్తం కావడం సహజం .  విజయవాడ మొదలైన ప్రాంతాలలో 19, 20 తేదీలలో జరిగిన సంఘటనల తరువాతి ఎన్నికలు జరిగాయి.  ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్నారు.  కంప్లయింట్స్ వచ్చాయని అన్నారు.  ఎన్నికల ఫలితాలను చూడండి.  ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం విఫలం అవుతే , ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు

అరకొరగా, అసంతృప్తికరంగా వుంటే అవి ఎన్నికల్లో వ్యక్తం అయి వుండేవి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 75 శాతం సీట్లు యిప్పించి ప్రజలు గెలిపించారు.

( ఇంటరప్షన్స్ )

దానికి, దీనికి సంబంధం లేదని అనుకోవద్దు. ప్రభుత్వం ఫెయిల్ అవుతే, ప్రభుత్వం సరిగా స్పందించక పోతే దాని ప్రభావం మునిసిపల్ ఎన్నికల్లో ప్రతిబింబించేది.

శ్రీ ఇ. దయాకరరావు (వర్థన్నపేట): డైరెక్ట్ ఎన్నికలు ఎందుకు పెట్టలేదు?

( ఇంటరప్షన్స్ )

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మేము చేసిన పనుల ఫలితాలను ఎన్నికలు ఋజువు చేశాయని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలను దర్శించడానికి వెళ్లినప్పుడు అక్కడి రైతాంగం ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేచురల్ కెలామిటీస్ వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు ఆ పంట నష్టాన్నంతటినీ నష్ట పరిహారంగా ప్రభుత్వం యిచ్చే సాంప్రదాయం, దేశంలో , రాష్ట్రాలలో ఎక్కడా లేదు. గత ప్రభుత్వాల్లో కూడా యిన్‌పుట్ సబ్సి.డీగానే యిచ్చారు. దేశంలోని ఏ ప్రభుత్వం కూడా నేచురల్ కెలామిటీస్ వల్ల రైతులకు వాటిల్లిన నష్టాన్ని పూర్తిగా పూడ్చే ప్రయత్నం చేయలేదు. అది అసాధ్యమని మనవి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన నష్టాన్ని ఏ ప్రభుత్వమైనా పూర్తిగా సమకూర్చగలదా? ఎక్కడైనా ఆ విధంగా జరిగిందా? వారు తదనంతర చర్యలను ప్రారంభించడం కోసం యిన్‌పుట్స్ యిచ్చే సాంప్రదాయం మాత్రం వుంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు రైతులు అడిగారు. సిఆర్‌యఫ్ నార్మ్స్ ప్రకారం తక్కువ సహాయం వస్తుందని, పెట్టుబడులు పెరగడం వల్ల, ఎరువులు, విత్తనాల ధరలు పెరగడం వల్ల సహాయం కూడా పెంచాలని రైతులు కోరగా , ముఖ్యమంత్రిగారు చాలా ఉదారంగా సిఆర్‌యఫ్ నార్మ్స్ కంటే ఎక్కువగా 25 శాతం పెంచుతామని అప్పటికప్పుడు అక్కడికక్కడ ప్రకటించారు. వెనువెంటనే ఉన్నతాధికారులతో సమావేశం జరిపి వారిని ఆదేశించారు. 3 లక్షల ఎకరాల మేరకు పంట దెబ్బతిన్నందున, జిల్లా కలెక్టర్ల రిపోర్టులను తీసుకొని సిఆర్‌యఫ్ నార్మ్స్ కంటే అదనంగా 25 శాతం యాడ్ చేసి యిన్‌పుట్ సబ్సిడీ చెల్లించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. దీనికి మీరు హర్షం వ్యక్తం చేయాలి. రైతుల పరిస్థితులను చూసిన ప్రభుత్వం 25 శాతం అదనపు సహాయం వారికి చేసింది. ఇంతకంటే సంతోషకరమైన కార్యక్రమం మరొకటి లేదు. 50 శాతానికి దీన్ని పెంచాలని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వ ఎలకేషన్ ఫిక్స్డ్‌గా వుంటుంది. మనం మన నిధుల నుండి అదనంగా పెంచింది మీట్ కావలసి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం అదనంగా యివ్వాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయం .

నదుల పక్క, లోతట్టు ప్రాంతాల వారిని ప్రతిసారి ఎక్సెస్ ఫ్లో వచ్చినప్పుడు , విపరీతంగా వర్షాలు కురిసినప్పుడు , వారిని ఎవాక్యుయేట్ చేయవలసి వస్తున్నది. చాలా మంది సభ్యులు పర్మనెంట్ చర్యలు తీసుకోవలసిందిగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచిస్తోంది. అందుకు నిధులు కావాలి. దీర్ఘకాలిక కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం వున్నది. లోతట్టు ప్రాంతాల వారిని ఇటువంటి కెలామిటీస్ సంభవించినప్పుడు ప్రతిసారి షిఫ్ట్ చేయడం, వారి జీవనం దుర్భరం కావడం, తాత్కాలిక సహాయం చేయడం కాకుండా , సురక్షిత ప్రాంతాలలో వారికి యిళ్లు కట్టే కార్యక్రమంకోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోరదామని మన ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఆమేరకు కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పే ప్రయత్నం చేయడం జరిగింది. కేంద్ర బృందాన్ని మూడు హెలికాప్టర్లలో రాష్ట్రం అంతా తిప్పి చూపించాము. కేంద్ర బృందాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు తిరగడం సాధ్యం కాదు. నష్టాన్ని ఫోటోల ద్వారా ఎక్స్‌ప్లెయిన్ చేసే కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. కొన్ని నష్టపడిన ప్రాంతాలను ప్రత్యక్షంగా చూపించే

కార్యక్రమం వుంటుంది. అన్ని ప్రాంతాలు స్వయంగా తిరిగి చూడాలంటే నెలరోజులు పడుతుంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాంక్షన్ చేసే సందర్భం వుండదు. కేంద్ర బృందం తయారు చేసే నివేదిక టాప్ లెవెల్‌లో యూనియన్ మినిష్టర్స్‌తో ఏర్పాటయిన కమిటీకి పోతుంది. రాష్ట్రప్రభుత్వం నుండి కేంద్రానికి బృందంగా పోదామని కొందరు సభ్యులు సూచించారు. కేంద్రానికి మనం రిప్రెజెంట్ చేయవలసిన అవసరం వస్తే , కేంద్ర ప్రభుత్వానికి మరొకసారి చెప్పవలసిన అవసరం వుంటే అప్పుడు అన్ని పార్టీల డెలిగేషన్ పోదాము. ఈ స్టేజ్‌లో అటువంటి ప్రతిపాదన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. అటువంటి సందర్భం వచ్చినప్పుడు మీ అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. ఇసుక మేటలు వేసిన ప్రాంతాలకు యిచ్చే సహాయాన్ని పెంచవలసిందిగా శ్రీనివాసరావు అడిగారు. 40 శాతం యింక్రీజ్ చేసే ప్రయత్నం చేద్దాము. అందుకోసం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

కొందరు సభ్యులు పర్మనెంట్ వర్క్స్ గురించి అడిగారు. ముందుగా టెంపరరీ రిలీఫ్ వర్క్స్ చేస్తాము. పర్మనెంట్ వర్క్స్ కొరకు ఒరిజినల్ డిపార్ట్‌మెంట్స్ వున్నాయి. అవి యిప్పుడే కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయి. అవి తమ ప్రోగ్రామ్స్‌కు సంబంధించి ఎలకేషన్స్ చేస్తాయి. ఇప్పుడు చెరువులకు గండ్లు పూడ్చడం కొరకు నిధుల సమస్య లేదు. పేమెంట్స్ యివ్వకపోతే యిచ్చే కార్యక్రమం చేస్తాము. రు. 31 కోట్లు చిన్న మొత్తం అని కొందరు సభ్యులు చెప్పారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఏదో ఒక నిధుల ద్వారా ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. రిలీఫ్ ఫండ్స్ నుండి రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక కార్యక్రమం కోసం విడుదల చేసింది. ఆయా డిపార్ట్‌మెంట్స్ పర్మనెంట్ స్ట్రక్చర్స్ మొదలైనవి వారి ప్రోగ్రామ్స్‌లో పొందుపరచుకొని చేస్తాయి. అటువంటివి చేయనట్లయితే మరొక సందర్భంలో విజ్ఞాపన రూపంలో ఆ ప్రాంత ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే రిస్ట్రక్చర్ చేసే కార్యక్రమం చేద్దాము. వరల్డ్ బ్యాంక్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి యిచ్చిన ఫండ్స్ ప్రభుత్వం 2002లో ఖర్చు చేయకుండా వుంచిందని అన్నారు. ఆ ఫండ్స్ వెనక్కు యిచ్చేస్తున్నారని అక్బరుద్దీన్ ఒవైసి చెప్పారు. ఇది ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ చేస్తుంది. వరల్డ్ బ్యాంక్ ఎందుకు నిధులను వెనక్కు తీసుకుందో వారికి తరువాత వివరిస్తాను. కాంపోజిట్ కంట్రోల్ రూమ్స్ గురించి అడిగారు. స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఒకటి వుంది. అవసరమైన డిపార్ట్‌మెంట్స్‌తో అది మేనేజ్ చేస్తుంది. జిల్లాలలో కూడా తీసుకువస్తున్నాము. వైర్‌లెస్ నెట్‌వర్క్ యిప్పటికే వుంది. సునామీ మొదలైన వాటిని ముందుగానే గ్రహించి హెచ్చరించే టెక్నాలజీ వస్తుందని అంటున్నారు. దాని గురించి చర్చలు జరుగుతున్నాయి. ప్రపంచంలో కానివ్వండి, దేశంలో కానివ్వండి అటువంటి టెక్నాలజీ ఎక్కడ వున్నా దాన్ని తీసుకురావడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుంది. అవసరమైన నిధులను వెచ్చించడానికి ముఖ్యమంత్రి గారు సుముఖత వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించడానికి, ప్రమాదాల వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేయడానికిగాను దేశంలో ఎలాంటి టెక్నాలజీ వచ్చినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాన్ని ఉపయోగిస్తుంది. ప్రజల శ్రేయస్సు కొరకు నిధులను ఖర్చు చేస్తుందని మనవి చేస్తున్నాను. స్పెసిఫిక్ యిన్సిడెంట్ వుంటే, ఆ యిన్సిడెంట్‌ను సంబంధిత ఎంఎల్‌ఏకి , జిల్లా కలెక్టర్స్‌కు తెలియజేయండి. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం లిబరల్‌గా పని చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం స్పందించిన తరువాతనే చేద్దాము. వారిని మరొకసారి అప్రైజ్ చేయవలసిన అవసరం వుంటే ఆల్ పార్టీస్ డెలిగేషన్ ఢిల్లీకి వెళ్లి సంబంధిత మంత్రులను కలవవచ్చు. ఈ చర్చ ఇంతటితో ముగించవలసిందిగా కోరుతున్నాను. రేపు మరలా కలుసుకుందామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్: పార్టీకి ఒక్కరికి క్లారిఫికేషన్స్‌కి అవకాశం యిస్తున్నాను.

మ.1.30

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నార్మ్సు అన్నీ కూడా ఎప్పుడో పెట్టినవి. అగ్రికల్చర్‌లో మాత్రం పాత నార్మ్సు కంటే 25 శాతం ఎక్కువ ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడుగుతున్నాను కనీసం 50 శాతం చేయమని. అది కూడా తక్కువే. అయితే ప్రభుత్వానికి ఉన్న **constraints** దృష్టిలో పెట్టుకొని రీజనబుల్‌గా ఉంటుంది అని 50 శాతం చేయమని అడుగుతున్నాము. అదే విధంగా ఇళ్లు పూర్తిగా కోల్పోయిన వారికి ఇప్పుడు 1500 రూ.లు ఇస్తున్నారు. దానిని రెండు వేల రూ.లకు పెంచమని కోరుతున్నాను. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు ఇప్పుడు రూ.750/-లు ఇస్తున్నారు, దానిని వేయి రూ.లకు పెంచమని కోరుతున్నాను. వస్తు, సామగ్రి పోతే రూ.500 ఇస్తున్నారు దానిని కూడా వేయి రూ.లకు పెంచి, పేద వాళ్లకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడయితే ఇసుక మేట వేసిందో, ఆ మేటలను కూడా ప్రభుత్వమే తీయిస్తే బాగుంటుంది. ఈరోజున ఇన్‌పుట్స్ సబ్సిడీ రైట్ టైమ్‌లో ఇవ్వడం లేదు. దానిని ఇవ్వమని కోరుతున్నాను. ఫిషర్‌మెన్, వీవర్స్‌కు సంబంధించిన పిట్స్ అన్నీ బాగా దెబ్బతిన్నాయి. దాని వల్ల వీవర్స్‌కు ఎంప్లాయిమెంట్ లేకుండా పోతుంది. వారిని ఆదుకోవాలి. అదే విధంగా ధాన్యం తడిసిపోయి బాధపడుతున్న వారికి వేయి రూ.ల ఆర్థిక సహాయం, 20 కిలోల బియ్యాన్ని ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఎఫ్.సి.ఐ. వారితో మాట్లాడి, నార్మ్సు ఫిక్స్ చేసి, బాధితులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా శివపురం గ్రామంలో సుమారు అయిదారు వేల బస్తాల ధాన్యం తడిసిపోయింది. దానిని కొనుగోలు చేయించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వరదల వల్ల పశువులు గాని, గొర్రెలు గాని దెబ్బతిన్న వారికి ఒక రిహాబిలిటేషన్ ప్యాకేజీ ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

మంత్రిగారు సమాధానం చెపుతూ, ఫిషర్‌మెన్ గురించి స్పెసిఫిక్‌గా చెప్పలేదు. మత్స్యకారులకు సంబంధించిన బోట్స్, నెట్స్ దెబ్బతిన్నాయి. వాటికి సంబంధించి ప్యాకేజ్ ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. వీటి గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. వాటికి సమాధానాలు చెప్పవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. సార్, ఇప్పుడు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టితో బాధపడుతుంటే, మరి కొన్ని ప్రాంతాలు వరసగా కరవుతో బాధపడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వరసగా ఏడవ సంవత్సరం కూడా కరవు వచ్చి, చాలా మండలాలు కరవుతో అల్లాడుతున్నాయి. అక్కడ కనీసం సాగు నీరు కాకపోయినా, తాగునీటికి కూడా ప్రజలు సతమతమవుతున్నారు. అటువంటి మండలాలను మరి కరవు మండలాలుగా గుర్తించారా? జిల్లా కలెక్టర్ల నుండి నివేదికలు తెప్పించుకున్నారా? ఆ మండలాల్లోని ప్రజలు వలసలకు పోకుండా, ఆకలి చావులు, ఆత్మహత్యల బారిన పడకుండా అక్కడ ఏమైనా కరవు పనులు చేపట్టే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకునేందుకు ఆలోచిస్తున్నదా? ఒకవేళ ఆ చర్యలు తీసుకుంటే, ఎప్పటిలోగా సదరు మండలాలను కరవు మండలాలుగా ప్రకటిస్తారు? అదే విధంగా అతివృష్టి వచ్చినపుడు పిడుగులు పడి కొంత మంది చచ్చి బ్రతుకుతున్నారు. పిడుగులు పడి, అవిటివాళ్లుగా, గుడ్డివాళ్లు మాదిరిగా, చెవిటివారిగా తయారవుతున్నారు. అటువంటి వారికి నష్టపరిహారం రావడం లేదు. కరెంట్ వైర్లు తెగిపోయి ఇళ్ల మీద పడటం వల్ల ఆ ఇళ్లు కాలిపోతున్నాయి. అదే విధంగా మరి కొంత మంది కరెంట్ షాకుకు గురై ఎటువంటి పనులు చేసుకోవడానికి వీల్లేకుండా బ్రతుకుతున్నారు. ఇటువంటి వారికి ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. కాబట్టి ఇటువంటి బాధితుల నష్టపరిహారం విషయమై మంత్రిగారు ఏదో ఒక నిర్ణయం ప్రకటించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, వరదల కారణంగా వ్యవసాయదార్లకు చెందిన మోటార్లు కొట్టుకొనిపోయి, రైతులకు చాలా నష్టం జరిగింది. దీనికి సంబంధించి రెవిన్యూ మంత్రిగారు వాళ్లకు ఏదైన నష్టపరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? తోటలకు సంబంధించి రైతులు బాగా నష్టపోయారు. తోటలకు సంబంధించి ఎంత నష్టపరిహారం ఇచ్చినా గాని సరిపడదు. ఏదో నామమాత్రంగా వారికి వేయి లేదా రెండు వేల రూపాయలు ఇచ్చేసి చేతులు దులుపుకోకుండా, బ్యాంకుల ద్వారా ఏదైనా స్పెషల్

ప్యాకేజ్ ఇప్పించి, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తున్నదా? అదే విధంగా ఇళ్లు వంటి తదితర ఆస్థులు పోగొట్టుకున్న రైతాంగానికి, వ్యక్తులకు సంబంధించి రెవిన్యూ అధికారులు సక్రమంగా లెక్కలు తీయలేదు. వ్యవసాయాధికారులు చాలా మంది లేకపోవడం వల్ల సరైన వివరాలు రాలేదు. దాంతో నష్టం జరుగుతోంది. కాబట్టి ఆ విధంగా నష్టపోయిన వాళ్లకు ఏ రకమైన ఆర్థిక సహాయం ఇచ్చే పరిస్థితి లేదు. దీనిని గురించి ఏమైన పున:పరిశీలన చేసే ఆలోచన ఉందా? మూడవది, డ్రయినేజ్ సిస్టమ్ సరిగా లేకపోవడం వల్ల మొన్నటి వరదలు చాలా బీభత్సం సృష్టించాయి. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా? పనులు అసంపూర్తిగా చేయడం వల్ల మొన్నటి వరదల వల్ల కాల్వలకు బాగా నష్టం వాటిల్లింది. అటువంటిది భవిష్యత్తులో జరగకుండా చేయడానికి దీర్ఘకాలిక ఆలోచనలు ఏవైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? వాటి గురించి ఏ రకమైన చర్యలు తీసుకుంటారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, వర్షాలకు పుట్టినిల్లు అడవులు. అటువంటి అడవులు మొన్నటి వరదలకు అతలాకుతలమయ్యాయి. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇప్పటికీ ఆ ప్రాంతాలను చేరుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు కాని వెళ్లలేకపోతున్నారు. నా నియోజకవర్గం చింతపల్లి ప్రాంతంలో కూడా అధికారులు ప్రయత్నిస్తున్నారు కాని వెళ్లలేకపోతున్నారు. నిన్న సబ్ కలెక్టరు కూడా ప్రయత్నించారు కాని వెళ్లలేకపోయారు. అందువల్ల ముఖ్యంగా వైద్యాధికారులు ఆ ప్రాంతాలను చేరుకోకపోవడం వల్ల వైద్యం అందక, ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారు. అసలు ఆ ప్రాంతాల్లో ఏమి జరుగుతున్నదో మాకు తెలియడం లేదు. నేను కూడా వరద ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయత్నించాను, కాని వెళ్లలేకపోయాను. మొన్నటి ఎలక్షన్లో ప్రచారం కోసం నా నియోజకవర్గంలో తిరగడానికి హెలికాప్టర్లు ఉపయోగించారు. కాబట్టి ఇప్పుడు కూడా అదే విధంగా హెలికాప్టర్ల ద్వారా అధికారులను పంపించి, అక్కడ ఉన్న పరిస్థితులు ఏమిటో తెలుసుకోవడానికి, వైద్యం అందించడానికి చర్యలు తీసుకుంటారా? రెండవది, మంచి నీటికి సంబంధించి గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా గొడవ చేశాము. మారుమూల ప్రాంతాల్లో మంచినీరు కలుషితమై పోవడం వల్ల విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. గత సమావేశాల్లో చెప్పాము. కాని అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మారుమూల ప్రాంతాల్లో బోర్లు వేయడానికి కుదరకపోతే, కనీసం మినీ వెల్స్ అయినా త్రవ్వించమని చెప్పితే, ఇప్పటి వరకు త్రవ్వించలేదు. ఇప్పటికైనా సరే అధికారుల్ని పంపించి, ఏజెన్సీ ఏరియాలోని మంచి నీటి సమస్యను పరిష్కరిస్తారా?

మూడవది, మొన్నటి వరకు వర్షాలు లేకపోవడం వల్ల శ్రీకాకుళం, విశాఖ వంటి జిల్లాల్లో రైతులు వాణిజ్య పంటలు వేసుకున్నారు. అయితే తీరా మొన్నటి భారీ వర్షాలకు అవన్నీ బాగా దెబ్బతిన్నాయి. ఎందుకూ పనికి రాకుండా పోయాయి.........

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి. దేముడు : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో వర్షాలు వచ్చే ముందు విత్తనాలు చల్లారు. అయితే వర్షాలు లేకపోవడం వల్ల నారు పోయింది. ఇప్పుడు వర్షాలు పడి నారు లేకుండా పోయింది. అటువంటి రైతులకు తక్షణమే సబ్సిడీ మీద విత్తనాలను ఇస్తారా లేదా? అదే విధంగా పెంకుటిళ్లు పోగొట్టుకున్న వారు ఉన్నారు. వారిలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఉన్నారు. 1983 లో వారికి తుఫాను పునరావాసం కింద కట్టించి ఇచ్చారు. వాటి స్థానంలో పక్కా ఇళ్లు కట్టించి ఇస్తారా?

శ్రీ అల్లూరి కృష్ణంరాజు (రాజోలు) : అధ్యక్షా, మాది కోనసీమ. చాలా మంది సభ్యులు తమ తమ ప్రాంతాలకు నష్టం జరిగిందని చెప్పారు. వారి బాధలు చెప్పారు. కూనవరం నుండి, భద్రాచలం నుండి, రాజమండ్రి నుండి,కాకినాడ నుండి ఏ ప్రాంతంలోని నీరు అయినా మా ప్రాంతం గుండా సముద్రంలోకి వెళ్తుంది. మాది మధ్య గోదావరి జిల్లా. ఒక ప్రక్క గోదావరి, మరో

ప్రక్క సముద్రం, మధ్యలో సెంట్రల్ డెల్టా. కాబట్టి సెంట్రల్ డెల్టాకు సంబంధించి సెపరేట్ ప్యాకేజ్ కనుక తీసుకుని రాకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడతాము. ఇదివరకు సునామీ వల్ల చాలా నష్టపోయాము. ఇప్పుడు వరదలు. ఒక ప్రక్క గాలి, మరో ప్రక్క వర్షాలు. ఈ విధంగా మూడు రకాలుగా చాలా నష్టపోతున్నాము. కాబట్టి దీని విషయమై రెవిన్యూ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించి మా సెంట్రల్ డెల్టా కు ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించాలని కోరుతున్నాను. అదే విధంగా వరదల వల్ల దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవడానికి గాను శాసనసభ్యులు కూడా తమ ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తే, వారికి కొంత సహాయం చేసిన వాళ్లమవుతాము. అది కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری - سیلابوں کی وجہ سے جو تباہی آرہی ہے اس سے بچنے کیلئے نالوں اور تلابوں کے اطراف جو ناجائز قبضے ہو رہے ہیں وہاں پر پانی بہنے کیلئے کوئی راستہ نہیں ہوتا اسی طریقہ سے وجئے واڑہ میں جو تباہی آئی ہے وہ بوڑامیرو کی وجہ سے آئی ہے - وہاں پر بھی ناجائز قبضے ہوگئے ہیں - پانی بہنے کیلئے کوئی راستہ نہیں تھا - اس لئے سیلابوں کی وجہ سے تباہی ہو رہی ہے - شہر حیدرآباد میں یعنی افضل ساگر، کالا پتھر باور تلاب کنہ میں بارش کی وجہ سے تباہی ہوئی ہے - بمبئی میں بارش کی وجہ سے جو تباہی آئی تھی اگر اس کا پچیس فیصد بھی شہر حیدرآباد میں بارش ہوئی تو ممبئی سے زیادہ حیدرآباد میں تباہی مچ جائیگی - حکومت سے میرا یہ مطالبہ ہے کہ نالوں کو چوڑا کیا جائے اور تالابوں کی حفاظت کی جائے اور اس کا مستقل حل نکالا جائے - Kirlsokar کی رپورٹ کو روبعمل لایا جائے - منسٹر صاحب میرے اٹھائے گئے سوالات کا جواب دیں -

మ.1.40

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow, the 4th October, 2005 in the evening sitting.

1. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Bill, 2005.

2. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2005.

3. The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2005.

4. The Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005.

5. The Andhra Pradesh School Education Teachers and other Employees (Abolition of existing service cadres and regulation of recruitment and conditions of service) Bill, 2005.

The amendments to the Bills will be received upto 10.00 A.M tomorrow, the 4th October, 2005. Minister garu, do you have anything more to say to the clarifications?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ చంద్రబాబు నాయుడు గారు అడిగినట్లు 50 శాతం ఇన్‌క్రీజ్ అనేది లేదు. రైతులు చెప్పిన మాట సానుభూతితో పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి గారు 25 శాతం అనౌన్సు చేశారు. ఇప్పుడే 50 శాతం ఎనౌన్సు చేయడం సాధ్యం కాదు.

వీవర్సుకు సంబంధించి పని కోల్పోయిన వారు, పిట్సులో నీళ్లు వచ్చిన వాళ్లు ఉన్నారన్న సంగతి మా దృష్టికి కూడా వచ్చింది. ఇప్పుడు పని కోల్పోయిన వారికి తాత్కాలిక సహాయం కొరకు ప్రయత్నం చేస్తున్నాం. ఫిషర్‌మెన్‌కు కూడా లాస్ట్‌టైం

సహకరించాం. ఇప్పుడు కూడా అటువంటి వలలు కోల్పోయిన వారి గురించి రిపోర్టు అయింది. వారికి సహకరించే కార్యక్రమం జరుగుతుంది.

హరీష్‌రావు గారు అడిగినట్లు సౌత్ వెస్ట్ మాన్సూన్ అనేది పూర్తి అయినాక డ్రౌట్ మండల్స్‌ను డిక్లేర్ చేసే సంప్రదాయం మన రాష్ట్రంలో ఇప్పటికే ఉంది. వర్షపాతం ఇప్పటికే కాలిక్యులేట్ చేశాము. అతి త్వరలో డ్రౌట్ మండల్స్‌ను డిక్లేర్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నార్త్‌ఈస్ట్‌లో కొన్ని జిల్లాలు ఉన్నాయి. వర్షపాతం పూర్తి అయిన తర్వాత మాత్రమే ఆ ప్రాంతాలను పరిగణన లోకి తీసుకోవడం జరుగుతుంది. తప్పకుండా వాటిని కూడా ప్రకటించి కావలసిన ఉపాధి కార్యక్రమాలను చేపడతామని మనవి చేస్తున్నాను.

నరసింహయ్య గారు చెప్పినట్లు, తోటలు పోయిన చోట నామినల్ సబ్సిడీ కంటే బెటర్, బ్యాంకర్సు కి చెప్పమన్నారు. తప్పకుండా అందరు జిల్లా కలెక్టర్లకు చెప్పి, మీటింగు పెట్టి ఇలాంటి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోడానికి రుణాలిచ్చే కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వం కోరుతుంది. అలాగే కొన్ని ప్రాంతాలలో రంగు కోల్పోయిన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ. కొనుగోలు చేయమని అన్నారు. అధికారులు ఇప్పటికే ఆ ప్రయత్నాలు ప్రారంభించారు. తప్పకుండా అలాంటి గింజలు కొనే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

గిరిజన ప్రాంతాలలో ఉండే వారికి సబ్సిడీ విత్తనాలు ఇవ్వమని చెప్పారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ పరిశీలన చేస్తోంది. అలాంటి కార్యక్రమాలు చేసినపుడు వారికి వర్తించే ప్రయత్నం చేస్తాము. తాత్కాలికంగా మందుల కోసం ఒక కోటీ చిల్లర జిల్లాలలో పెట్టాము. ఇంకా మలేరియా, విష జ్వరాల మందులు కొరత ఉంటే చూస్తాము. రెగ్యులర్‌గా ఆ కార్యక్రమం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు చూస్తోంది.

అలాగే హైదరాబాద్ కిర్లోస్కర్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు అమలు చేయమన్నారు. హై లెవెల్ మీటింగు సి.ఎం. వద్ద జరిగింది. దానికి సంబంధించి అన్ని నిర్ణయాలూ ముఖ్యమంత్రి వద్ద తీసుకోవడం జరిగింది. అక్బరుద్దీన్ గారు పేమెంటు బకాయిల గురించి చెప్పారు. అది నగర పాలక సంస్థ చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే కమిషనర్‌కు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. కమిషనర్ చెప్పిన దానిని అమలు చేయడానికి పెద్ద మొత్తంలో నిధులు అవసరం అవుతాయి. నిధుల సమస్య లేదని అధికారులు ఇప్పటికే చెప్పారు. వివిధ డిపార్టుమెంట్సుతో కోఆర్డినేట్ చేసి, అది పూర్తి చేసే కార్యక్రమం, రిహేబిలిటేషను చేయాల్సిన వారి కొరకు జిల్లాకలెక్టరు ఇప్పటికే ఆదేశించడం జరిగింది. అందరికీ ల్యాండు, ఇల్లు కట్టే కార్యక్రమం ఒక ఫేజ్ జరిగింది. సెకండ్ ఫేజ్ కూడా చేస్తున్నాము. ఈ చర్యల మీద ప్రభుత్వం ఎలెర్ట్‌గా ఉంది.

ట్రైబల్ ఏరియాలో కమ్యూనికేషన్సు, రోడ్సు కట్ అయినాయని అన్నారు. ఇప్పటికే ట్రైబల్ ఏరియాలలో కమ్యూనికేషన్ ఫెసిలిటీస్ పెద్ద ఎత్తున లేవని మనమందరం అంగీకరించాలి. రెస్టొరేషనుకు అవసరమైన ప్రయత్నాలు టెంపరరీగా జరుగుతాయి. పర్మనెంట్ రెస్టొరేషను డిపార్టుమెంట్సు టేకప్ చేస్తాయి. ఇంటీరియర్ డెవలప్‌మెంట్‌కి పెద్ద ఎత్తున ప్రోగ్రాం తీసుకుంటాము. కనుక అధికారులు ఇక ముందు ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

MR. SPEAKER: The discussion is closed. (Looking at Sri N. Chandrababu Naidu) Do you want to protest?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను అడిగేది, రైతులకు సంబంధించి ఇచ్చిన ఫిగర్సులో తప్పులున్నాయి, ఒకసారి చూసుకోవాలి. గుంటూరులో ప్రత్తి ఏమీ డ్యామేజీ కాలేదని అన్నారు. 16,522 హెక్టార్ల ప్రత్తి గుంటూరులో డ్యామేజి

అయింది. వారిచ్చిన లిస్టులో అదేమీ ఇవ్వలేదు. కృష్ణాలో జీరో అని ఇచ్చారు. కృష్ణాలో కూడా ప్రత్తి పెద్ద ఎత్తున డ్యామేజీ జరిగింది. సోయాబీన్ ఫిగర్సు ఇవ్వలేదు. నేను కోరేది, ఎన్యూమరేషను కరెక్టుగా చేయాలి. ఇదే ఫైనలా? ఇంకా ఎన్యూమరేషను ఉందా? ఇప్పటికే ఇన్‌పుట్ సబ్సిడీ పే చేశారని అన్నారు. ఒకసారి వెరిఫై చేసుకోవాల్సిన అవసరం ఉంది.

రెండవది, పశువులు గొర్రెలు, గేదెలు పోయాయి. వాళ్లను రిహేబిలిటేట్ చేయాలి. దాని మీద చాలామంది ఆధారపడి ఉన్నారు. వాళ్లకు ఎలాంటి ప్యాకేజీ ఇస్తున్నారు? పేదవాళ్ల ఇంటికి కాంపెన్సేషను రూ.1500 నుంచి రూ.2000 ఇవ్వమన్నాము. పార్షియల్‌గా నష్టపోయిన వారికి రూ.750 నుంచి రూ.1000 ఇవ్వమన్నాము. రైతులకు 50 శాతం ఇవ్వమన్నాము. సబ్సిడీ మీద 100 శాతం సీడ్ ఇచ్చి, కాపాడవలసిన అవసరం ఉంది. ఇప్పటికే వారు పూర్తిగా నష్టపోయారు. చాలా సందర్భాలలో ప్రత్యామ్నాయ పంటకి విత్తనాలు ఇవ్వమని చెప్పాం. వాళ్లకు ఫెర్టిలైజర్సు ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఇన్సూరెన్సుకు విలేజ్‌ని యూనిట్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈసారి చాలా మంది నష్టపోయారు. ఇన్సూరెన్సు రావడం లేదు. ఇది లోన్ ఇన్సూరెన్సు అయింది తప్ప క్రాప్ ఇన్స్యూరెన్సు కావడం లేదు.

మంత్రి గారు వీటికి సరైన సమాధానం చెప్పనందుకు నిరసనగా మా పార్టీ ప్రొటెస్టు చేస్తోంది.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.46 P.M to meet again at 8.30 A.M on Tuesday, the 4th October, 2005.)